ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-4-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 77 పేజీలు: 16 వెల: 6.50

**దేశం కోసం మోడీ కృషి భేష్: ట్రంప్**

**రాజ్యసభ డిప్యూటీగా హరివంశ్ హ్యాట్రిక్**
5లో

# వీగిన 'సవరణ' బిల్లు

## మూడింట రెండువంతుల మెజారిటీ సాధించలేకపోయిన 131 రాజ్యాంగ సవరణ బిల్లు

### మహిళా బిల్లు, యుటి చట్ట సవరణ బిల్లు ఉపసంహరణ

### మూడు బిల్లులను తీవ్రస్థాయిలో వ్యతిరేకించిన కాంగ్రెస్, ఇతర విపక్షాలు



## బిల్లును ఓడించి తీరుతామని ప్రకటించిన విపక్షనేత రాహుల్

### సుదీర్ఘంగా సాగిన చర్చ అనంతరం జరిగిన ఓటింగ్

### 2023 మహిళా రిజర్వేషన్ అమలులోకి వచ్చినట్లు ఓటింగ్‌కు ముందే నాటకీయంగా నోటిఫికేషన్ జారీ

### లోక్‌సభ నేటికి వాయిదా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయంగా వ్యతిరేకంగా 230 మంది ఓటువేసారు. ఎవ్వరూ గైర్హాజరు కాలేదు. మొత్తం 528 మంది హాజరయినట్లు లోక్‌సభ పట్టీలోప్రకటించారు. పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ల బిల్లులకోసం రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం వచ్చింది. 131వ రాజ్యాంగ సవరణను లోక్‌సభ తీవ్రంగా వ్యతిరేకించింది. మూడింట రెండొంతుల మెజార్టీ రాకపోవడంతో బిల్లు

**హాజరైన ఎంపీలు: 528**
**అనుకూలం: 298**
**వ్యతిరేకం: 230**
**బిల్లుకు అవసరం: 352**

వీగిపోయింది. బిల్లు ఆమోదం పొందాలంటే 352 ఓట్లు అవసరం అవుతాయి. రాజ్యాంగసవరణ బిల్లు వీగిపోవడంతో ఇతరత్రా ప్రవేశపెట్టదలిచిన పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది. లోక్‌సభలోహోంమంత్రి అమిత్‌షా ప్రసంగం తర్వాత ఓటింగ్‌ప్రారంభించారు. బిల్లుఆమోదం పొందేందుకు సరిపడే ఓట్లు రాలేదు. విపక్షాలు ఈ రాజ్యాంగ సవరణ బిల్లుకు ఎంతమాత్రం సహకరించలేదు. ఈ బిల్లును ఓడించి తీరుతామని అంతకుముందే కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రకటించారు. ఈ బిల్లుతో కేంద్రం దక్షిణాది, ఈశాన్యరాష్ట్రాల హక్కుల్ని హరిస్తోందన్నారు. 850కి లోక్‌సభ సీట్లను పెంచాలనుకున్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవ >>2





శుక్రవారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో అధికారులతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో విశాఖ టాప్

### రెండు, మూడు, స్థానాల్లో విజయనగరం, గుంటూరు జిల్లాలు

### చివరన ఎఎస్ఆర్ జిల్లా

### మునిసిపాలిటీల్లో కొత్త టాయిలెట్ల నిర్మాణం

### సమీక్ష జరిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయాల్సి ఉందని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో అధికార యంత్రాంగం అంకితభావంతో వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర సాకారం అనుకున్న సమయానికి పూర్తయ్యేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. లక్ష్యాలు >>2

## బిసిలపై సర్వే వివరాలు ఇవ్వండి: హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో బిసి సామాజికవర్గ స్థితిగతులపై చేపట్టిన సర్వే, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియామకం వివరాలు అందజేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 23కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందన్‌రావుతో కూడిన >>2

## మేనేజ్‌మెంట్ కమిటీలకు స్కూళ్ల పనులు

### మంత్రి లోకేష్ ఆదేశాలు

2లో



## తెరచుకున్న హార్ముజ్

### లెబనాన్‌పై సీజ్‌ఫైర్ ఉన్నంతవరకు..

### ఇరాన్ విదేశాంగశాఖ వెల్లడి

**టెహ్రాన్, ఏప్రిల్ 17:** అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హార్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. హార్మూజ్‌ను పూర్తిగా తెరి చినట్టు వెల్లడించింది. లెబనాన్‌లో అమలవుతున్న కాల్పుల విరమణ కొనసాగినంత కాలం, ఈ జలసంధి గుండా అన్ని రకాల >>2



18-4pg2exHMNWJQE.qxd:18-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:12 AM Page 1



# స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో విశాఖ టాప్

>> చేరుకోవడంలో విఫలమైతే కారణాలు అన్వేషించి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర పురోగతిపై ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఈ ఏడాది మార్చి 31 వరకు రూపొందించిన స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర ర్యాంకులను అధికారులు ముఖ్య మంత్రికి వెల్లడించారు. విశాఖపట్నం, విజయనగరం, గుంటూరు జిల్లాలు స్వచ్ఛాంధ్రలో మొదటి మూడు స్థానాల్లో ఉండగా, శ్రీ సత్యసాయి, పార్వతీపురం మన్యం, ఏఎస్ఆర్ జిల్లాలు చివరి మూడు స్థానాల్లో ఉన్నట్టు తెలిపారు. ఇందులో విశాఖ జిల్లాకు 92 శాతం, విజయనగరం, గుంటూరు జిల్లాలకు 85 శాతం మార్కులు వచ్చాయి. అట్టడుగున ఉన్న ఏఎస్ఆర్ జిల్లాకు కేవలం 53శాతం మార్కులు మాత్రమే వచ్చాయి. డోర్ టు డోర్ కలెక్షన్, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఓడీఎఫ్ ప్లస్ మోడల్ వంటివి ర్యాంకులకు ప్రాతిపదికగా తీసుకున్నట్టు చెప్పారు.. అయితే ఇకపై జిల్లాలకు స్వచ్ఛాంధ్ర ర్యాంకులు థర్డ్ పార్టీ ఇచ్చేలా చూడాలని సీఎం సూచించారు.

**జూన్ కల్లా 100 శాతం చెత్త క్లియర్:** మున్సిపాలిటీల్లో అవసరమైన చోట కొత్తగా పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే నిర్ణీత పరిధిలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు నెలకొల్పేలా చూడాలన్నారు. 2024 జూన్ నుంచి నేటి వరకు పట్టణాల్లో 153 లక్షల టన్నుల చెత్తకుగాను, 114 లక్షల టన్నుల చెత్త తొలగించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ జూన్ కల్లా 100 శాతం క్లియర్ చేయాలని సీఎం ఆదేశించారు. గ్రామాల్లో పేరుకు పోయిన 10 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలిగించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, ఇంటింటికీ చెత్త సేకరణ, చెత్త ప్రాసెసింగ్ కూడా 100 శాతం జరగాలన్నారు. గాలి నాణ్యత పర్యవేక్షణకు ప్రస్తుతమున్న 83 ప్రాంతాలతో పాటు, అదనంగా 53 మాన్యువల్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 633 స్వచ్ఛ రథాలతో రోజుకు 125 టన్నుల పొడి చెత్త సేకరిస్తున్నామని, గోబర్ ధన్‌యూనిట్లు, గ్రీన్‌షాప్స్ ద్వారా చెత్తను ఆదాయంగా మారుస్తున్నామని అధికారులు తెలిపారు. మురుగు నీటి నిర్వహణలో కూడా సమూల మార్పులు తెస్తున్నామని వివరించారు.

**590 ఎకరాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులు:**10 జిల్లాల్లో 590 ఎకరాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులు అభివృద్ధి చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. పట్టణాల్లో 2024-2026 మధ్య గ్రీన్ స్పేస్ పార్కులు 57 అభివృద్ధి చేసినట్టు వివరించారు. మరో 284 గ్రీన్ స్పేస్ పార్కులు, 100 స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని అధికారులు తెలపగా, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఈ ఏడాది డిసెంబర్ కల్లా... 7.14 లక్షల కిచెన్ గార్డెన్స్, 1 లక్ష సోక్ పిట్స్, 8,000 కమ్యూనిటీ సోక్ పిట్స్, 100 కి.మీ. మ్యాజిక్ డ్రైన్స్ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ కల్లా అన్ని గ్రామాలను ఓడీఎఫ్ ప్లస్‌గా నిలపాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 31.33 శాతంగా ఉన్న గ్రీన్ కవర్‌ను, 2030 నాటికి 37 శాతానికి, 2047 కల్లా 50 శాతానికి పెంచేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ సమీక్షలో మంత్రి నారాయణ, పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఎంఏయూడీ కమిషనర్ సంపత్ కుమార్, పంచాయతీరాజ్ శాక డైరెక్టర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డిజిటల్ జనగణన ఆధునిక భారత్ వైపు వేస్తున్న చారిత్రక అడుగు : గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్



**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:**దేశ చరిత్రలోనే తొలిసారిగా నిర్వహిస్తున్న డిజిటల్ జనగణన ఆధునిక భారత్ వైపు వేస్తున్న ఒక చారిత్రక అడుగు అని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ అభివర్ణించారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలక ఘట్టమైన ఖజాతీయ జనగణన2027ఖలో ప్రజలంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఖచ్చితమైన సమాచారమే అభివృద్ధికి ప్రాణవాయువు వంటిదని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నా, సమర్థవంతమైన ప్రభుత్వ విధానాలు రూపొందాలన్నా క్షేత్రస్థాయి గణాంకాలు అత్యంత కీలకమని తెలిపారు. రాష్ట్రంలోని లింగ నిష్పత్తి, అక్షరాస్యత వంటి సామాజిక అంశాలను విశ్లేషించడానికి ఈ డేటా పునాదిగా నిలుస్తుందని గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సెల్ఫ్ ఎన్యుమరేషన్'సదుపాయాన్ని వినియోగించుకుంటూ, గవర్నర్ ఇ-సెన్సెస్ పోర్టల్ ద్వారా తన వివరాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. ఈ ప్రక్రియ అత్యంత సులభంగా, పారదర్శకంగా ఉందని పేర్కొన్నారు. సాంకేతికత ద్వారా పౌరులు తమ బాధ్యతను వేగంగా పూర్తి చేసే అవకాశం ఉందని తెలిపారు. ఖవికసిత భారత్ వికసిత ఆంధ్రప్రదేశ్ఖ లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని గవర్నర్ ఆకాంక్షించారు. వివరాల సేకరణ కోసం వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి, వాస్తవ సమాచారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పాస్టర్ ఇంట్లో దొరికిన 2.27 కోట్లు

**నరసాపురం ఏప్రిల్ 17 ప్రభాత వార్త** లక్ష్మేశ్వరం గ్రామం తూర్పు తెల్లవారిసరికి వార్తల్లో చక్కర్లు కొట్టింది. తీర మండలం నరసాపురంలో లక్ష్మనేశ్వరం గ్రామంలో పాస్టర్ గంటా జాన్ బాబురావు ఇంట్లో అనధికారంగా ఉన్న రూ 2కోట్ల 27 లక్షల 94వేలు నగదు సూట్ కేసులలో దొరికింది. గత అర్ధరాత్రి నరసాపురం పోలీసులకు పాస్టర్ అల్లుడు లక్షలాది రూపాయలతో గ్రామానికి వచ్చినట్లు అగంతకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు వెను వెంటనే రైడ్ చేయడంతో లక్షలు కాస్త కోట్లుగా మారింది. దీంతో పోలీసులు కూడా విస్తు పోయారు. ఔరా పాస్టర్ ఇంట్లో ఇన్ని కోట్ల అని ఆశ్చర్యపోయారు. పల్లె ఉలిక్కిపడింది. పోలీసులు కౌంటింగ్ మిషన్లు తెప్పించి లెక్కింపు చేశారు. ఈ సమాచారాన్ని ఇన్కమ్ టాక్స్ అధికారులు కు కూడా ఇవ్వడంతో వారు వచ్చి సోదాలు ప్రారంభించారు. ఇది హవాలా నగదా లేక హైదరాబాదులో ఏదైనా వ్యాపారం చేస్తున్నారా అది ఏమిటి ? ఏ రంగం నుండి ఎంత పెద్ద మొత్తం వచ్చింది అనే ప్రశ్నలకు పోలీసులకు కుటుంబ సభ్యులు ఎవ్వరూ సమాధానం ఇవ్వలేదు. డబ్బా ఏమో ఏమేమో అన్నారు. దీంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పాస్టర్ కుమార్తె హైదరాబాదులో ఉంటున్నారు. ఈ డబ్బు అల్లుడుదా లేక పాస్టర్ అల్లుడు కలిసి మరే వ్యాపారమైన చేస్తున్నారా ? ఎక్కడికైనా డబ్బు పంపుతున్నారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వారు నోరు విప్పి చెబితే తప్ప నిజం బయటకు రాదు. గతంలో నరసాపురంలో హవాలా సొమ్ము ఒకరి ఇద్దరు ఇళ్లల్లో దొరికాయి ఒక పాస్టర్ ఇంటిలో కోట్లాది రూపాయలు దొరకడం ఇదే మొదటిసారి. దీని వెనక ఎవరున్నారు అసలు ఏం జరుగుతోంది.



## పరిటాల రవి లాంటి నాయకుడిని ఎప్పటికీ మరువలేం: మాజీ ఎంపీ జయప్రద

**రాప్తాడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** పరిటాల రవి లాంటి నాయకున్ని ఎప్పటికీ మరువలేమని సినీనటి, మాజీ ఎంపీ జయప్రద అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎయిర్ పోర్ట్‌లో ఎమ్మెల్యే పరిటాల సునీత, జయప్రద కలిశారు. ఇద్దరు ఎంతో ఆప్యాయంగా పలుకరించుకున్నారు. పలు అంశాల గురించి ముచ్చటించారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో పరిటాల రవీంద్ర మీ ప్రాంతం అభివృద్ధికి నిధులు తీసుకున్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తిరుమల దేవర దేవస్థానం నిర్మాణానికి నిధులు ఇచ్చానన్నారు. ఆ ప్రాంత అభివృద్ధి గురించి రవి ఎంతో తపించేవారని ఈ సందర్భంగా జయప్రద అన్నారు. అంతే కాకుండా ఆయన మహిళలంటే అమి తంగా గౌరవించేవారన్నారు. ఆ రోజుల్ని తాను ఎప్పటికీ మరువలేమన్నారు. రాజకీయాల్లో ఒక ధైర్యవంతునిగా, ముక్కుసూటిగా ఉండే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో రవి కూడా ఒకరని అన్నారు. మీ ప్రాంతంలో ఏ కార్యక్రమం జరిగినా.. తనను ఆహ్వానిస్తే కచ్చితంగా వస్తానన్నారు. పరిటాల కుటుంబంతో తనకున్న అనుబంధం చాలా ప్రత్యేకమని అన్నారు.

### బిసిలపై సర్వే వివరాలు ఇవ్వండి: హైకోర్టు

>> డివిజన్ బెంచ్ గురువారం ఆదేశించింది. బిసి జనగణన చేపట్టకుండా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించరాదని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర రావు, పంచాయతీల కాల పరిమితి ముగిసిన నేపథ్యంలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలంటూ లాయర్ యోగేష్, పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించడాన్ని సవాల్ చేస్తూ ప్రకాశం జిల్లాలోని పలువురు సర్పంచులు వేసిన వేర్వేరు పిటిషన్లను బెంచ్ విచారించింది. ఎజి డి.శ్రీనివాస్ వాదిస్తూ, బిసి సామాజిక హోదా సర్వే 99.5 శాతం వరకు పూర్తయిందని, డెడికేటెడ్ కమిషన్ బిసిల రిజర్వేషన్ల వ్యవహారాన్ని చూస్తుందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియామక ఫైల్ గురువారం గవర్నర్‌కు చేరిందన్నారు. ఫైల్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందని గతంలో చెప్పి ఇప్పుడు మరోలా చెబుతున్నారేమిటని హైకోర్టు ప్రశ్నించింది. సీనియర్ న్యాయవాది అప్పారి సత్యప్రసాద్ వాదిస్తూ, బిసి జనగణనపై సర్వే జరగలేదన్నారు. దీనిపై కూడా ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది.



శుక్రవారం న్యూఢిల్లీలో ఏపి ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్‌తో భేటీ అయిన తెలంగాణ సిఎంరేవంత్‌రెడ్డి

# వీగిన 'సవరణ' బిల్లు

>> దంతో తాత్కాలికంగా బ్రేక్‌పడింది. నిజానికి రాజ్యాంగసవరణ బిల్లుతోపాటే పునర్విభజన బిల్లు 2026, కేంద్ర పాలితప్రాంతాల చట్టాలు సవరణ 2026 బిల్లులనుప్రవేశపెట్టింది. అయితే రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంతో ఇతర బిల్లులను విత్‌డ్రాచేసుకోవాల్సి వచ్చింది. లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 నియోజక వర్గాలను 2029 పార్లమెంటు ఎన్నికల నాటికి 850కి పెంచే ప్రక్రియతో పునర్విభజన బిల్లును తెచ్చింది. మహిళలకు వచ్చే ఎన్నికలనుంచే 33శాతం రిజర్వేషన్ అమలుకు ఈ పెరిగిన నియోజకవర్గాలతో భర్తీచేయాలన్నది ఎన్డీయే ప్రభుత్వ యోచనగా ఉంది. ఇందుకోసం 2011 జనాభా లెక్కలప్రకారం పునర్విభజన కూడా నిర్వహించారు. అయితే కీలకమైన రాజ్యాంగ సవరణ 131వ బిల్లు వీగిపోవడంతో ఎన్డీయే పక్షం లోక్‌సభలో నిస్తేజంగా కూల బడింది. బిల్లుపై ఓటింగ్ వివరాలుప్రకటించిన తర్వాత శనివారానికి లోక్‌సభ వాయిదాపడింది. రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ఓటింగ్‌లోపే న్యాయశాఖ నోటిఫికేషన్ ఇదిలా ఉంటే బిల్లులపై పార్లమెంటులో తీవ్రస్తాయిలో వాగ్వాదాలు నడుస్తున్న క్రమంలోనే కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. అర్థరాత్రినుంచి మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి వచ్చినట్లుగా వెల్లడించింది. మహిళా రిజర్వేషన్ చట్టం 2023 అర్థరాత్రినుంచి అమలులోకి వచ్చిందని న్యాయమంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీచేసింద. రాజ్యాంగం 106వ సవరణ చట్టం 2023లోని నిబంధనలు ఈనెల 16వ తేదీనుంచి అమలులోకి వస్తుందని నోటిఫికేషన్‌లో వెల్లడించింది. న్యాయశాఖ విడుదలచేసిన నోటిఫికేషన్‌పైనే ఇపుడు సర్వత్రా చర్చ నడుస్తోంది. ఓటింగ్ నిర్వహించకుండానే నోటిఫికేషన్ ఎందుకు జారీచేసారని విపక్షాలు ధ్వజమెత్తాయి. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకుఓటింగ్ జరిగితే అంతకుముందే మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించే మహిళా రిజర్వేషన్ చట్టం 2023ను గురువారంనుంచే అమలులోకి వచ్చిందని న్యాయశాఖ నోటిఫికేషన్ జారీచేయడంపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. అయితేనియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ తర్వాతనే రిజర్వేషన్లు అమలవుతాయని తర్వాత వివరణ ఇచ్చే ప్రయత్నంచేసింది. అయితే నోటిఫికేషన్ ఉపసంహరించుకున్నట్లు ఎక్కడా అధికారిక ప్రకటన రాలేదు.

## ప్రధానిమోడీ ఓ మెజీషియన్! లోక్‌సభలో రాహుల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** ప్రధాని నరేంద్ర మోదీని ఓ ఇంద్రజాలకుడితో పోల్చారు రాహుల్ గాంధీ. శుక్రవారం లోక్‌సభలో ఆయన రాజ్యాంగ సవరణ బిల్లులపై మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బాలాకోట్ దాడులు డీమానిటైజేషన్ ఆపరేషన్ సింధూర్ ఇంద్రజాలకుడు మోడీ అని రాహుల్ విమర్శలు చేశారు. దీంతో బీజేపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డిమాండ్ చేశారు. మోడీపై చేసిన వ్యాఖ్యలు ఖండించదగ్గవని ఆయన అన్నారు. రాహుల్ తన ప్రసంగంలో పదేపదే మెజీషియన్ అన్న పదాన్ని వాడారు. ప్రధాని మోడీని ఉద్దేశించేందుకు ఆయన ఆ పదాన్ని వాడారు. అయితే స్పీకర్ ఓం బిర్లా ఆయనకు వార్నింగ్ ఇచ్చారు. ఇలాగే మాట్లాడితే అవకాశం ఇవ్వనున్నారు. దీంతో ఆ పదాన్ని వాడబోనని రాహుల్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో మహిళా సాధికారత సంబంధం లేని అంశమని రాహుల్ అన్నారు. ఇది కేవలం దేశ ఎన్నికల మ్యాప్‌ను మార్చే అంశమన్నారు. కుల గణనను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. దళితులు, ఓబీసీలకు ఎటువంటి ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు.

# తెరచుకున్న హార్ముజ్

>> వాణిజ్య నౌకల రాకపోకలకు అనుమతి ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చి శుక్రవారం అధికారికంగా వెల్లడించారు."లెబనాన్‌లో కాల్పుల విరమణ ఒప్పందానికి అనుగుణంగా, ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ పోర్ట్స్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్ ఇప్పటికే ప్రకటించిన సమన్వయ మార్గంలో, మిగిలిన కాల్పుల విరమణ కాలానికి హార్ముజ్ జలసంధి గుండా అన్ని వాణిజ్య నౌకల ప్రయాణానికి మార్గం పూర్తిగా తెరిచి ఉంటుంది" అని మంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ చమురు వాణిజ్యంలో హార్ముజ్ జలసంధి అత్యంత వ్యూహాత్మకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ తాజా నిర్ణయం వాణిజ్య వర్గాలకు ఊరటనిస్తోంది. అయితే, నౌకలు తమ దేశ మారిటైమ్ సంస్థ నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణించాలనే షరతును ఇరాన్ విధించింది. లెబనాన్‌లో శాంతియుత వాతావరణం కొనసాగేలా చూసే చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో చమురు, ఎల్పీజీ సంక్షోభంలో అల్లాడిపోతున్న ప్రపంచ దేశాలకు ఇదొక శుభవార్త అని చెప్పవచ్చు.

## మేనేజ్‌మెంట్ కమిటీలకు స్కూళ్ల పనులు మంత్రి లోకేష్ ఆదేశాలు

**విజయవాడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు అప్పగించి త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో సొంత భవనాలు లేని పాఠశాలలను గుర్తించి వెంటనే పనులు చేపట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆదేశించారు. ఇక, ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లపై అధికారులు దృష్టిసారించాల్సిందిగా మంత్రి లోకేష్ అధికారులకు సూచించారు. ఎన్‌రోల్‌మెంట్ పెంపుదలకు డోర్ క్యాంపెయిన్ నిర్వహించండి శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను కూడా ఇందులో భాగస్వాములను చేస్తాం అన్నారు. ఈ సారి 10శాతం అడ్మిషన్లు పెంపుదల లక్ష్యంగా పనిచేయండి. పాఠశాలల్లో డ్రాపవుట్స్‌ను జీరో స్థాయికి చేర్చాలని స్పష్టం చేశారు మంత్రి నారా లోకేష్.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 3 స్టార్ మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు లోకేష్. రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి మందికి పైబడి విద్యార్థులున్న పాఠశాలలు 60 ఉన్నాయని ఆ స్కూళ్లలో 5 స్టార్ సదుపాయాల కల్పనపై దృష్టిసారించాలన్నారు మంత్రిలోకేష్. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు ప్రాథమికోన్నత పాఠశాలలో సీట్ల కోసం పోటీ ఉందని, ఇది మంచి పరిణామం అన్నారు.

### వారం - వర్జ్యం

18-04-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, అశ్విని కార్తె
పాడ్యమి మ.2.09
అశ్విని ఉ.9.41
వర్జ్యం : ఉ.6.04-ఉ.7.31
సా.6.17-రా.7.42
దు.తె.5.50-ఉ.7.28
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం:**మీ శక్తి సామర్థ్యములు, ప్రతిభ, ఆకస్మికముగా చాలామందికి గుర్తుకు వస్తాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహము.

**వృషభం:** మంచి అవకాశములను గురించి గతములో చేసిన ప్రయత్నములు ఇప్పుడు అక్కరకువస్తాయి. బంధుమిత్రుల కలయిక.

**మిథునం:** వృత్తి, ఉద్యోగములలో స్థితి చెప్పుకోదగిన స్థాయిలో మెరుగవుతుంది. కోర్టు వ్యవహారములకు అనుకూలము.

**కర్కాటకం:** గృహనిర్మాణ సంబంధమైన విషయములు స్వల్ప మార్పులను చోటు చేసుకుంటాయి. నూతనవిద్యావకాశాలు.

**సింహం:**కుటుంబములోనివారి ఆరోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధ, ఖర్చులను సూచించు చున్నది. సంతాన విషయంలో జాగ్రత్త.

**కన్య :** బంధువులతో చర్చించిన అభివృద్ధి కార్యక్రమములు ఆచరణలోనికి వస్తాయి. విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**తుల :** స్పెక్యులేషన్ వైపుకు మొగ్గు చూపేకన్నా స్థిరాస్తుల కొనుగోళ్ళుపైన పెట్టుబడిని మదుపుచేయుట మంచిది.

**వృశ్చికం:**దైవ కార్యములను, శుభ కార్యములను నిర్విఘ్నముగా పూర్తిచేస్తారు. ఉద్యోగులకు పదోన్నతులు లాభిస్తాయి.

**ధనుస్సు:** ఆధునిక సాంప్రదాయ పద్ధతులను వ్యతిరేకిస్తారు. సనాతన సాంప్రదాయ విషయముల మీద ఆసక్తి కలుగుతుంది.

**మకరం :**రహస్య విరోధులపై విచారణలు, అభియోగాలు సంభవం. మీ వారికి మీ సాయం చేయవలసి వస్తుంది.

**కుంభం:**ఉమ్మడిగా సాగించే కృషికి ప్రతిఫలం లభిస్తుంది. ఆత్మీయులతో విహారయాత్రలు చేస్తారు.

**మీనం:** ఉద్యోగ పారిశ్రామిక రంగాలలో కొన్ని చిక్కులు ఎదురవుతాయి. మీ కృషి ఫలిస్తుంది. సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోత్స్న, కోఠి, హైదరాబాద్

## మహిళా రిజర్వేషన్ బిల్లు వేళ వైకాంగ్రెస్ నాటకాలు : గౌతు శిరీష

**విజయవాడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళా బిల్లు వేళ వైకాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతోందని, దేశమంతా మహిళా రిజర్వేషన్ బిల్లుతో సంతోషంగా ఉంటే, వైకాపా నేతలు మాత్రం విషం చిమ్ముతున్నారని ఎమ్మెల్యే గౌతు శిరీష ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి పాలనలో దక్షిణాది రాష్ట్రాలన్నింటి కంటే ఏపీలోనే నేరాలు ఎక్కువ జరిగాయన్నారు. పెద్ద రాష్ట్రాల కంటే ఏపీలోనే మహిళలపై దాడులు ఎక్కువగా జరిగాయని గణాంకాలు చెబుతున్నాయన్నారు. జగన్ హయాంలో కులాలు, మతాలకు అతీతంగా ప్రతి వర్గం మీదా వైకాపా దమనకాండ సాగించిందని మండిపడ్డారు. రాజధాని ఆడబిడ్డలను రోడ్ల మీదకు ఈడ్చిన చరిత్రను రాష్ట్రం ఎన్నటికీ మర్చిపోదన్నారు.

రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులను, ముఖ్యంగా మహిళలను ఐదేళ్లపాటు నరకయాతన పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కా చెల్లెమ్మలు అని మాటలు చెప్పే జగన్ రెడ్డి, తన సొంత తల్లిని, చెల్లిని గౌరవించలేకపోయారని ఎద్దేవా చేశారు. తండ్రి ఆస్తిలో వాటా అడిగినందుకు తల్లిని ఇల్లు వెళ్లగొట్టడం, చెల్లిపై సోషల్ మీడియాలో దాడి చేయించడం పై సమాధనం చెప్పాలని నిలదీశారు. మద్యపాన నిషేదం చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్, కల్తీ మద్యంతో వేల కుటుంబాలను రోడ్డున పడేశారని మండిపడ్డారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన దైవం నందమూరి తారక రామారావు అన్నారు.

## యూరప్, యూకే వెళ్లేందుకు జగన్‌కు సిబిఐ కోర్టు అనుమతి



**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** యూరప్, యూకే వెళ్లేందుకు అనుమతి కోసం సీబీఐ కోర్టును ఆశ్రయించారు.జగన్ యూరప్, యూకే వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి కోరారు.ఈ క్రమంలో ఈ నెల 20 నుంచి మే 15 వరకు 2 వారాలు విదేశాలకు వెళ్లేందుకు జగన్ కు సీబీఐ కోర్టు షరతులతో కూడిన అనుమతినిచ్చింది. రూ.లక్ష పూచీకత్తు సమర్పించాలని, విదేశాల నుంచి వచ్చాక వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. పర్యటన వివరాలు కోర్టుకు, సీబీఐకి ఇవ్వాలని పేర్కొంది. సాక్షులను ప్రభావితం చేయవద్దని జగన్‌కు కోర్టుఆదేశించింది.కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించింది.ఇందుకు జగన్ తరపు న్యాయవాదులు సముఖతను వ్యక్తం చేసారు. జగన్ విదేశీ పర్యటనల్లో ఉన్నా న్యాయస్దానం మార్గదర్శకాలను పాటిస్తారని స్పష్టం చేసారు

## మే 21వ తేదీ నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఇంటర్ 2026 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 21వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. జూన్ 4వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఆయా తేదీల్లో రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి. మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండ్ సెషన్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది. ఇక ఫెయిలైన విద్యార్థులతోపాటు ఇంప్రూవ్‌మెంట్ రాయాలనుకునే వారికి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 7, 2026వ తేదీ నుంచి జూన్ 11, 2026వ తేదీ వరకు జిల్లా ప్రధాన కేంద్రాల్లో మాత్రమే నిర్వహిస్తారు. ఇక ఇటీవల విడుదలయిన ఫలితాలకు సంబంధించి రీ వెరిఫికేషన్ మరియు రికౌంటింగ్ కోసం ఈనెల 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నారు.

### మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం

# నిందితుల ఫోన్,ట్యాబ్ తెరిచేందుకు ఎసిబి కోర్టును అనుమతి కోరిన సిట్

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కేసిరెడ్డి, బాలాజీ గోవిందప్పల ఫోను ,ట్యాబ్ తెరిచేందుకు అనుమతి ఇవ్వాలంటూ విజయవాడ ఏసీబీ కోరునంట సిట్ పిటీషన్ దాఖలు చేసింది.సిట్ అధికారులు దాఖలు చేసిన పిటీషన్ పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపింది.వాటిలో కుంభకోణానికి సంబంధించిన కీలక సమాచారం ఉన్నందున వాటిని తెరిచేందుకు అనుమతి ఇవ్వాలని సిట్ కోరింది. విచారణ సందర్భంలో ఈ పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేసేందుకు డిఫెన్స్ న్యాయవాదులు న్యాయస్దానాన్ని కొంత సమయం కావాలని కోరారు.దీంతో విచారణను ఏసీబీ కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. ఆ నాటికి డిఫెన్స్ తరుపున న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన అల్లు అర్జున్

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:**స్టార్ హీరో అల్లు అర్జున్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా తన పేరు, గుర్తింపు, వాయిస్, ఫొటోలు, వీడియోలను ఎలాంటి వాణిజ్య సంస్థలు వాడుకోకుండా ఆదేశాలివ్వాలని పిటిషన్ వేశారు. బన్నీ తరఫున సీనియర్ న్యాయవాది స్వాతి సుకుమార్ వాదనలు వినిపించారు. అల్లు అర్జున్ పేరిట ఫేక్ యాప్‌లు, సోషల్ మీడియాలో ఏఐ వినియోగించి వీడియోలు సృష్టిస్తున్నారని కోర్టుకు తెలిపారు. బన్నీ ఫొటో కనిపించేలా వీడియో కాల్స్ చేస్తున్నారని అది ఆందోళనకర విషయం అని చెప్పారు.అలాగే ఆయన ఫొటోలు, వాయిస్ ను సోషల్ మీడియా సహా ఇతర మాధ్యమాల్లో అనధికారికంగా వినియోగిస్తూ పలు సంస్థలు వ్యాపారం చేస్తున్నాయని తక్షణమే ఇలాంటి వాటిని నిలిపివేసేలా ఆదేశాలివ్వాలని కోర్టును కోరారు. దీనిపై జస్టిస్ తుషార్ రావు గెడెల విచారణ చేపట్టారు. దీనికి అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని న్యాయమూర్తి సూచించారు. కాగా, గతంలో జూనియర్ ఎన్టీఆర్, మెగాస్టార్ చిరంజీవి, ఐశ్వర్యారాయ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్, సల్మాన్ ఖాన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు శ్రీ శ్రీ రవిశంకర్ వంటి పలువురు ప్రముఖులు తమ వ్యక్తిత్వ ప్రచార హక్కుల పరిరక్షణ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో వీళ్లందరికీ హైకోర్టు సానుకూలంగా స్పందించి వ్యక్తిత్వ హక్కులను పరిరక్షించింది.



శుక్రవారం న్యూఢిల్లీలో స్పీకర్ ఓంబిర్లాతో రాష్ట్ర మహిళా ప్రజాప్రతినిధులభేటీ దృశ్యం

# స్పీకర్ ఓంబిర్లాతో భేటీ అయిన మహిళా ప్రజా ప్రతినిధులు

**రాప్తాడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో భారత ఉప రాష్ట్రపతి సీ.పీ.రాధాకృష్ణన్, స్పీకర్ ఓంబిర్లాను రాష్ట్ర మహిళా ప్రజా ప్రతినిధులు కలిశారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహిళా ప్రజాప్రతినిధులు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పార్లమెంట్ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించడంతో పాటు పలువురు ప్రముఖులతో భేటి అయ్యారు. ఢిల్లీపర్యటనలో భాగంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ నివాసానికి వెళ్లారు. ఏపీకి సంబంధించిన పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి అల్పహార విందులో పాల్గొన్నారు. అలాగే ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో కూడా ఆమె భేటి అయ్యారు. నేతలంతా పలు అంశాల గురించి చర్చించుకున్నారు. ఆతర్వాత పార్లమెంట్ లో లోకసభ స్పీకర్ ఓం.బిర్లాను కూడా మహిళా ప్రజాప్రతినిధుల బృందం కలిశారు. కేంద్రమంత్రి కింజరాపు రామ మోహన్ నాయుడు, ఎంపీలు దగ్గుపాటి పురందరేశ్వరి, లావు కృష్ణదేవరాయలు, సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు,మాగుంట శ్రీనివాస్ రెడ్డి తదితర ఎంపీలతో స్పీకర్‌తో భేటి అయ్యారు. మహిళా బిల్లుతో పాటు పలు అంశాల గురించి చర్చించారు. అనంతరం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను కూడా ఈ బృందం కలిశారు. పలువురు నాయకులతో కలిసి ఈ భేటి సాగింది. ఉపరాష్ట్రపతి ఎంతోఆప్యాయంగా పలుకరిస్తూ ఎమ్మెల్యేలు,ఎంపీలతో ముచ్చటించారు. మహిళా బిల్లు అమలైతే దేశంలో ఇది ఒక శుభపరిణామంగా నిలిచిపోతుందని, ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

### రాయదుర్గంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటన

- ఎమ్మెల్యే కాలవతో కలిసి పలు పథకాల ప్రారంభం

**అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో** రాయదుర్గంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు విడుదలైన రూ.30 కోట్లు విలువ చేసే పనులు ప్రారంభించారు. అదే విధంగా మంత్రితో కలిసి ఎమ్మెల్యే కాలువ శ్రీనివాస్ నేమకల్లులో పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాయదుర్గంలో తొలి విడతలో 2400 ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సూర్యఘర్ అమలు రాష్ట్రం వ్యాప్తంగా 6 లక్షల ఉచిత సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు చేసినట్టు వారు తెలిపారు.

# తిరుమల సమాచారం

## టిటిడి సర్వశ్రేయ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



తిరుమల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లలో ఎస్వీ సర్వశ్రేయ ట్రస్ట్‌కు దాత రూ.10 లక్షలు విరాళమిచ్చాడు. బెంగళూరుకు చెందిన స్రవంతి హోటల్స్ రిసార్ట్స్ సంస్థ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు రూ.10,00,111లు విరాళం చెక్కును టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## మే 1న కపిలేశ్వరాలయంలో పత్ర పుష్పయాగం



తిరుమల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వర స్వామి ఆలయంలో మే 1వ తేదీన పత్ర పుష్పయాగ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకు ముందురోజు ఏప్రిల్ 30వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ కార్యక్రమం జరుగనుంది. మే 1న ఉదయం 7 నుండి 9 గంటల వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారు, కామాక్షి అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, మహా పూర్ణాహుతి, కలశాభిషేకం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, పంచామృతం, చెరకు రసం, కొబ్బరి నీరు, విభూతి, పసుపు, చందనం వంటి పవిత్ర ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహిస్తారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పత్ర పుష్పయాగ మహోత్సవం జరుగనుంది. ఇందులో చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, జాజి, రోజా, తామర, మల్లి, కనకాంబరం వంటి పుష్పాలతో పాటు బిల్వ పత్రం, తులసి, పన్నీరు ఆకులతో స్వామి, అమ్మవార్లకు పత్ర పుష్పయాగం నిర్వహించనున్నారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు చంద్రశేఖర స్వామి, మనోన్మహిని అమ్మవార్ల తిరువీధి ఉత్సవం భక్తులను అలరించనుంది. లోకక్షేమం కోసమే కాకుండా ఆలయంలో అర్చకులు, పరిచారకులు, అధికారులు, భక్తుల వల్ల జరిగిన లోపాల నివారణార్థం పత్ర పుష్పయాగాన్ని నిర్వహిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు.

# ఎన్ఆర్ఐ ఎంబిబిఎస్ విద్యార్థులకు ఇక నాలుగన్నరేళ్ల ఫీజులు



తిరుపతి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న స్విమ్స్ -పద్మావతీ మహిళా వైద్యకళాశాలలో 2021-22 బ్యాచ్ ఎంబిబిఎస్ కోర్సుకు ట్యూషన్ ఫీజులను ఐదు సంవత్సరాలకు కాకుండా నాలుగన్నర సంవత్సరాలకే వసూలు చేయాలని నిర్ణయించారు. ఈ బ్యాచ్‌కుచెందిన ఎన్ఆర్ఐ ఎంబిబిఎస్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇటీవల టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్రను కలిసి తమ కోర్సు వ్యవధి నాలుగన్నరేళ్లు మాత్రమే కావడంతో అదే మేరకు ఫీజులు వసూలు చేయాలని టిటిడి ఇఒకు విజ్ఞప్తి చేశారు. స్విమ్స్ పద్మావతీ మహిళా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ కోర్సుకు ట్యూషన్ ఫీజులను 5 సంవత్సరాలకు వసూలు చేస్తున్నట్లు వారు వినతి పత్రం సమర్పించారు. ఈ అంశాన్ని పరిశీలించిన టిటిడి ఇఒ రవిచంద్ర, నేషనల్ మెడికల్ కమిషన్ జారీ చేసిన నిబంధనలను పరిశీలించి, ఎన్ఆర్ఐ ఎంబిబిఎస్ కోర్సుకు ఫీజులు నాలున్నర సంవత్సరాలకే వసూలు చేయాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని అమలు చేసేందుకు స్విమ్స్ ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశంలో చర్చించి, తగిన ఆమోదం (రాటిఫికేషన్) పొందేందుకు చర్యలు తీసుకోనున్నారు. ప్రస్తుతం 2021-22 బ్యాచ్ విద్యార్థులు చివరి సంవత్సరంలో ఉండటంతో, వారికి 5 సంవత్సరాలకంటే నాలుగన్నరేళ్ళకే ఫీజులు వర్తింపజేయాలని నిర్ణయించారు. ఇదే విధానం ఇకపై వచ్చే తదుపరి బ్యాచ్‌లకు కూడా అమలు కానుంది. స్విమ్స్ కార్యనిర్వహణ కమిటీకి ప్రతిపాదనలు పంపనున్నారు.

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా అనిల్ చంద్ర పునేఠా



విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అనిల్ చంద్ర పునేఠా నియామకానికి ఆమోదం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో అనిల్ చంద్ర పునేఠాను ఎస్ఇసిగా నియమిస్తూ ప్రభుత్వం జీఓను విడుదల చేసింది. అనిల్ చంద్ర పునేఠా గతంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శిగా పని చేశారు. ప్రస్తుతం ఆయన విజిలెన్స్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గవర్నర్ ఆమోదం లభించిన కొద్ది గంటలకే ప్రభుత్వం అధికారిక జీఓ జారీ చేసి అనిల్‌చంద్ర పునేఠాకు పూర్తి బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించింది. పంచాయతీలు, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్తుల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నియామకం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అనిల్ చంద్ర పునేఠా ఐఎఎస్ 1984 బ్యాచ్ అధికారి. రాష్ట్రంలో వివిధ కీలక శాఖల్లో పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. గతంలో కొన్ని సందర్భాల్లో ఎన్నికల సంబంధిత బాధ్యతలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## లడ్డూ వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతోంది

### - శ్రీవారి సేవలో దినేశ్‌కుమార్



తిరుమల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతోందని, త్వరలోనే నివేదికలు ప్రభుత్వానికి అందజేసే సూచనలు ఉన్నాయి. కల్తీనెయ్యి కేసులో దర్యాప్తుకు ప్రభుత్వం నియమించిన వన్‌మెన్ కమిషన్ చైర్మన్, విశ్రాంత సిఎస్ దినేష్ కుమార్ శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చారు. కుటుంబంతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## పద్మావతీ చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

### - టిటిడి జెఇఒ డాక్టర్ శరత్



తిరుమల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతిలో నిర్మాణంలో ఉన్న పద్మావతీ చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని నిర్ణయించిన గడువులో పూర్తి చేయాలని టిటిడి జెఇఒ (వైద్యం విద్య) డాక్టర్ ఎ. శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జెఇఒ మాట్లాడుతూ ప్రతి ఫ్లోర్‌లో ఒక గదిని మోడల్ యూనిట్‌గా అభివృద్ధి చేసి, ఆ గదిలో ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఫైర్ సేఫ్టీ, మెడికల్ ఎక్విప్‌మెంట్ తదితర సదుపాయాలను సమగ్ర ప్రణాళికతో ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని గదుల్లో ఆమోదిత లేఅవుట్‌కు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలన్నారు. పెండింగ్ పనులను సంబంధిత విభాగాలు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి గదిలో రోగి సేవలకు అవసరమైన మెడికల్, సపోర్ట్ సదుపాయాలు నిర్దిష్ట ప్రమాణాల ప్రకారం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైతే ప్రముఖ ఆసుపత్రులలో అమలులో ఉన్న ఉత్తమ పద్ధతులపై నివేదికలు సేకరించి అమలు చేయాలని సూచించారు. అనంతరం నూతన భవనంలోని ఆరు అంతస్తుల గదులు, పై అంతస్తులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆసుపత్రి సమీపంలో అధికారులతో సమావేశమై నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఇటి.వి. సత్యనారాయణ, ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఎన్. శ్రీనాథ్ రెడ్డి, ఎస్.ఇలు మనోహరం, వేంకటేశ్వర్లు, డిఇ సరస్వతి, డిప్యూటీ ఇఇహర్షవర్ధన్ రెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# జనగణనలో కొత్త విధానం

**● స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం ● రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం...**

విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపిలో జనగణనలో భాగంగా కొనసాగుతున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు స్వీయ లెక్కింపునకు అవకాశం కల్పించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సిఎస్ సర్క్యులర్ జారీ చేశారు. సంబంధిత పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు. ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు 15 రోజుల ప్రత్యేక అవుట్‌రీచ్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. అన్నివర్గాల ప్రజలను చేరుకునేలా థీమాటిక్ డ్రైవ్ కొనసాగుతోందని ఏపీ సీఎస్ వ్యాఖ్యానించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సిబ్బంది, కార్యాలయాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖులు, సినీ నటులు, క్రీడాకారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక డ్రైవ్‌లు ఉంటాయని తెలిపారు. స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రచారం చేస్తామని వెల్లడించారు. గిరిజన ప్రాంతాలు, శాండీల వరకు విస్తరిస్తున్నట్లు వివరించారు. రెసిడెంట్ వేల్ఫేర్ అసోసియేషన్స్ మీటింగ్స్ ద్వారా నగరాల్లో ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 26వ తేదీన 'సెన్సెస్ 5కె రన్' నిర్వహిస్తామని తెలిపారు. షాపులు, ఫ్యాక్టరీలు, బ్యాంకుల్లో అవగాహన కార్యక్రమాలు, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి సెక్రెటేరియట్‌లో రోజుకు 10 నుంచి 20 మంది స్వీయ లెక్కింపు లక్ష్యమని అన్నారు. మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఐఅండ్‌పీఆర్‌కు సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. స్వీయ లెక్కింపు పూర్తిగా స్వచ్ఛందం మాత్రమేనని చెప్పుకొచ్చారు. ఎవరినీ బలవంతం చేయొద్దని, అన్ని శాఖలు సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేయాలని సిఎస్ జి.సాయిప్రసాద్ సూచించారు.

# రూ.2036.59 కోట్ల పెట్టుబడులకు ఎస్ఎల్ఎసి ఆమోదం

**● ఎపిఐఐసికి భారీగా పెట్టుబడుల ప్రతిపాదనలు**

**● ఆంధ్రప్రదేశ్ స్టేట్ ల్యాండ్ అలాట్మెంట్ కమిటీ సమావేశంలో నిర్ణయం**

విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ల్యాండ్ అలాట్మెంట్ కమిటీ (ఎస్ఎల్ఎసి) కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో పెట్టుబడులు, భూముల కేటాయింపులపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఎపిఐఐసి)కి భారీగా పెట్టుబడుల ప్రతిపాదనలు పంపింది. మొత్తం 915 దరఖాస్తులను పరిశీలించి 599 పెట్టుబడి ప్రతిపాదనలను ఎస్ఎల్ఎసి ఆమోదించింది. రూ.2036.59 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సుమారు 11,488 మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సిద్ధమైంది. 215.80 ఎకరాల్లో పరిశ్రమల స్థాపనకు పచ్చజెండా ఎస్ఎల్ఎసి ఊపింది. రాష్ట్రంలోని 19 జిల్లాల్లో ప్రాజెక్టులు విస్తరించేందుకు నడుం బిగించింది. వీటిలో తయారీ, ఎమ్ఎస్ఎమ్ఈ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రాంతీయ సమతుల్య అభివృద్ధికి ఊతమిచ్చేందుకు కృషి చేయాలని నిర్ణయించింది. వేగంగా భూమి కేటాయింపులు పూర్తి చేయాలని సూచించింది. ఆమోదించిన ప్రాజెక్టులు త్వరగా గ్రౌండింగ్ చేయాలని ఆదేశాలిచ్చింది. పెట్టుబడిదారు లకు సత్వర సహకారం అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేసింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది, అందుకు వేగవంతమైన పారిశ్రామిక అభివృద్ధికి అడుగులు వేస్తోంది. స్థిరమైన, సమగ్ర ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ల్యాండ్ అలాట్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

### రాజ్యాంగ సవరణలను బలంగా నమ్ముతున్నందునే

## భారత్ వర్ధిల్లుతోంది

### - టిడిపిపి నేత లావు శ్రీకృష్ణదేవరాయలు



విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళా రిజర్వేషన్ల బిల్లు, డీలిమిటేషన్ బిల్లుకు కూడా టిడిపి మద్దతిస్తోందని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. డీలిమిటేషన్‌పై పలు పార్టీలు పలు సందేహాలు లేవనెత్తాయని, లోక్‌సభ స్థానాల పెంపుతో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుంద న్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం చేపట్టడాన్ని టిడిపి ఎందుకు వ్యతిరేకించట్లేదని ఆయన తెలిపారు. రిజర్వేషన్ల పెంపుపై మహిళలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. చట్టసభల్లో మహిళల గొంతుక పూర్తిస్థాయిలో వినిపించే అవకాశం వచ్చిందని, దేశంలో 50శాతం ఉన్న మహిళల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్ల కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటాలు జరుగుతున్నాయని, ప్రధాని మోదీ నేతృత్వంలో మహిళా రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయన్నారు. 131వ రాజ్యాంగ సవరణ గురించి దశాబ్దాలుగా చర్చలు జరుగుతున్నాయని, రాజ్యాంగ సవరణలు పలు దేశాల్లో సాయుధ పోరాటాలకు దారితీసిందని అది నమ్ముతున్నందునే భారత్ వర్ధిల్లుతోందని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

### డీలిమిటేషన్ కమిషన్‌లో అన్ని పార్టీలకు

## సమ ప్రాధాన్యం ఇవ్వాలి

### - వైసిపి ఎంపి మిథున్ రెడ్డి



విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రాల్లో సమతుల్యంగా లోక్‌సభ స్థానాల పెంపును స్వాగతిస్తున్నమని వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి పార్లమెంటులో తెలిపారు. అయినప్పటికీ వారికి కొన్ని అభ్యంతరాలు ఉన్నాయన్నారు. లోక్‌సభ స్థానాల పెంపుపై మౌఖిక హామీ మాత్రమే సరిపోదన్న మిథున్‌రెడ్డి తెలుగు రాష్ట్రాల విభజన సమయంలో ఎపికి ప్రత్యేక హోదాపై ఇచ్చిన మౌఖిక హామీని అమలు చేయలేదని గుర్తుచేశారు. కేంద్రం ఇస్తున్న హామీలను బిల్లులో భాగం చేయాలని, ప్రాంతీయ అసమతుల్యంపై చాలా మంది తమ వాదనలు వినిపించారని, వాటిని కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఐదు రాష్ట్రాల సభ్యులతో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిపక్షం నుంచి ఒక్కరికీ అవకాశం ఇవ్వకపోతే ఎలాంటి పారదర్శకత ఉంటుందని ఆయన ప్రశ్నించారు. డీలిమిటేషన్ కమిషన్‌లో అన్ని పార్టీలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని అది జాతి నిర్మాణ ప్రక్రియ అని అన్నారు. డీలిమిటేషన్ ప్రతిపక్షాలను నాశనం చేసేందుకు పరికరం కాకూడదని మిథున్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళల సాధికారతకు వైఎస్సార్సీపీ కట్టుబడి ఉందని, మహిళా రిజర్వేషన్ల బిల్లును వైఎస్సార్సీపీ స్వాగతిస్తుందని ఆయన అన్నారు.

# తడలో గ్యాస్ దందా

**కార్మికుల రక్తం తాగుతున్న అక్రమ ఫిల్లింగ్ మాఫియా!**



తడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: ప్రపంచ ప్రఖ్యాత సంస్థలైన శ్రీసిటీ, అపాచీ, మాంబట్టు సెజ్, ఏపీఐఐసీ పారిశ్రామిక వాడల నీడన ఒక భారీ అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. వలస కార్మికుల ఆకలిని ఆసరాగా చేసుకుని, గ్యాస్ ఏజెన్సీల అండదండలతో ప్రైవేట్ వ్యక్తులు సాగిస్తున్న ఖిగ్యాస్ ఫిల్లింగ్ మాఫియా సాగిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ రీఫిల్లింగ్ చేయడం నేరం. కానీ, తడ పట్టణంలో పారిశ్రామిక వాడల సమీపంలో గల్లీ గల్లీకీ ప్రైవేట్ గ్యాస్ ఫిల్లింగ్ పాయింట్లు వెలిశాయి. గ్యాస్ సిలిండర్ దొరకని వలస కార్మికులు చేసేదేమీ లేక, నిబంధనలకు విరుద్ధంగా షాపులలో అమ్మే చిన్న గ్యాస్ సిలిండర్ లను నింపుకోవడానికి ఈ పాయింట్ల వద్ద క్యూ కడుతున్నారు. ఇక్కడ ఒక్క కేజీ గ్యాస్‌ను రూ. 300కు విక్రయిస్తున్నారు. అంటే ఒక 14.2 కేజీల సిలిండర్ విలువను వీరు రూ.4,200 కు పైగా వసూలు చేస్తున్నారు. రోజుకు వేల రూపాయలు, నెలకు లక్షల రూపాయల అక్రమ సంపాదనతో ఈ మాఫియా గర్జిస్తోంది. ఈ అక్రమ ఫిల్లింగ్ వ్యాపారులకు ఏజెన్సీల అండదండలు మెండుగా ఉండాయనటంలో ఎలాంటి దాపరికం లేదు. సామాన్య కార్మికుడు ఏజెన్సీకి వెళ్తే "స్టాక్ లేదు" అనే సమాధానం వస్తుంది కానీ, అక్రమంగా ఫిల్లింగ్ చేసే ప్రైవేట్ వ్యక్తుల వద్దకు మాత్రం నిత్యం వందల సంఖ్యలో సిలిండర్లు ఎలా చేరుతున్నాయి? అంతర్గత విచారణలో తేలిందే మిటంటే గ్యాస్ ఏజెన్సీల యజమానులు డెలివరీ బాయ్స్ కుమ్మక్కై డొమెస్టిక్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో ఈ ఫిల్లింగ్ సెంటర్లకు తరలిస్తున్నారు. సామాన్యుడికి దక్కాల్సిన రాయితీ గ్యాస్, ఇలా అక్రమార్కుల పాలు కావడంతో కృత్రిమ కొరత సృష్టించబడుతోంది. శ్రీసిటీ, అపాచీ ఫ్యాక్టరీల్లో పనిచేసే కార్మికులు నివసించే జనసాంద్రత కలిగిన ప్రాంతాల్లోనే ఈ అక్రమ ఫిల్లింగ్ జరుగుతోంది. ఎటువంటి రక్షణ చర్యలు లేకుండా, పాత పద్ధతుల్లో ఒక సిలిండర్ నుండి మరో బాటిల్‌కు గ్యాస్ ఎక్కించడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో జరిగిన చిన్న చిన్న ప్రమాదాలను కూడా ఈ మాఫియా తమ పలుకుబడితో నొక్కేస్తోందనే ఆరోపణలు ఉన్నాయి వేల కిలోమీటర్ల దూరం నుండి వచ్చిన రోజువారీ కూలీల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ఆదాయం అంతా ఆవిరి వచ్చే అరకొర జీతంలో నాలుగో వంతు గ్యాస్ కోసమే ఖర్చు చేయాల్సి వస్తోంది. అటు రేషన్ దొరకక ఇటు గ్యాస్ లేక పిల్లాపాపలతో ఉత్తరాది కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. బతకలేక మళ్ళీ స్వస్థలాలకు కార్మికులు తరలిపోతుండటం వల్ల పరిశ్రమల నిర్మాణ పనులపై కూడా ప్రభావం పడుతోంది. తడ పట్టణంలో ఇంత బహిరంగంగా అక్రమ గ్యాస్ విక్రయాలు జరుగుతున్నా, పౌరసరఫరా శాఖ అధికారులు కానీ, స్థానిక యంత్రాంగం కానీ పట్టించుకోకపోవడం వెనుక ఉన్న మర్మమేమిటి? పేపర్ స్టేట్‌మెంట్లకే పరిమితమైన 5 కేజీల సిలిండర్లను కార్మికులకు నేరుగా ఎందుకు అందించడం లేదు? పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న తడ ప్రాంతం, అక్రమార్కుల పాలిట కామధేనువుగా మారింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిఘా పెట్టి, అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు నిర్వహించాలి. గ్యాస్ ఏజెన్సీల లైసెన్సులను తనిఖీ చేసి, వలస కార్మికులకు న్యాయం చేయాలని కోరుచున్నారు.

## టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన నారా లోకేష్‌కు మంత్రి బిసి జనార్దన్ రెడ్డి అభినందనలు



విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన నారా లోకేష్‌కు మంత్రి బిసి జనార్దన్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఉండవల్లి లోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా మంత్రి బిసి జనార్దన్ రెడ్డి కలిసారు. టిడిపి నూతన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన లోకేష్‌కు శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేసి, శాలువాతో సత్కరించారు. లోకేష్‌కు మంత్రి ఆత్మీయ అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో అత్యంత ప్రతిష్టాత్మకమైన పొలిట్ బ్యూరోలో తనకు అవకాశం కల్పించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు.

# పవన్ ఖేరాకు ఎదురుదెబ్బ

## స్టే తొలగించేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** అసోం సిఎం హిమంత బిశ్వశర్మ సతీమణిపై విమర్శలు చేసినందుకు అసోంలో నమోదైన కేసుకు సంబం ధించి కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్‌ఖేరాకు సుప్రీంకోర్టులోనూ చుక్కెదు రయ్యింది. ఇదే కేసులో పవన్ ఖేరాకు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తా త్కా లిక ముందస్తు బెయిల్‌పై సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించడం తెలి సిందే. దీనిపై పవన్ ఖేరా తరపు న్యాయవాదులు శుక్రవారం ఉద యం సుప్రీం కోర్టులో వాదనలు వినిపించగా వీటిని ధర్మాసనం పట్టించుకోలేదు. అస్సాంలో ప్రస్తుతం న్యాయస్థానాలకు సెలవులు వున్నందున ము ందస్తు బెయిల్‌పై విధించిన స్టేను తొలగించాలని, ఆయన ఉగ్రవాది కాదని, ఈ విషయంలో దయ చూపాలని న్యాయవాదులు కోరినా సుప్రీం కోర్టు అంగీకరించలేదు. దీనిపై అస్సాం కోర్టులోనే విచారణ జరగాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఇదే సమయంలో ఖేరా అస్సాం కోర్టులో అత్యవ సర పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీం కోర్టు పేర్కొంది. ఖేరాకు సంబంధించిన పిటిషన్లను వేగంగా విచారించాలని అస్సాం కోర్టులను సుప్రీం ధ ర్మాసనం ఆదేశించింది. ఈ సందర్భంగా అస్సాం పోలీసుల తరపున సుప్రీం కోర్టులో న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ ఖేరా నేరం చేశాడని, తె లంగాణ హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందేందుకు తప్పుడు పత్రాలు ఇచ్చాడని తెలిపారు. వీటిపైనా అస్సాం కోర్టులోనే విచారణ సాగాలని సుప్రీం కోర్టు తెలిపింది.

## చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పూడి శ్రీహరి, గిరీశ్ కుమార్ రెడ్డిలకు రిమాండ్

విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబుపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పూడి శ్రీహరి, గిరీశ్ కుమార్ రెడ్డిలకు రిమాండ్ విధిస్తూ కోర్టు ఆదేశాలు ఇచ్చింది. వైసిపి సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ పూడి శ్రీహరి, జి.గిరీష్ కుమార్ రెడ్డిలు ముఖ్యమంత్రి చంద్రబాబుపై అభ్యంతరకర పోస్టులు పెట్టారనే ఆరోపణలపై కుప్పం పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. అయితే, గతంలో ఈ కేసును విచారించిన కుప్పం స్థానిక కోర్టు, వారికి రిమాండ్ విధించేందుకు నిరాకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కుప్పం కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పోలీసులు వెంటనే ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై అత్యవ సరంగా లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ఉన్నత న్యాయస్థానం దాని విచారణకు స్వీకరించింది. రిమాండ్ నిరాకరిస్తూ కుప్పం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలించేందుకు అనుమతినిస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి వంటి రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిపై వ్యక్తిత్వ హననానికి పాల్పడటం, సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టడంపై పోలీసులు గట్టి వాదనలు వినిపించారు. ఈ క్రమంలో పూడి శ్రీహరి, గిరీశ్ కుమార్ రెడ్డిలకు హైకోర్టు రిమాండ్‌కు ఆదేశించింది.

दिल्ली विश्वविद्यालय
ఢిల్లీ విశ్వవిద్యాలయం

ప్రకటన నం. R&P/320/2026 తేది: 17.03.2026

ఢిల్లీ విశ్వవిద్యాలయం, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ మరియు ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఫెకాల్టీ ఆఫ్ టెక్నాలజీ యొక్క విభాగంలో 7వ సెంట్రల్ పే కమిషన్ పే మేట్రిక్స్ ప్రకారం అకడమిక్ పే లెవెల్-14లో ప్రొఫెసర్ మరియు అకడమిక్ పే లెవెల్ 13Aలో అసోసియేట్ ప్రొఫెసర్ యొక్క ఉద్యోగాల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి నిర్దేశిత దరఖాస్తు ఫారంలో ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానింపబడుతున్నవి. దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ, ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ తేదీ నుండి రెండు వారాలు. మరిన్ని ఎక్కువ వివరాలకు దయచేసి యూనివర్శిటీ వెబ్‌సైట్ www.du.ac.in వీక్షించండి మరియు "Work with DU" హెడ్ క్రింద "Jobs and Opportunities" క్లిక్ చేయండి.

చేర్పు / సవరణ ఏవైనా యూనివర్సిటీ వెబ్‌సైట్‌పై మాత్రమే ఉంచబడును.

CBC 21231/12/0010/2627 రిజిస్ట్రార్

दिल्ली विश्वविद्यालय
ఢిల్లీ విశ్వవిద్యాలయం

ప్రకటన నం. R&P/317/2026 తేది: 17.03.2026

ఢిల్లీ విశ్వవిద్యాలయం, బోటనీ, కామర్స్, కంప్యూటర్ సైన్స్, ఎకానమిక్స్ ఇంగ్లీష్ మరియు సైకాలజీ విభాగాలలో 7వ సెంట్రల్ పే కమిషన్ పే మేట్రిక్స్ యొక్క అకడమిక్ పే లెవెల్-13Aలో అసోసియేట్ ప్రొఫెసర్ యొక్క ఉద్యోగ నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి నిర్దేశిత దరఖాస్తు ఫారంలో ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానింపబడుతున్నవి. దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ, ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ తేదీ నుండి రెండు వారాలు. మరిన్ని ఎక్కువ వివరాలకు దయచేసి యూనివర్శిటీ వెబ్‌సైట్ www.du.ac.in వీక్షించండి మరియు "Work with DU" హెడ్ క్రింద "Jobs and Opportunities" క్లిక్ చేయండి.

చేర్పు / సవరణ ఏవైనా యూనివర్సిటీ వెబ్‌సైట్‌పై మాత్రమే ఉంచబడును.

CBC 21231/12/0004/2627 రిజిస్ట్రార్

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.04/VMC/CDB/2026-27, Dt.17-04-2026
Roads, Drain, Culvert, Water supply, repairs, maintenance works, Swachha Survekshan Works, Summer action plan works, (Total 103 works)-Est. Amount Rs.1710.77 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

18-4pg4.qxd:18-4pg4.qxd 1/1/02 7:17 AM Page 1



వార్త

సర్వ వచనాలు విని ప్రయోజనం లేదు. వాటిని నిత్యకృత్యంలో ఎంతవరకు ఆచరణలోకి తెస్తున్నామనేదే ముఖ్యం.

న- వివేకానంద

# ఎంతెంత దూరం!

'ఎంతెంత దూరం .. క్రోసుడు క్రోసుడుదూరం' అన్న మాటలు వింటుంటే ఇదేదో కాల యాపన వ్యవహారంలా అనిపిస్తుంది. ఈ బాణీ నడిచిన దూరమెంతో తెలియకుండా మరో అడుగు ముందుకు వేయడం, వేయించడం కన్పిస్తుంది. కానీ ఎంత సేపటికీ గమ్యానికి చేరుకోలేం. అలాంటి మాయ మోహిత వ్యవహారమే పశ్చిమాసియా యుద్ధ తంత్రానికి ఆయువుపట్టులా ఉంది.ట్రంప్ మాటలు ప్రపంచానికి కొత్త కాకపోయినా కాళ్లలాక్కొచ్చి ఎలాగైనా ఈ యుద్ధా లను ఆపాలన్న తపన ఆయనలో కనపడడంతో కొంత లో కొంత మంచే జరుగుతుందని ఆశించాలి. కానీఎటూ తేల్చకపోవడమే విస్మయం. ఇజ్రాయెల్ దాడితో 'లెబ నాన్‌లోని నబాటియాలో పొగ దట్టంగా అలుముకొంది'. 'ఈ వార్తపక్కనే' 'లెబనాన్‌లో శాంతి వీచికలు వీస్తున్నా యని', పదిరోజుల కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటిం చడం మరెందుకోసమో అర్థం కావడం లేదు. ఇరాన్ అమెరికా ఇజ్రాయెల్‌ల యుద్ధానికి మధ్య కూడా ఇలాంటి గడువులే ఉన్నాయని అనేక సార్లు కాల్పులు విరమణ పరిష్కారం లభించిందని పలుమార్లు ప్రస్తావించుకున్న విషయం విదితమే. చర్చలు విజయవంతంగా సాగుతు న్నాయని పదేపదే వల్లె వేయడం మళ్లీ షరామామూలే. ఇరు ప్రాంతాల మధ్య కాల్పుల హోరు, దాడుల జోరు. విధ్వంసరచన అన్నీ ఆగకుండా జరిగిపోతున్నాయి. అమెరికాకు సామ్రాజాధికారం దాహం తీరకున్నా, ఇజ్రా యెల్‌కు ఇరాన్ మీద 'కసి' తీరేటట్లు లేకపోయినా, ఇరాన్ ప్రతిఘటన దాడులు ఓ కొలిక్కి రాకపోయినా పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేవి కావు. ఒకవేళ ఆగాలనుకున్నా అవి కోల్డ్‌స్టోరేజీలో ఉన్నట్లే అనుకోవాలి. ఇరాన్ అణుబాంబు తయారు చేయకూడదన్న షరతుపై అమెరికా పూర్తిగా పట్టుపడుతోంది. ఈ యుద్ధంలోకి ఎవరు ఎవరిని లాగినా జరిగిన నష్టం పూడ్చలేనిది. మాటలతో సరిపెట్టుకోలేనిది. అయితే చెప్పుకోదగింది ఏమిటంటే ఇంతకాలం ఇరాన్ అమెరికా ఇజ్రాయెల్‌ల మధ్య సాగుతున్న యుద్ధం ఏమాత్రం అమెరికన్లు ఇష్ట పడటం లేదు. ఖాళీగా కూర్చొన్న అమెరికన్ పాలనాధి పతిని రెచ్చగొట్టి ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహు ఇరాన్ మీద తన 'కసి'కి సమాధానమివ్వాలనుకోవడమే 'అతి'. తానెంతో మొనగాడ్నని ట్రంప్ భావించి ఇరాన్‌ను చిన్న చూపు చూడడం మరో తప్పిదం. ఇరాన్ ప్రతిఘటన ఇంతలా ఉంటుందని ఎవరూ ఊహించని పరిణామం అమెరికన్ల అహంకారాన్ని వదిల్చినట్లుంది. ఈ యుద్ధం మనకవసరమా?అనే ఆలోచనలోపడ్డారు ఇప్పుడు. అమె రికా పరిస్థితి శ్లేష్మంలో పడ్డ ఈగ మాదిరిగా విలవిల్లాడి పోతోంది. పైకి మాత్రం ట్రంప్ బీరాలుపలుకుతున్నారు. లోపల్లోపల ఎలా కుమిలిపోతున్నారో అమెరికా ఉపాధ్య క్షుడు జె.డి.వాన్స్‌కే ఎరుక. ఇజ్రాయెల్ దేశాధినేత నెత న్యాహుకు తాను ఎత్తిన కత్తిదించడానికి ఇష్టపడడంలేదు. కానీ ట్రంప్ మేకపోతు గాంభీర్యాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేలా చూడడమే నెతాన్యాహు లక్ష్యం. ఇప్పటికే ఇరాన్‌తో యుద్ధం కారణంగానే ప్రపంచంలో చమురు, ఆర్థిక సంక్షోభాలకు అమెరికాయేనని ప్రతి ఒక్క రికీ తెలిసిపోయింది. 'గల్ఫ్ మిధ్య, నాటో మిధ్య' అనే స్థాయికి ట్రంప్ చేరిపోయారు. గల్ఫ్ దేశాలు అమెరికా మీద ఆశపెట్టుకొని ఇరాన్ మీద పూర్తిస్థాయిలోగొడవకు దిగింది. ఇరాన్ వ్యూహాత్మక దాడులతో తీవ్రంగా నష్టపో యిందీ గల్ఫ్ దేశాలే. అమెరికా కాదు.మళ్లీ ఇప్పట్లో కోలు కోలేనంత ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ నిక్షేపాలు తరిగిపోతున్నాయి. అవి ఏదేశానికీ సక్రమంగా అందడం లేదు. రవాణా ఖర్చులుపెరిగిపోయాయి. వినియోగదారు లను వాటిని సక్రమంగా అందించే విషయంలో కూడా సరైన నిర్ణయాలను తీసుకోలేక భారత్ బోల్తా పడిందనే చెప్పాలి. ఎందుకంటే ఆహార తయారీకి వంట గ్యాస్‌అవ సరం. అది దొరకని పరిస్థితుల్లో ఇప్పటికీ ఎన్నో ఆహార తయారీ కేంద్రాలు వినియోగదారులకు అందుబాటులో లేవు. ఉన్నా వారి అవసరాలు తీరడంలేదు. ప్రతి విని మయ వస్తువు ఆకాశానికెగిరిపోయింది.ఆర్థికవ్యవస్థసమూ లంగా విచ్ఛిన్నమయ్యాక ఏ కూటములూ పరిస్థితిని అదుపు చేయలేకపోతున్నాయి. యుద్ధకాంక్ష అదుపులోకి రానిదే ఎవరూ ఏమీ చేయలేరు. తలపట్టుకుకూర్చోవడం తప్ప.అయితే ఇరాన్ యుద్ధం ఎంతకాలం సాగుతుందనే అంశంపై భారత్ వృద్ధి ఆధారపడి ఉంటుందని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు వ్యాఖ్యాని స్తున్నారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థికవ్యవస్థగా మారడం ఖాయమేనన్న అంచనా ఆయ నది.ఇంధన అవసరాలకోసం 80-90శాతందిగుమతిపైనే ఆధార పడడం ఒక లోటుగా వివరిస్తున్నారు.దీనిని ఎదు ర్కొనే సవాళ్ల పరిష్కారాలను కేంద్రప్రభుత్వం అన్వేషిం చాల్సిన అవసరముందని ఆయన సలహాఇచ్చారు. ఎన్ని మార్గాలున్నా వినియోగదారుల ప్రయోజనాల రక్షణ బాధ్యత ముఖ్యమని పేర్కొన్నారు.ట్రంప్ తీరులోఆందోళ నకర పరిస్థితులను గురించి ఆయన ఏకరువు పెట్టారు. ప్రపంచం యావత్తూ ఈవిషయంపై ఏకాభిప్రాయంలోనే ఉంది. ఇన్నాళ్లు ముడిచమురు చైనా,రష్యాల నుంచి దిగు మతి చేసుకోడాన్ని ప్రోత్సహించిన ట్రంప్ మళ్లీ ఆంక్షలు విధించారు. కాసేప ట్లో మళ్లీ ఆ ఆంక్షలను ఎత్తివేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. సంక్షోభాలు ఎన్ని ఎదురైనా, ఎన్ని విపత్తులనైనా సృష్టించి ఎకసక్కెం చేయడం ఆయనరీతి. మళ్లీ మళ్లీ చర్చలు విఫలమవడం ఏమోకానీ, తాజాగా ఇరాన్ ఓడ రేవుల్ని దిగ్బంధించనున్నట్లు ప్రకటించారు. యుద్ధ ఛాయలు కనపడుతున్న అన్ని ప్రాంతాల్లోనూ



నౌకకు అండగా నిలిచే నీళ్లే ఒక్కోసారి నౌకను తలకిందులు కూడా చేయగలవు.

తిరుక్కురళ్



బలహీనులు ప్రతిబంధకాన్ని అధిగమించలేరు. సాహసులు ప్రతిబంధకానికి ఎదురొడ్డి విజయం సాధిస్తారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్

## ప్రజావాక్కు

### రాష్ట్రాల మధ్య తేడాలొద్దు

డీలిమిటేషన్ వలన దక్షిణాది రాష్ట్రాలకుఅన్యాయం జరుగుతుంది. దీన్ని ఎదుర్కోక పోతే దక్షిణాదికి చాలా నష్టం కలుగుతుంది. జనాభా ప్రాతిపదికన ఎంపీల స్థానాలను పెంచితే , ఉత్తరాదిన మూడు నాలుగు రాష్ట్రాల ఎంపీలే మోడీకి సరిపోతుంది. దక్షణాది రాష్ట్రాలతో అవసరమే ఉండదు. ఉత్తరాది వాళ్ల కుటుంబనియంత్రణను పాటిం చనందున , ఆ రాష్ట్రాల జనాభా బాగా పెరిగిపోయారు. ఇప్పుడు జనాభా ప్రాతిపదికన ఎంపీల సీట్లు పెంచటం అంటూ జరిగితే దక్షి ణాదిన పార్లమెంటు సీట్లు ఉత్తరాదికంటే చాలాతగ్గుతాయి.ఉత్తరప్రదేశ్ ,బీహార్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాలలోఎంపీలసీట్లు పెరుగుతాయి. అప్పు డు ఆ నాలుగైదు రాష్ట్రాల ఎంపీల సంఖ్య ప్రధానిని ఎన్ను కునేందుకు సరిపోతాయి. దక్షి ణాది రాష్ట్రాలు కేంద్రానికి వందరూపాయలు టాక్స్ కడితే40మాత్రమే మనకు తిరిగి వస్తుంది. కానీ బీహార్ వాళ్ళు వంద టాక్స్ కడితే 1000 రూపాయలు ఇస్తుంది కేంద్రం. ఈ తేడా పోవాలి.

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ కలిగిన వ్యక్తి. విత్తనం వేసిన వెంటనే ఫలాలుఆశించకూడదు.వాటిఫలితాలు అనుభవించే రోజు ఆయన పేరు చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుంది. ఈ మధ్యలోఆదాయం పెట్టుబడుల రూపంలో వచ్చి ఉద్యోగ అవకాశాలు మెరుగుపడిఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలోకి దూసు కు వెళ్లడానికి ఒకఅవకాశం అవుతుంది.మంచి విద్యావం తులు నైపుణ్యం వ్యక్తులు దీనికిఅవసరం. ఇలాంటి విద్యా వంతులను నైపుణ్యమనివ్యక్తులను తయారు చేయడానికి పాఠశాల నుండి విశ్వవిద్యాలయంస్థాయివరకు విద్యార్థినీ విద్యార్థులకు అత్యంత అధునాతన టెక్నాలజికల్ విద్యతో పాటు విలువలు కూడా అవసరం.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### ఫీజులు నియంత్రించాలి

రోజురోజుకు ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల వసూళ్లు తారస్థాయికి చేరుతున్నాయి. ఎల్కేజీ, యూకేజీల పేరిట ప్రైవేట్ పాఠశాలల యజమానులుభారీగా ఫీజులు దండు కుంటున్నారు. అధిక ఫీజులు చెల్లించలేక తల్లిదండ్రులు ఇబ్బందులుపడుతున్నారు.అధికారులుఎక్కడికక్కడ ప్రత్యే క తనిఖీలు చేపడితేనే ఫీజులను నియంత్రించగలం.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### ఆకాశంలో సగం అవకాశం అప్పుడే ఇవ్వం

శాసన వ్యవస్థలో మహిళలకు మూడోవంతు సీట్లను కేటా యించే చట్టంపై చర్చలకు మూడురోజుల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలుమొదలయ్యాయి.మూడుదశాబ్దాలుగా పార్లమెంట్ గుమ్మంఎక్కిదిగి చివరకు 2024లో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ చట్టం ఖరారైంది. అయితే ఆ చట్టం ప్రకారం 2034 లోపు సీట్ల కేటాయింపులు జరపడం కష్టం కాబట్టి,దాన్ని సవరిస్తూ 2029 ఎన్నికల నుండే అమలుచేసేలా సవరణ చేసుకుందామని ప్రభుత్వం కోరింది. అయితే అలా కోరడంలో అధికారపక్షం తాలూకా రాజకీయముంది. ఆ కోరికను మన్నిం చకపోవడంలో ప్రతిపక్షం తాలూకా రాజకీయముంది. వెరసి ఒక గంభీరమైన,ప్రగతిశీల సామాజికఅంశంతేలిగ్గా త్వరితంగా అమల్లోకిరాలేక, రాజకీయజంజాటంలో చిక్కుకుంది. 2024 లో చట్టంచేసినప్పుడు అదివెంటనే అమలవుతుంది అనకుండా వచ్చే డీలిమిటేషన్ ప్రక్రియ తర్వాత అమల్లోకి వస్తుంది అని అఖిల పక్షాలూ ఒప్పుకున్నాయి.2026 వరకూ ఆ ప్రక్రియపై ఫ్రీజ్‌ఉంది కనుక 2027 జనాభా లెక్కల ననుసరించి నియోజక వర్గాల పునర్విభజన చేపడితే అది తేలేసరికి ఎన్నికల క్యాలెండర్ ప్రకారం 2034 తర్వాతే తెములుతుంది.

- డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### ఉచితాలకు పునాది తమిళనాడు

తమిళనాడు ఎన్నికలు ఉచిత హామీల పునాదిగా జరుగుతున్నాయా అనే అనుమానం రాకమానదు. ఈ ఉచితాల వల్ల ప్రయోజనం లేకపోగా ప్రజల నెత్తిన గుదిబండ కాబోతున్నాయి. ఇప్పటికే అప్పుల ఊబిలో కురుకొని పోతున్న రాష్ట్రాలు ఇంకా గుణపాఠం నేర్వకపోగ అధికారం కోసంఎన్ని అడ్డదారులు అయినా తొక్కుతామని అంటున్నాయి. ఎన్నికల హామీలు ప్రజల జీవితాలలో గుణాత్మక మార్పులు తీసుకొచ్చే విధంగా ఉండాలి. కానీ ఉచితాల మోజులో ప్రజాప్రతినిధులు ఒకరికి మించి మరొకరు హామీలు గుప్పిస్తున్నాయి.

- భారత అవినాష్, జనగామ

### క్రూరత్వాన్ని బయటపెడుతున్న రాష్ట్రాలు

మధ్యప్రాచ్యంలో ఇటీవల పెరిగిన ఉద్రిక్తతలు ప్రపంచ రాజకీయాల్లో కొత్తప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఇరాన్‌తో అణుఒప్పందం కుదిరే దశకు కొన్ని రోజుల ముందు ఈ దాడులుప్రారంభమయ్యాయన్న వార్తలు పరిస్థితిని మరిం త సంక్లిష్టం చేశాయి. ఆ దశలోనే యుద్ధ యంత్రాంగం సిద్ధమైందని ఉపగ్రహ చిత్రాలు సూచిస్తున్నట్లు అంతర్జాతీయ నివేదికలు పేర్కొన్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# అన్నదాతలకు 'అకాల' కష్టాలు

**ఎందుకోఏమోకానీ రైతు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి, పంతంబూని ప్రకృతి దెబ్బమీద దెబ్బ కొడుతున్నట్లుగాఉంది. లేకపోతే జనవరి, ఫిబ్రవరి నుండే వర్షాలు, ఈదురుగాలులు ప్రారంభం కావడమేమిటి? ఫిబ్రవరిలో పడిన వర్షాలు పూత దశలో ఉన్న పండ్ల తోటలకు అపార నష్టం కలిగించాయి. ఇప్పుడు, అప్పుడు అని కాదు. ఎప్పుడు పడితే అప్పుడు అకాల వర్షాలు రైతులపై విరుచుకుపడుతున్నాయి.**

మానవుడు ఎంత సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా, ఇతర రంగాల్లో మరెంత అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుండి బయటపడలేకపోతున్నాడు. లేకుంటే ఏమిటి తీవ్రమైన ఎండలతో అల్లాడుతూ గుక్కెడు నీటి కోసం ఎదురుచూస్తూ ఎండ వేడిమిని తట్టుకోలేక పదుల సంఖ్యలో ప్రజలు పరలోకానికి పయనం కడుతుంటే మరొకపక్క అకాల వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. పిడుగుల శబ్దాలకు గజగజ లాడుతున్నారు. దేశవ్యాప్తంగా యేటా వందలాది మంది ఈ పిడుగుల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఏప్రిల్ మూడోవారంలోనే ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు కొన్ని జిల్లాల్లో నలభైమూడు డిగ్రీలు దాటింది. నంద్యాలలో నిన్న గురువారం ఏకంగా నలభైఐదు డిగ్రీలు దాటినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. మే నెలలో పరిస్థితి ఎలా ఉంటుందోనని వాతావరణ శాస్త్రజ్ఞులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఉపద్రవాలు సంభవించినప్పుడు వ్యవసాయ రంగానికి అపార నష్టం జరుగుతుంది. ఎందుకోఏమోకానీ రైతు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి, పంతంబూని ప్రకృతి దెబ్బమీద దెబ్బ కొడుతున్నట్లుగా ఉంది. లేకపోతే జనవరి, ఫిబ్రవరి నుండే వర్షాలు, ఈదురుగాలులు ప్రారంభం కావడమేమిటి? ఫిబ్రవరిలో పడిన వర్షాలు పూత దశలోఉన్న పండ్ల తోటలకు అపార నష్టం కలిగించాయి. ఇప్పుడు, అప్పుడు అని కాదు. ఎప్పుడు పడితే అప్పుడు అకాల వర్షాలు రైతులపై విరుచుకుపడుతున్నాయి. కలియుగం అంటే ఇదే కాబోలు. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువును బట్టి కాలాలు, వాటికి అనుగుణంగాసాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధి విధానాలు రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న ప్రణాళికలు, పథకాలు, వీటికి తగినట్లుగానే తయారు చేస్తారు. రైతులు తమ అనుభవాలను బట్టి ఏయే పంటలు ఎప్పుడు వేయాలో ముందే ప్రణాళిక వేసుకుంటారు. ఈ ప్రణాళికలన్నీ ఆయా రుతువులను బట్టి రూపొందించుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుల జీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంది. ఇక సుడిగుండాలు, వాయుగుండాలు, తుఫాన్లు ఏర్పడడం కొత్త కాదు. వాటి వల్ల వర్షాలు కురవడం, జనజీవనాన్ని అతలాకుతలం చేయడం వంటివి రైతులకు కొత్తేమీ కాదు. కానీ ఇదంతా ఖరీఫ్ సీజన్‌లో జరుగుతుండటం సర్వసాధారణం. అలాగే రబీ సీజన్‌కు సంబంధించి కూడా వేసవి చివరిలో రోహిణికార్తె ముందో,వెనకో వనగండ్ల వానలు, గాలిదుమారాలు వచ్చి పంటలకు నష్టం జరగడం విన్నాం, కన్నాం. అందుకే పంటలు మే రెండువారానికి ఇంటికి చేర్చుకునే విధంగా రైతులు ప్రణాళికలు తయారు చేసుకుంటారు. ఇటు వ్యవసాయ శాఖ కానీ, అటు నీటి పారుదల శాఖ కానీ అందుకు అనుగుణంగానే కార్యాచరణ రూపొందిస్తాయి. కానీ ఇప్పుడు అకాల వర్షాలు ఎప్పుడు పడితే అప్పుడు దాడి చేస్తున్నాయి. ఇటీవల కురుస్తున్న ఈ అకాల వర్షాలతో ఒక్క తెలంగాణలోనే ముఖ్యంగా వరంగల్,

దామెర్ల సాయిబాబ

కరీంనగర్, నిజామాబాద్, తదితర జిల్లాల్లో ముప్పైఒక్కవేల ఎకరాల పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. మే నెల రెండు, మూడు వారాల వరకు వరికోతలు పూర్తికావు. తెలంగాణలోనే యాభైమూడు లక్షల ఎకరాలకుపైగా ఈసారి సాగు చేశారు. వరుణదేవుడు ఎప్పుడు, ఎక్కడ విరుచుకుపడతాడేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.వరి పరిస్థితి అలా వుంటే మొక్కజొన్న రైతుల పరిస్థితి మరో రకంగా ఉంది. దాదాపు కోతలు పూర్తయ్యాయి. తెలంగాణలో పదకొండు లక్షల ఎకరాలకు పైగా సాగు చేశారు. ఇరవైమూడు లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికార వర్గాలే అంచనా వేస్తున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం కేవలం తాము ప్రకటించిన మద్దతు

## ఒక్క మాట

ధరకు ఎనిమిది వేల క్వింటాళ్లు మాత్రమే కొనాలని ఆదేశించినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. రైతులు పండించిన మొక్కజొన్న పంటను అమ్ముకోడానికి పడుతున్నఇబ్బందులు అన్నీఇన్నీకావు. రోడ్లపైనే ఎండబోసుకొని కొనేవారి కోసం ఎదురుచూస్తున్నారు. రాత్రి,పగలు కాపలా ఉండాల్సి వస్తున్నది. ఆ బాధలు భరించలేక పదహారు నుంచి పద్దెనిమిది వందల వరకు తెగనమ్ముకొని వెళ్లిపోతున్నారు. ఇకపోతే మామిడి పంట యేడాది అంతా కష్టపడితే ఒకే ఒక పంట వస్తుంది. గత రెండేళ్లుగా మామిడికి ఆదినుంచి దెబ్బ మీద దెబ్బ తగులుతున్నది. మిరప పంటకు వచ్చిన తామర పురుగు, తేనెబంక, గత రెండేళ్లుగా మామిడిని ఒడిసిపడుతున్నది. పూత దశలోనే డెబ్భైశాతం పైగా పూత రాలిపోతున్నది. తేనెబంకకు ఎన్ని మందులు కొట్టినా వదలడంలేదు. దీంతో డెబ్భైశాతం పూత, పిందెలు రాలిపోతే ఆ తర్వాత వరుసగా పడుతున్న వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో పడిన వడగండ్లు మామిడి రైతులను కోలుకోకుండా చేస్తున్నాయి. హార్టికల్చర్ నిపుణుల అంచనా ప్రకారం మన దేశంలో ఎక్కడా లేని విధంగా పదిహేను వందల రకాలకు పైగా మామిడి తోటలు సాగు చేస్తున్నారు. ప్రపంచంలో మామిడి ఉత్పత్తిలో భారతదేశం అగ్రస్థానంలో ఉంది. మొత్తం ఉత్పత్తిలో యాభై శాతంపైగా భారత్‌లోనే పండుతున్నది. అందులోనూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నాయి. మొత్తం పండే పంటలో ఇరవై శాతంపైగా ఈ మూడు రాష్ట్రాల నుంచే దిగుబడులు వస్తున్నాయి. అందులోనూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మామిడికి ప్రత్యేక గుర్తింపు ఉంది. మొన్న కరోనా ప్రభావంతో లాక్‌డౌన్ ప్రకటించడంతో మామిడి పంటలను అమ్ముకోలేక రోడ్లపై పారబోయాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ తర్వాత రెట్టింపు ఉత్సాహం తో పెట్టుబడి పెట్టిసాగు చేస్తే ఒక పక్క చీడపీడలు, మరొక పక్క అకాల వర్షాలు, వడగండ్లు కోలుకోకుండా చేశాయి. మామిడి రైతులకు బీమా సౌకర్యంకూడా అంతంత మాత్రం గానే ఉంది. ఇప్పటికే కొందరు మామిడి రైతులు తమ తోటలను నరికివేస్తున్నారు. ఇలాగే పరిస్థితి కొనసాగితే మామిడికి తిలోదకాలు ఇవ్వాల్సి న పరిస్థితులు ఇంకెంతో దూరంలో లేవని చెప్పొచ్చు. కోట్లాది మంది రైతు కుటుం బాలు జీవనోపాధికి సంబంధించిన సమాచారం అందివ్వడం లో వాతావరణ పరిశీలన కేంద్రాలు బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదేమోననిపిస్తున్నది. రైతులను తప్పుతోవ పట్టించడానికి తప్పుడు సమాచారం అందిస్తున్నారని చెప్పడం లేదు కానీ, కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా రైతులకు సరైన సమాచారం సకాలంలో ఇవ్వడంలో విఫల మవుతున్నారనే మాట రుజువు అయింది. అందుకే వాతావరణ శాఖ అంచనాల మీద రానురాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఎంతో అనుభవజ్ఞులైన నిపుణులు, మరెంతో సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ సరైన సమాచా రం ఇవ్వలేకపోతున్నారనేది సామాన్యులను వేధిస్తున్న ప్రశ్న. భారత వాతావరణ పరిశోధనకు సుదీర్ఘ చరిత్ర ఉంది. కోల్‌కత్తా నగరాన్ని వరదలు ముంచెత్తి తీవ్ర నష్టం కలిగించడంతో వీటి నివారణకు ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌లు, వరదలు, రుతుపవనాలు వంటి సమాచారం ముందుగా సేకరించి అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను హెచ్చరించడానికి 1875లో కోల్‌కత్తా కేంద్రంగా వాతావరణ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అది అంచలంచెలుగా పెరిగి దేశవ్యాప్తంగా శాఖోపశాఖలుగా విస్తరించింది. అందుకోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. పెరుగుతున్న అవసరాలు, మారిన పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను సమకూర్చడంలో పాలకులు శ్రద్ధ చూపడం లేదనే శాస్త్రజ్ఞుల ఆవేదన పాలకులు పట్టించుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయని ఎంతో కాలంగా విమర్శలున్నాయి. కొన్ని దేశాల్లో వాతావరణానికి సంబంధించి ఎంతో కచ్చితమైన సమాచారం వాస్తవానికి దగ్గరగా ఉంటున్నది. అక్కడ వారు వాడుతున్న సాంకేతిక పరిజ్ఞానం కారణమని చెబుతున్నారు. సముద్రాల్లో వచ్చే మార్పును ఎంతో ముందుగా పసిగట్టి వివరాలు అందిస్తున్నారు. ఇలాంటివి ఎన్నో అభివృద్ధి చెందిన పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని పెంచుకుంటూ ఆయా దేశాలు పురోగమిస్తుంటే మనదేశం కాలంచెల్లిన పరిజ్ఞానంతో కాలం గడపడం ఏమాత్రం సమం జసం కాదు. ఇటు శాస్త్రం కానీ, అటు సాంకేతిక పరిజ్ఞానం కానీ అందుకోలేని విధంగా ప్రకృతి తన గమనాన్ని మార్చు కుంటున్నది. పర్యావరణానికి మానవుడు చేస్తున్న చేటు కారణంగా ఈ పరిస్థితులు వస్తున్నాయనే వాదనను తోసి పుచ్చలేం. ఏదిఏమైనా వ్యవసాయానికి మూలాధారమైన వాతావరణ పరిశోధన, పరిశీలనపై పాలకులు దృష్టిపెట్టాలి. వర్ష గమనాన్ని కచ్చితంగా అంచనా వేయగలిగే సాంకేతిక

# డిజిటల్ సంకెళ్లతో మొద్దుబారుతున్న మెదళ్లు

డిజిటల్ యుగం మన జీవితాన్ని వేగవంతం చేసింది. సమాచారాన్ని క్షణాల్లో అందించే స్మార్ట్‌ఫోన్లు, టాబ్లెట్‌లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు మన రోజువారీ జీవనశైలిలో అంతర్భాగమయ్యాయి. అయితే ఈ సౌకర్యాల వెనుక ఒక నిశ్శబ్ద ప్రమాదం దాగి ఉంది. అదే 'డిజిటల్ సంకెళ్లు'. ముఖ్యంగా పిల్లలు యువతలో ఈ ప్రభావం మరింత తీవ్రంగా కనిపిస్తోంది. ఈ సంకెళ్లు మెదడును క్రమంగా మొద్దుబార్చుతున్నాయనే ఆందోళనపెరుగుతోంది. మొదటగా, ఫోకస్ సామర్థ్యంపై ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. గతంలో పిల్లలు ఒక పనిపై ఎక్కువసేపు దృష్టి పెట్టగలిగేవారు. కానీ ఇప్పుడు వీడియోలు, గేమ్స్, సోషల్ మీడియా వల్ల మెదడు వేగంగా మారే సమాచారం కోసం అలవాటు పడుతోంది. ఫలితంగా, చదువులో కేంద్రీకరణ తగ్గిపోతుంది. ఒకే విషయంపై ఆలోచించడం కష్టంగా మారుతుంది. ఇది దీర్ఘకాలంలో విద్యా నాణ్యతను ప్రభావితం చేస్తుంది.అలాగే మెమరీ ఆలోచనా శక్తిపై ప్రభావం. చిన్న విషయాల కోసం కూడా గూగుల్ లేదా యాప్‌లపై

ఎల్లబోయిన వెంకటేశ్వర్లు

ఆధారపడటం వల్ల మెదడు స్వయంగా ఆలోచించే అలవాటు కోల్పోతుంది. సమస్యలను విశ్లేషించి పరిష్కారం కనుగొనే నైపుణ్యం తగ్గిపోతుంది. దీనివల్ల సృజనాత్మకత క్షీణిస్తుంది. మెదడు పని తీరులో నెమ్మదితనం ఏర్పడి, 'మొద్దుబారిన స్థితి'కి చేరుతుంది. అలాగే రాత్రిళ్లు ఎక్కువ సేపు ఫోన్లు వాడటం,గేమ్స్ ఆడటం, వీడియోలుచూడటం వల్ల నిద్రపట్టే సమయం ఆలస్యమవుతుంది. స్క్రీన్‌లనుంచి వచ్చే నీలికాంతి మెదడును విశ్రాంతి స్థితికి తీసుకురావ డాన్ని అడ్డుకుంటుంది. నిద్రలేమి కారణంగా మెదడు పునరుత్పత్తి ప్రక్రియ దెబ్బతింటుంది. ఇది మరుసటి రోజు పనితీరును కూడా ప్రభావితం చేస్తుంది. డిజిటల్ ప్రపం చంలో ఎక్కువ సమయం గడిపే పిల్లలు, యువత వాస్తవ జీవిత సంబంధాలను తగ్గిస్తున్నారు. ఫేస్‌టుఫేస్ కమ్యూ నికేషన్ లోపించడం వల్ల భావ వ్యక్తీకరణలో సమస్యలు వస్తాయి. చిన్న విష యాలకే ఒత్తిడి, ఆందోళన పెరుగు తుంది. సోషల్ మీడియాలో పోలికలు కారణంగాఆత్మవిశ్వా సం తగ్గుతుంది. ఇదే సమయంలో, డిజిటల్ వినియోగం పూర్తిగా చెడుగా చెప్పలేం. సరైన నియంత్రణలో ఉంటేఇది విజ్ఞానం,నైపుణ్యాల అభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఆన్‌లైన్ కోర్సులు, విద్యా వీడియోలు, సృజనాత్మక యాప్‌లు మెదడును ఉత్తేజితం చేయగలవు. అవసరానికి మించి ఉపయోగించడంవల్లే ఈ డిజిటల్ సంకెళ్లు మెదడును బంధిస్తున్నాయి. ఈపరిస్థితిని మార్చడానికి కొన్ని కీలకచర్యలు అవసరం. తల్లి దండ్రులు పిల్లల స్క్రీన్ టైమ్‌పై పర్యవేక్షణ చేయాలి. రోజువారీ వినియోగానికి పరిమితులువిధించాలి. చదువు, ఆటలు, శారీరక వ్యాయామం,కుటుంబ సమయానికి ప్రాధాన్యం ఇవ్వాలి. పాఠశాలలు కూడా డిజిటల్ అవగాహనపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. ముఖ్యంగా పిల్లలకు డిజి టల్ వినియోగంలో సమతౌల్యం అవసరమని నేర్పించాలి. డిజిటల్ పరికరాలు మన అభివృద్ధికి సాధనాలు మాత్రమే, కానీ అవి మన మెదడును

# దక్షిణాదిన రగులుతున్న రాజకీయ చిచ్చు

ఒక దేశం లేదా రాష్ట్రంలో జనాభా మార్పులకు అనుగుణంగా ప్రాదేశిక నియోజకవర్గాల సరిహద్దులను నిర్ణయించే ప్రక్రియను 'డీలిమిటేషన్' అంటారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 ప్రకారం, ప్రతి పది ఏళ్లకోసారి జరిగే జనగణన తర్వాత కేంద్ర ప్రభుత్వం 'డీలిమిటేషన్ కమిషన్'ను ఏర్పాటు చేస్తుంది. భారతదేశంలో ఇప్పటివరకు 1952లో, 1963లో,1973 లో,2002 లో మొత్తం 4 సార్లు డీలిమిటేషన్ కమిషన్లు ఏర్పాటయ్యాయి. 1976 నుండి జనాభా నియంత్రణ చర్యల కారణంగా నియోజకవర్గాల సంఖ్యపై పరిమితి విధించారు. తదుపరి పునర్విభజన 2026 తర్వాత జరిగే అవకాశం ఉంది. దక్షిణాది రాష్ట్రాలు గత ఐదు దశాబ్దాలుగా జనాభా నియంత్రణలో అద్భుతమైన పురోగతిని సాధించాయి. 1971లో దేశ జనా భాలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 24.7ఉండగా, 2011 నాటికి అది 21 శాతంకు తగ్గింది. దీనికి విరుద్ధం గా, ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ జనాభా వాటా 39.4 నుండి 42.4శాతానికి పెరిగింది. ఈ వ్యత్యాసం కారణంగానే, నియోజకవర్గాల పునర్విభజన జరిగితే జనాభా నియంత్రించిన తమకు రాజ కీయ ప్రాతినిధ్యం తగ్గిపోతుందనే ఆందోళన ఈ రాష్ట్రాల్లో వ్యక్తమవుతోంది. 2011/2027 జనాభా అంచనాల ప్రకారం సీట్ల సంఖ్యను పెంచితే ఉత్తరాది రాష్ట్రాల వాటా పెరిగిదక్షి ణాది రాష్ట్రాల వాటా తగ్గే అవకాశం ఉంది. ఉత్తరప్రదేశ్ లో 80నుండి 143 సీట్లకు, బీహార్‌లో 40 నుండి 79 సీట్లకు, తమిళనాడులో 39 నుండి 49 సీట్లకు,తెలంగాణ లో 17నుండి 26 సీట్లకు. ఆంధ్రప్రదేశ్‌లో 25 నుండి 38 సీట్లకు పెరిగే అవకాశం ఉంది. ఇక్కడ దక్షిణాది రాష్ట్రాలలో కూడా సీట్లు పెరిగినట్లు కనిపించిన పెరుగుదల రేటు మాత్రం తక్కువగా ఉంటుంది. దక్షిణాది వాటా ప్రస్తుతం పార్లమెంటులో సుమారు 24శాతంఉండగా, పునర్విభజన తర్వాత అది 18-20శాతానికి తగ్గిపోవచ్చు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో దక్షి ణాది రాష్ట్రాల నిర్ణయాత్మక శక్తి తగ్గిపోతుంది. ఉత్తరాదిలోని కేవలం రెండు, మూడు పెద్ద రాష్ట్రాలు కలిస్తేనే కేంద్రంలో అధికారాన్ని నిర్ణయించే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది సమాఖ్య స్ఫూర్తికి విఘాతమని

జుర్రు నారాయణ యాదవ్

దక్షిణాది రాష్ట్రాలు వాదిస్తున్నాయి. డీలిమిటేషన్ ప్రక్రియ రాజకీయ ప్రాతినిధ్యాన్ని మాత్రమే కాకుండా, నిధుల కేటా యింపును కూడా ప్రభావితం చేస్తుంది.భారత ఆర్థికసంఘం నిధులను పంచేటప్పుడు జనాభాను ప్రధాన ప్రాతిపదికగా తీసుకుంటుంది. దీనివల్ల జనాభా తక్కువగా ఉన్న దక్షి ణాది రాష్ట్రాలకు వచ్చే కేంద్రం వాటా తగ్గుతుంది.గణాంకాల ప్రకా రం, దక్షి ణాది రాష్ట్రాలు కేంద్రానికి చెల్లిస్తున్న ప్రతి రూపా యి పన్నులో తిరిగి పొందుతున్నది చాలాతక్కువ. కర్ణాటక చెల్లించిన



ప్రతి రూ.100కి తిరిగి వచ్చేది సుమారు రూ.15 మాత్రమే. తమిళనాడుకు తిరిగి వచ్చేది సుమారు రూ.29. తెలంగాణకు రూ.43,ఆంధ్రప్రదేశ్‌కు రూ.47,కేరళకు రూ. 63 మాత్రమే. ఉత్తరప్రదేశ్ చెల్లించిన ప్రతి రూ.100 కి సుమారు రూ.273 తిరిగి పొందుతోంది. బీహార్ సుమారు రూ.706 తిరిగి పొందుతోంది.జనాభా ప్రాతిపదికన సీట్లు పెరిగితే, ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయ బలం పెరిగి, భవిష్యత్తులో ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు కూడా వారి వైపునకే ఉంటుందని దక్షి ణాది రాష్ట్రాల భయం. అభివృద్ధి చెందిన రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి,జనాభా పెంచిన రాష్ట్రాలకు ఎక్కువ నిధులు ఇవ్వడం సమర్థతను సాధించిన రాష్ట్రాలను శిక్షించడమే అని దక్షిణాది రాష్ట్రాలు వాది స్తున్నాయి. భారతదేశం విభిన్న భాషలు, సంస్కృతులు కలిగిన రాష్ట్రాల సమాఖ్య. కేవలం జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజిస్తే, జనాభా అధికంగా ఉన్న రాష్ట్రాలకే పార్లమెంటులో మెజారిటీ లభిస్తుంది. దీనివల్ల 'బహుళత్వ ప్రజాస్వామ్యం కాస్తా సంఖ్యాబల ప్రజాస్వా మ్యం'గా మారిపోయే ప్రమాదం ఉంది. దక్షి ణాది రాష్ట్రాలు జాతీయ లక్ష్యాలను (జనాభా నియంత్రణ, విద్య, ఆరోగ్యం) సమర్థవంతంగా అమలు చేసినప్పటికీ, రాజకీయంగా వాటి ప్రాధాన్యత తగ్గడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. ఒకే ప్రాం తం లేదా కొన్ని రాష్ట్రాలే కేంద్ర నిర్ణయాలను శాసించే పరి స్థితి ఏర్పడితే, తక్కువ జనాభా కలిగిన రాష్ట్రాల గొంతు పార్లమెంటులో వినిపించదు. ఇది రాష్ట్రాల మధ్య అసమాన తలను పెంచి, దేశ సమగ్రతకు సవాలుగా మారుతుంది. అందుకే జనాభాతో సంబంధం లేకుండా అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం ఉండాలని దక్షి ణాది రాష్ట్రాలు కోరుతు న్నాయి. సీట్ల సంఖ్యను పెంచడం కేవలం జనాభా ప్రాతి పదికన కాకుండా, అన్ని రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న సీట్లను ఒకే శాతంలో (ఉదాహరణకు 50లేదా 100 ) పెంచడం. దీనివల్ల లోక్‌సభలో సభ్యుల సంఖ్య పెరుగుతుంది, కానీ రాష్ట్రాల మధ్య ఉన్న ప్రస్తుత రాజకీయ బలాబలాలు మారవు. అమెరికాలోని 'సెనెట్' మాదిరిగా, జనాభాతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రానికి సమాన సంఖ్యలో రాజ్యసభ సీట్లు కేటాయించడం. చిన్న రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడటానికి రాజ్యసభకు మరిన్ని చట్టపరమైన అధికారాలు ఇవ్వడం ద్వారా సమాఖ్య వ్యవస్థను బలోపేతంచేయవచ్చు. నియోజకవర్గాల కేటాయింపులో కేవలం 2011/2027 జనాభాను మాత్రమే కాకుండా, రాష్ట్రాలు సాధించిన సామాజిక అభివృద్ధిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని దక్షి ణాది రాష్ట్రాలు కోరుతున్నాయి. జనాభాను తగ్గించిన రాష్ట్రా లకు బోనస్ సీట్లు ఇవ్వడం,దేశ జీడీపీలో వాటా,పన్నుల చెల్లింపును ప్రాతిపదికగా తీసుకోవడం అక్షరాస్యత,ఆరోగ్యం లాంటి మానవాభివృద్ధి సూచీలో మెరుగ్గా ఉన్న రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వడం. డీలిమిటేషన్ ప్రక్రియ కేవలం గణాం కాల మార్పు మాత్రమేకాదు, అది భారత సమాఖ్య వ్యవస్థ లో రాష్ట్రాల మధ్య ఉన్న సమతుల్యతకు సంబంధించిన అంశం. జాతీయ లక్ష్యాలైన జనాభా నియంత్రణ, విద్య, ఆరోగ్యంతో పాటు సామాజికాభివృద్ధిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచినందుకు దక్షి ణాది రాష్ట్రాలకు రాజకీయప్రాముఖ్యత తగ్గడం ఖచ్చితంగా సమర్థవంతంగా పనిచేసిన రాష్ట్రాలను శిక్షించినట్లుగానే భావించాలి.అభివృద్ధిచెందిన రాష్ట్రాలగొంతు పార్లమెంటులో

18-4Pg5.qxd:18-4Pg5.qxd 1/1/02 5:53 AM Page 1



# చాణక్యుడే బతికుంటే అమిత్‌జీని చూసి కంగుతినేవాడు..

## ప్రియాంక వ్యాఖ్యలకు లోక్‌సభలో నవ్వుల జల్లు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** ప్రియాంకా గాంధీ నవ్వించారు. లోక్‌సభలో చాలా స్మార్ట్‌గా ఆమె మాట్లాడారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై ఆమె లోక్‌సభలో గురువారం ప్రసంగించారు. ఆ సమయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై ఆమె జోకులు వేసారు. బిల్లులు రూపొందించిన విధానం గురించి ప్రస్తావిస్తూ అమిత్ షాపై ప్రియాంకా గాంధీ కామెంట్ చేశారు. హోంమంత్రి నవ్వుతున్నారని, ఆయనే మొత్తం ప్లాన్ చేశారని, ఒకవేళ చాణక్యుడే బ్రతికి ఉంటే, మీ రాజనీతికి ఆయన కూడా ఖంగుతినేవాడని ఆమె అన్నారు. చాలా సింపుల్‌గా ప్రియాంకా వ్యాఖ్యలు చేయడంతో అమిత్ షా నిజంగానే నవ్వేశారు.ఆ వ్యాఖ్యలపై ఆయన ఎటువంటి అభ్యంతరాన్ని వ్యక్తం చేయలేదు. మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చిన వైనాన్ని ప్రస్తావిస్తూ ప్రియాంకా ఆ వ్యాఖ్యలు చేశారు. అంతా ప్లాన్ చేసి ఇప్పుడు నవ్వుతున్నారని, అంటే ఆయన తనతో ఏకీభవిస్తున్నారని కాంగ్రెస్ నేత పేర్కొన్నారు. చాణక్యుడు అనడంతో అమిత్ షా నవ్వుతూ కనిపించారు. ప్రస్తుతం ఉన్న 543 సీట్లపై ఎందుకు మహిళా రిజర్వేషన్ ఇవ్వడం లేదని ఆమె అడిగారు.



# దేశంకోసం మోడీ కృషి భేష్

## - అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కితాబు - అణునిల్వల అప్పగింతకు ఇరాన్ అంగీకారం - ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కూ ట్రంప్ ప్రశంసలు

**వాషింగ్టన్, ఏప్రిల్ 17:** అంతర్జాతీయ వేదికపై భారత్ ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతోందనడానికి అగ్రరాజ్యం అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. భారత ప్రధాని నరేంద్ర మోడీ తనకు అత్యంత ఆప్తమిత్రుడని, ఆయన దేశం కోసం అద్భుతంగా పనిచేస్తున్నారని ట్రంప్ కొనియాడారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ, "నేను ఆయనతో చాలా బాగా మాట్లాడాను. ఆయన భారత్ నుంచి నా స్నేహితుడు, చాలా గొప్పగా పనిచేస్తున్నారు" అని పేర్కొన్నారు. 40 నిమిషాల సుదీర్ఘ ఫోన్ సంభాషణలో పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హార్ముజ్ జలసంధి పునరుద్ధరణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చాయని చెప్పుకొచ్చారు. అణు కార్యక్రమానికి కీలకమైన శుద్ధి చేసిన యురేనియం నిల్వలను అప్పగించేందుకు ఇరాన్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదరడానికి చాలా మంచి అవకాశాలు ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. కొనసాగుతున్న చర్చల్లో ఇదొక కీలక ముందడుగు అని ట్రంప్ అభివర్ణించారు. "వారు శుద్ధి చేసిన యురేనియంను మాకు తిరిగి ఇవ్వడానికి అంగీకరించారు" అని ఆయన తెలిపారు. ఈ వారాంతంలోనే తదుపరి చర్చలు జరగవచ్చని, ప్రస్తుత కాల్పుల విరమణను పొడిగించాల్సిన అవసరం కూడా రాకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. "నాలుగు వారాల బాంబు దాడులు, శక్తిమంతమైన దిగ్బంధనం వల్లే ఇరాన్ ఇప్పుడు మెత్తబడింది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ చర్చల్లో మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్‌లను ట్రంప్ ప్రశంసించారు. ఒప్పందం ఇస్లామాబాద్‌లో జరిగితే తాను కూడా హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇదే సమయంలో ఇరాన్ విషయంలో పోప్ లియో శ్రీజు వైఖరిపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇరాన్ చేతిలో అణ్వాయుధం ఉండకూడదని పోప్ అర్థం చేసుకోవాలి. ఆయన ఏమైనా చెప్పవచ్చు, కానీ నేను దానితో ఏకీభవించను" అని ట్రంప్ అన్నారు. వచ్చే వారంతో కాల్పుల విరమణ గడువు ముగియనుండగా, ఒకవేళ ఒప్పందం కుదరకపోతే మళ్లీ దాడులు తప్పవని ఆయన హెచ్చరించారు.

**ఢిల్లీ ఎల్‌జిపై ట్రంప్ ప్రశంసలు:** ఇదే క్రమంలో ఢిల్లీ నూతన లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జీత్ సింగ్ సంధుపై కూడా ట్రంప్ ప్రశంసలు కురిపించారు. అమెరికాలో భారత రాయబారిగా సంధు అందించిన సేవలు ఇరుదేశాల బంధాన్ని బలోపేతం చేశాయని, ఆయన నేతృత్వంలో ఢిల్లీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో డొనాల్డ్ ట్రంప్ పోస్ట్ చేశారు.

# ఇరాన్‌పై సైనిక చర్యలకు మేం సిద్ధమే

## సత్వరమే నిర్ణయానికి రావాలి లేకుంటే దిగ్బంధమే..

### అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్

**వాషింగ్టన్, ఏప్రిల్ 17:** అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరాయి. ఇరాన్‌పై కఠినమైన నావికాదళ దిగ్బంధనాన్ని అమలు చేస్తున్నామని, తెలివిగా నిర్ణయం తీసుకోవాలని అమెరికా తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. అవసరమైతే సైనిక చర్యను మరింత తీవ్రతరం చేయడానికి తమ బలగాలు లాక్ అండ్ లోడ్‌తో సిద్ధంగా ఉన్నాయని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్పష్టం చేశారు. పెంటగాన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయనతో పాటు జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్, ఎయిర్ ఫోర్స్ జనరల్ డాన్ కెయిన్, యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) కమాండర్ అడ్మిరల్ బ్రాడ్లీ కూపర్ కూడా పాల్గొన్నారు. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీగా పిలుస్తున్న సైనిక చర్య తర్వాత ఇరు దేశాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే అమెరికా ఈ హెచ్చరికలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరాన్ ఓడరేవులు, తీరప్రాంతంపై దిగ్బంధనం ఇప్పటికే అమల్లో ఉందని, దీన్ని నిరవధికంగా కొనసాగించగలమని హెగ్సెత్ తెలిపారు. మీ ఇంధనం కదలడం లేదు, ఇకపై కదలదు కూడా. ఇది మర్యాదపూర్వకంగా జరిగే విధానమని ఆయన అన్నారు. ఏ దేశానికి చెందిన నౌక అయినా ఇరాన్ ఓడరేవుల నుంచి రాకపోకలు సాగించకుండా ఈ దిగ్బంధనం వర్తిస్తుందని, ఇప్పటికే 13 నౌకలను వెనక్కి పంపినట్లు అధికారులు వెల్లడించారు. దౌత్యపరమైన పరిష్కారాన్నే తాము కోరుకుంటున్నామని, చర్చలు విఫలమైతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెగ్సెత్ హెచ్చరించారు. మేం మంచి మార్గాన్నే ఇష్టపడతాం కానీ మీరు చెడు మార్గాన్ని ఎంచుకుంటే, మీ ఇంధన పరిశ్రమతో పాటు కీలకమైన మౌలిక సదుపాయాలే మా లక్ష్యం. మా అధ్యక్షుడి ఆదేశాలతో, ఒక్క బటన్ నొక్కితే చాలు మేము దాడికి సిద్ధమని స్పష్టం చేశారు. కాల్పుల విరమణ అమల్లో ఉన్నప్పటికీ, తమ సైన్యం పూర్తి సంసిద్ధతతో ఉందని, క్షణాల్లో భారీ సైనిక చర్యలను పునఃప్రారంభించగలమని జనరల్ కెయిన్ అన్నారు. ఈ విరామ సమయాన్ని ఆయుధాలు సమకూర్చుకోవడానికి, వ్యూహాలను సర్దుబాటు చేసుకోవడానికి వినియోగించుకుంటున్నామని అడ్మిరల్ కూపర్ తెలిపారు. బహ్రెయిన్, సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ వంటి ప్రాంతీయ భాగస్వాములు తమకు అసాధారణ సహచరులుగా అండగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇటీవలి ఆపరేషన్లలో ఇరాన్ కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వారి కమ్యూనికేషన్ వ్యవస్థ మునుపెన్నడూ లేనంత బలహీనంగా మారిందని హెగ్సెత్ పేర్కొన్నారు. మరోవైపు, గల్ఫ్ దేశాల నుంచి ఇంధన సరఫరాలపై ఆధారపడిన భారత్, ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హార్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు పెరగడం ఆందోళన కలిగించే అంశం. సంక్లిష్టమైన జలాల్లో దిగ్బంధనాన్ని అమలు చేయడం సూపర్‌మార్కెట్ పార్కింగ్ లాట్‌లో స్పోర్ట్స్ కార్ నడపడం.



## రాజ్యసభ డిప్యూటీగా హరివంశ్ హ్యాట్రిక్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** హరివంశ్ హ్యాట్రిక్ కొట్టారు. మూడోసారి ఆయన రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. సభాపక్ష నేత జేపీ నడ్డా తీర్మానం పాస్ చేయగా హరివంశ్ ఎన్నిక ప్రక్రియ లాంఛనంగా పూర్తి అయ్యింది. మోజువాణీ ఓటు ద్వారా డిప్యూటీ ఛైర్మెన్ నియామకం జరిగింది. హరివంశ్‌ను ఎన్నుకునేందుకు అయిదు తీర్మానాలను పాస్ చేశారు. ఈనెల9వ తేదీన రాజ్యసభ సభ్యుడిగా హరివంశ్ రెండో టర్మ్ ముగిసింది.దీంతో డిప్యూటీ ఛైర్మెన్ పోస్టు ఖాళీ ఏర్పడింది. రాజ్యసభ్య వ్యవహారాల ప్రకారం రూల్ 7 కింద ఛైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ డిప్యూటీ ఛైర్మెన్ కోసం ఎన్నిక నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యసభకు హరివంశ్‌ను నామినేట్ చేశారు. మూడోసారి డిప్యూటీ ఛైర్మెన్‌గా గెలిచిన హరివంశ్‌కు ప్రధాని మోదీ, విపక్షనేత ఖర్గేలు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ చరిత్రలో ఓ నామినేటెడ్ సభ్యుడు డిప్యూటీ ఛైర్మెన్‌గా ఎన్నిక కావడం ఇదే తొలిసారి. గతంలో హరివంశ్ జర్నలిస్టుగా చేశారు.

# డీలిమిటేషన్‌పై రాష్ట్రాల సిఎంలను సంప్రదించని కేంద్రం

## లోక్‌సభలో డిఎంకె ఎంపి కనిమొళి ధ్వజం



**న్యూఢిల్లీ:** లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లును డీఎంకే వ్యతిరేకించింది. ఇవాళ ఆ పార్టీ ఎంపీ కనిమొళి మాట్లాడారు. ఒకవేళ డీలిమిటేషన్ బిల్లు సరైన దశలోనే ఉండి ఉంటే, అప్పుడు ఆ బిల్లును ఎందుకు తమిళనాడు అసెంబ్లీలో ఎందుకు ప్రవేశపెట్టడం లేదని ఆమె ప్రశ్నించారు. డీలిమిటేషన్ అంశంపై ఏ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రితోనూ కేంద్రం సంప్రదించలేదని ఆమె ఆరోపించారు. 2021లో జనాభా లెక్కలను ప్రభుత్వం వాయిదా వేసిందని, ఇప్పుడు వాటి స్థానంలో పాత జనాభా లెక్కలను తీసుకుంటున్నారని, అయిదు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతున్న సమయంలో అకస్మాత్తుగా ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, రిజర్వేషన్ బిల్లును పాస్ చేయాలని విపక్షాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయని, ఓ రెండు వారాల పాటు ఆగే ఆలోచనలో బీజేపీ లేదని, ఎన్నికల రెస్క్యూ వ్యూహం తరహాలో మహిళలను బీజేపీ వాడుకుంటున్నదని డీఎంకే ఎంపీ కనిమొళి తెలిపారు. లోక్‌సభలో ఎందుకు 2023 నాటి మహిళా రిజర్వేషన్ చట్టాన్ని నోటిఫై చేశారని ఎంపీ ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్‌ను తప్పుదోవ పట్టించే రీతిలో బిల్లు ఉన్నదని, ఇది భారత ఫెడరల్ విధానాన్ని దెబ్బతీస్తున్నట్లుగా ఉందని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో ప్రామిస్‌లు చేసిందని కానీ అవన్నీ ఢిల్లీ గాలిలో కలిసిపోయినట్లు ఆమె చెప్పారు. బిల్లులను ప్రవేశపెట్టి, ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే పాస్ చేయాలని కోరడం గుణాత్మక రాజకీయమేనన్నారు. మహిళా రిజర్వేషన్‌ను డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం ఓ ట్రాప్ అని, మహిళలను బీజేపీ ఓ కవచంలా వాడుకుంటోందని కనిమొళి అన్నారు. ప్రస్తుతం ఉన్న 543 స్థానాల్లో ఎందుకు రిజర్వేషన్ ఇవ్వలేకపోతున్నారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను ఆమె అడిగారు. ఈ దేశ మహిళలు రాజకీయ అధికారం కోసం ఎన్నాళ్లుగా పడిగాపులు కాస్తున్నట్లు ఆమె చెప్పారు.

# డీలిమిటేషన్ రాజకీయ డిమానిటైజేషన్!: లోక్‌సభలో ఎంపి శశిథరూర్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** డీలిమిటేషన్ అనేది పొలిటికల్ డీమానిటైజేషన్ లాంటిదని కాంగ్రెస్ ఎంపీ శశిథరూం అన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ వల్ల లోక్‌సభ, రాజ్యసభ మధ్య బ్యాలెన్స్ తప్పుతుందని, ఇక డీలిమిటేషన్ బిల్లు వల్ల మహిళా రిజర్వేషన్ బిల్లు బందీ అవుతుందని అన్నారు. శుక్రవారం లోక్‌సభలో ఎంపీ శశిథరూర్ బిల్లులపై చర్చ సందర్భంగా మాట్లాడారు. డీలిమిటేషన్ ప్రక్రియతో మహిళా రిజర్వేషన్‌ను లింకు చేయవద్దు అని అన్నారు. డీలిమిటేషన్ బిల్లులో మూడు లోపాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. డీలిమిటేషన్‌పై చాలా విస్తృత స్థాయిలో చర్చలు జరగాలన్నారు. చిన్న, పెద్ద రాష్ట్రాల మధ్య అంతరాన్ని చూడాలన్నారు. ఇక జనాభాను నియంత్రించిన రాష్ట్రాల గురించి ఆలోచించాలన్నారు. డీలిమిటేషన్ బిల్లును ఆగమాగం పాస్ చేయాల్సిన అవసరం లేదన్నారు. డీమానిటైజేషన్(నోట్ల రద్దు) సమయంలో ప్రభుత్వం గాబరాపడిందని, ఇప్పుడు డీలిమిటేషన్ పేరుతో ఆగమేఘాల మీద రాజకీయ డిమానిటైజేషన్‌కు పాల్పడుతోందని ఆరోపించారు.

హోంమంత్రి అమిత్ షా ప్రతిపాదించిన 50 శాతం ఫార్ములా అంశాన్ని ఎంపీ శశిథరూర్ విమర్శించారు. మంత్రి ప్రకటన ప్రమాదకర రాజకీయ ప్రకటనగా ఉందని, అదేమీ శాసనపరమైన గ్యారెంటీలా లేదన్నారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 850 సీట్లకు పెంచడం జరిగేపనిలా లేదని, దానికి తగినట్లు రాజ్యసభ సామర్థ్యాన్ని కూడా పెంచాలన్నారు. తమ పార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తుందని, కానీ డీలిమిటేషన్ బిల్లును మాత్రం వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.

# రసగుల్లాలు తిన్నాడని బాలుణ్ణి తందూర్‌లోకి విసిరేసిన చెఫ్!

**లక్నో, ఏప్రిల్ 17:** పెళ్లి వేడుకకు వెళ్లిన బాలుడు విందు సందర్భంగా పలుమార్లు రసగుల్లాలు తీసుకున్నాడు. ఈ నేపథ్యంలో క్యాటరింగ్ సిబ్బంది ఆగ్రహించి ఆ బాలుడ్ని ఎత్తి తందూర్ మంటలోకి విసిరేశాడు. తీవ్రంగా కాలిన గాయాలైన ఆ బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నది. ఉత్తరప్రదేశ్‌లోని బస్తీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 11 ఏళ్ల చమన్ తల్లి మరణించడంతో అమ్మమ్మ ఇంట్లో నివసిస్తున్నాడు. ఆ బాలుడు రెండో తరగతి చదువుతున్నాడు. ఈనెల 15న చమన్ తన అమ్మమ్మతో కలిసి గ్రామంలో జరిగిన బంధువుల పెళ్లి వేడుకకు వెళ్లాడు. విందు సందర్భంగా ఆ బాలుడు పలుమార్లు రసగుల్లాలు తీసుకున్నాడు. గమనించిన క్యాటరింగ్ కాంట్రాక్టర్ అతడిపై ఆగ్రహించాడు. తొలుత చమన్‌ను పట్టుకుని బెదిరించాడు. ఆ తర్వాత అతడ్ని పైకి ఎత్తి తందూర్ పొయ్యి వద్దకు తీసుకెళ్లాడు. అదుపు తప్పిన ఆ బాలుడు తందూర్ మంటలో పడిపోయాడు. ఇది చూసి క్యాటరింగ్ వ్యక్తి అక్కడి నుంచి పారిపోయాడు. మరోవైపు అక్కడున్న పెళ్లి అతిథులు షాక్ అయ్యారు. తందూర్ పొయ్యిలో పడిపోయిన ఆ బాలుడ్ని బయటకు తీశారు. ముఖం నుంచి నడుము వరకు తీవ్ర కాలిన గాయాలైన చమన్‌ను వెంటనే అయోధ్య మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ప్రాథమిక చికిత్స తర్వాత ఆ బాలుడ్ని లక్నో మెడికల్ కాలేజీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతున్న చమన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాలుడు చమన్ మేనమామ ఫిర్యాదు ఆధారంగా క్యాటరింగ్ వ్యక్తిపై కేసు నమోదు చేశారు. పారిపోయిన నిందితుడి అరెస్ట్ కోసం పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

# అత్యంత ప్రజాదరణ నేతగా ప్రధానిమోడీ

## నంబర్‌టూ స్థానంలో దక్షిణకొరియా లీజే మ్యూంగ్



**న్యూయార్కు, ఏప్రిల్ 17:** అంతర్జాతీయ వేదికపై భారత ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి అరుదైన రికార్డు సాధించారు. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన తాజా ప్రజాభిప్రాయ సర్వేలో మోదీ అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా ప్రథమ స్థానంలో నిలిచారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఒపీనియన్ రీసెర్చ్ సంస్థ మార్నింగ్ కన్సల్ట్ 24 ప్రజాస్వామ్య దేశాల్లో, వారం రోజుల పాటు నిర్వహించిన సర్వేలో మోడీ నెంబర్ వన్ స్థానంలో నిలిచాడు. ఈ సర్వే ప్రకారం ప్రధాని నరేంద్ర మోడీ 70 శాతం అప్రూవల్ రేటింగ్‌తో అగ్రస్థానంలో నిలిచి తన తిరుగులేని పాపులారిటీని చాటుకున్నారు. ఇప్పటికే ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల ఫాలోవర్లు, ప్రపంచంలోనే తొలి రాజకీయ నేతగా రికార్డు సాధించారు.అలాగే యూట్యూబ్‌లో కూడా మూడుకోట్ల మందికిపైగా ఫాలోవర్లను సాధించారు. జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ పరిస్థితి మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ లేని నాయకుడిగా ఈ జాబితాలో నిలిచారు. దాదాపు 76 శాతం మంది ప్రతివాదులు మెర్జ్ పని తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం. గత ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ కంటే కూడా మెర్జ్ రేటింగ్స్ దారుణంగా పడిపోయాయి. ఇప్పుడు ఎన్నికలు జరిగితే మెర్జ్ పరిస్థితి అంతే గతేడాది పదవి చేపట్టి నప్పటి నుంచి జర్మనీని గాడిలో పెట్టేందుకు మెర్జ్ సంస్కరణల శరదృతువు పేరుతో అనేక వాగ్దానాలు చేశారు. అవి కార్యరూపం దాల్చకపోవడంతో జర్మన్ ఓటర్లలో ఆయనపై నమ్మకం సడలింది. ఇటీవల ఫోర్సా, డ్యూచ్‌ల్యాండ్‌ట్రెండ్ నిర్వహించిన సర్వేల్లో కూడా మెర్జ్ పని తీరుపై 84 శాతం మంది ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్నికలు జరిగితే అధికార కూటమి మెజారిటీ సాధించడం కష్టమని ఈ సర్వేలు హెచ్చరిస్తున్నాయి. ఈ జాబితాలో మోడీ తర్వాత దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ 63 శాతంతో రెండో స్థానంలో నిలవగా చెక్ రిపబ్లిక్ ప్రధాని ఆండ్రెజ్ బాబిస్ 55 శాతంతో మూడో స్థానంలో నిలిచారు. మరోవైపు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ 75 శాతం వ్యతిరేకతతో అత్యంత ప్రజాదరణ లేని రెండో నాయకుడిగా నిలిచారు. ఇరాన్‌తో యుద్ధం వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అట్టడుగు నుంచి 10వ స్థానంలో నిలిచి మెర్జ్ కంటే మెరుగైన స్థితిలో ఉండటం గమనార్హం. సుమారు 38 శాతం మంది అమెరికన్లు ట్రంప్ పని తీరును తాము ఆమోదిస్తున్నట్లు తెలిపారు.

# రాహుల్ ద్వంద్వ పౌరసత్వంపై విచారణ జరపాలి

## యుపి అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ ఉత్తర్వులు



**లక్నో,ఏప్రిల్ 17:** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి ద్వంద్వ పౌరసత్వం ఉందన్న ఆరోపణలపై కేసు నమోదు చేసి, విచారణ జరపాలని అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ ఉత్తర్వులిచ్చింది. ఈ కేసు దర్యాప్తును ఉత్తరప్రదేశ్ ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని సూచించింది. లేదంటే ఒక కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని పేర్కొంది. రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్న తన అభ్యర్థనను లక్నోలోని ప్రత్యేక ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు ఈ సంవత్సరం జనవరి 28న తిరస్కరించడంతో, బీజేపీ కార్యకర్త విఘ్నేష్ శిశిర్ అప్పీలు చేశారు. దీంతో అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ ఈ ఉత్తర్వులు ఇచ్చింది. రాహుల్ గాంధీ పౌరసత్వం అంశంపై కొన్నేళ్లుగా వివాదం కొనసాగుతోంది. రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని, భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి, కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త విఘ్నేష్ శిశిర్ డిమాండ్ చేస్తున్నారు. బ్రిటన్‌లో నమోదైన ఓ కంపెనీకి రాహుల్ గాంధీ డైరెక్టర్‌గా, సెక్రటరీగా ఉన్నారని సుబ్రహ్మణ్యస్వామి చెబుతున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలోనూ తనను తాను బ్రిటిష్ పౌరుడిగా రాహుల్ గాంధీ పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. వేరే దేశంలో పౌరుడిగా ఉన్న వ్యక్తి ఆ దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందని, లేదంటే చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని అన్నారు. ఈ అంశంపై సుబ్రహ్మణ్యస్వామి గతంలో కేంద్ర ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు.

# అప్రూవర్‌గా మారిపోతా.. ఢిల్లీ కోర్టుకు జాక్వెలిన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** మనీలాండరింగ్ కేసులో అరెస్టై జైలులో ఉన్న సుకేష్ చంద్రశేఖర్ కేసు కీలక మలుపు తిరిగింది. మరో నిందితురాలిగా ఉన్న నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ అప్రూవర్‌గా మారిపోతానని ఆమె ఢిల్లీ కోర్టుకు తెలిపినట్లు సమాచారం. దీనిపై స్పందించిన కోర్టు తను అప్రూవర్‌గా మారాలనుకుంటున్న విషయాన్ని ఈ కేసును విచారిస్తున్న ఈడీకి చెప్పాలని సూచించింది. దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రకారం అప్రూవర్‌గా మారాలనుకుంటున్న విషయాన్ని జాక్వెలిన్ ముందుగా విచారణ సంస్థకు తెలియజేయాలి. ఆ తర్వాత వారు ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేస్తారు. ఈ వాంగ్మూ లం ఆధారంగా ఆమెను అప్రూవర్‌గా మార్చి, ఈ అంశాన్ని కోర్టు ముందుకు తీసుకురావాలా వద్దా అనేది నిర్ణయిస్తారు. మనీలాండరింగ్ కేసులో జాక్వెలిన్ ప్రస్తుతం బెయిల్‌పై ఉంది. ఈ అంశంలో ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తనపై నమోదైన క్రిమినల్ చర్యలను రద్దు చేయాలని కోరుతూ గతంలో జాక్వెలిన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే కోర్టు నిరాకరించింది. దీంతో జాక్వెలిన్ అప్రూవర్‌గా మారేందుకు ప్రయత్నిస్తోంది. ప్రధాన నిందితుడైన సుకేష్ చంద్రశేఖరన్‌పై అనేక కేసులు నమోదయ్యాయి. కొన్ని కేసుల్లో అతడికి బెయిల్ లభించింది. అతడు ప్రస్తుతం ఢిల్లీ జైలులో ఉన్నాడు. సుకేష్, జాక్వెలిన్ కొంతకాలం క్రితం రిలేషన్‌లో ఉన్నారు. ఇదే సమయంలో సుకేష్ పలు ఆర్థిక నేరాలకు పాల్పడ్డాడు. ఆ డబ్బులో చాలా వరకు జాక్వెలిన్‌కు అతడు ఖరీదైన గిఫ్ట్‌ల రూపంలో ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. కార్లు, నగలు, బ్రాండెడ్ దుస్తులు వంటివి కలిపి రూ.7 కోట్ల విలువైన గిఫ్టులను సుకేష్ జాక్వెలిన్‌కు ఇచ్చాడు. అప్పటికే అతడిపై అనేక ఆర్థిక నేరాలకు పాల్పడ్డాడనే ఆరోపణలున్నప్పటికీ, జాక్వెలిన్ వాటిని స్వీకరించింది.

# భారత్, పాక్ పోటాపోటీగా ఆయుధ పరీక్షలు: నోటమ్‌లు జారీ

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 17:** క్షిపణుల ప్రయోగాలు చేపట్టనున్న నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌లు ఒకేసారి నోటమ్‌లు జారీ చేశాయి. ఈ క్రమంలో అరేబియా సముద్రంలో పోటాపోటీగా ఇరు దేశాలు క్షిపణుల విన్యాసాలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 20, తెల్లవారుజామున 3.00 గంటల నుంచి ఏప్రిల్ 21 మధ్యాహ్నం 3.00 గంటల వరకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని పాకిస్థాన్ నోటమ్ జారీ చేసింది. అలాగే భారత్ కూడా ఏప్రిల్ 22న ఉదయం 9.30 నుంచి ఏప్రిల్ 25న రాత్రి 9.30 గంటల వరకు సుదీర్ఘ కాలానికి ఈ హెచ్చరికలు జారీ చేసింది.

సముద్రంపై సైనిక విన్యాసాల సమయంలో నిర్దేశించిన జోన్‌లకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని 'నోటీటెస్ టు ఎయిర్‌మెన్' (నోటమ్). 'మారిటైమ్ అడ్వైజరీస్' వంటి హెచ్చరికలు జారీ చేయడం దేశాల మధ్య సాధారణంగా జరుగుతూను ఉంటుంది. అయితే ఇరు దేశాలు ఒకేసారి ఈ నోటమ్‌లు ప్రకటించడం విశేషం. పాక్ 200 కిలోమీటర్ల మేర ఈ జోన్‌ను ప్రకటించగా, దానికి రెట్టింపుగా భారత్ 400 కిలోమీటర్ల క్షిపణుల విన్యాసం కోసం జోన్‌ను ప్రకటించింది.



# మామధ్య ఉన్నది స్నేహం మాత్రమే!

## తేల్చి చెప్పిన ఎంపి కంగనా రనౌత్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** కంగనా రనౌత్, చిరాగ్ పాశ్వాన్ ఆ ఇద్దరూ ఇప్పుడు ఫుల్ బిజీ అయ్యారు. పబ్లిక్ ఈవెంట్స్‌లో తరచూ కనిపిస్తున్నారు. దీంతో కొందరు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. ఆ ఎంపీలు ఇద్దరూ రొమాంటిక్ రిలేషన్‌లో ఉన్నారా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫిల్మ్ స్టార్ , ఎంపీ కంగనా రనౌత్ క్లారిటీ ఇచ్చారు. ఆ రూమర్స్‌కు ఆమె చెక్ పెట్టారు. చిరాగ్ పాశ్వాన్ కేవలం ఫ్రెండ్ మాత్రమే అని ఆమె చెప్పారు. తమ మధ్య రొమాన్స్ లేదని కంగనా పేర్కొన్నది. చిరాగ్ కేవలం స్నేహితుడు మాత్రమే అని, అతన్ని చూసినప్పుడు ఫ్రెండ్‌గా భావిస్తానని, మా మధ్య రొమాన్స్ లేదని, తమ మధ్య చాన్నాళ్ల పరియం ఉందని, పదేళ్ల క్రితం ఇద్దరం కలిసి సినిమా తీశామని, ఒకవేళ తమ మధ్య ప్రేమాయణం సాగి ఉంటే, మాకు పిల్లలు పుట్టేవారని కంగనా రనౌత్ పేర్కొన్నది.

# సోంగ్‌క్రాన్ పండుగ వేళ థాయిలాండ్‌లో విషాదం

## 191 మంది మృతి, 951పైగా ప్రమాదాలు



**బ్యాంకాక్, ఏప్రిల్ 17:** ప్రపంచంలోనే అతిపెద్ద వాటర్ ఫైట్‌గా ప్రసిద్ధి చెందిన థాయ్‌లాండ్ నూతన సంవత్సర వేడుక సోంగ్‌క్రాన్ ఈసారి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పంట కోతల అనంతరం ఏప్రిల్ మధ్యలో జరుపుకునే ఈ పండుగ సంతోషం బదులు ఆందోళన నింపింది. వారం రోజులుగా జరుగుతున్న వేడుకల్లో ఇప్పటివరకు 191 మంది మరణించగా, 951కి పైగా రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రతి ఏటా సోంగ్‌క్రాన్ వేడుకలు బ్యాంకాక్ వంటి ప్రధాన నగరాల్లోని లక్షలాది మంది ప్రజలు తమ సొంత గ్రామాలకు కుటుంబసభ్యులతో కలిసి వేడుకలు జరుపుకోవడానికి వెళతారు. ఈ క్రమంలో భారీగా పెరిగే ట్రాఫిక్ కారణంగా ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయి. ఈ ఏడు రోజుల కాలాన్ని ఏడు ప్రమాదకరమైన రోజులుగా స్థానికులు పిలుస్తారు. ఈ ప్రమాదాల్లో 42 శాతం అతివేగం వల్ల జరగగా, 27.4 శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల సంభవించాయి. హెల్మెట్లు ధరించక పోవడం వంటి నిర్లక్ష్య పూరిత ప్రవర్తనలు మరణాలకు కారణమవుతున్నాయి. డిజాస్టర్ ప్రివెన్షన్ అండ్ మిటిగేషన్ విభాగం డేటా ప్రకారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నట్లు తేలింది. ప్రభుత్వం ఏటా భద్రతా ప్రచార కార్యక్రమాలు, కఠినమైన చట్టాలు అమలు చేస్తున్నప్పటికీ, ఈ మారణహోమం ఆగడం లేదు. అయితే, ఈ వేడుకల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు భారీ ఆదాయం సమకూరుతుంది. ఈ ఏడాది సుమారు 5 లక్షల మంది అంతర్జాతీయ పర్యాటకులు వస్తారని, దీని ద్వారా ప్రభుత్వానికి దాదాపు 940 మిలియన్ డాలర్ల ఆదాయం వస్తుంది.

# ఇండొనేసియాలో కుప్పకూలిన హెలికాప్టర్.. 8 మంది దుర్మరణం

**జకార్తా, ఏప్రిల్ 17:** హెలికాప్టర్ కుప్పకూలడంతో అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది దుర్మరణం చెందారు. ఈ ఘటన ఇండొనేసియాలోని పశ్చిమ కాళీమంతన్ ప్రావిన్స్‌లో చోటుచేసుకుంది. దాని శకలాల గుర్తింపు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. 'ఎయిర్ బస్ హెచ్-130 గురువారం మెల్వాయ్‌లో టేకాఫ్ అయిన కొంత సమయానికే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌రూంతో సంబంధాలు తెగిపోయాయి. ఓ కొండపై దట్టమైన అటవీ ప్రాంతంలో హెలికాప్టర్ సిగ్నల్ మిస్ అయింది. టేకాఫ్ అయిన ప్రాంతానికి మూడు కిలోమీటర్ల దూరంలో రెస్క్యూ బృందం హెలికాప్టర్ తోక భాగాన్ని గుర్తించింది.

ఈ ప్రమాదంలో హెలికాప్టర్‌లో ఉన్న ఇద్దరు సిబ్బంది, ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది' అని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. సైనిక, సహాయక బృందాలు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఆ ప్రాంతం ఇండొనేసియాలోని పామాయిల్ కంపెనీదని, హెలికాప్టర్ మాథ్యూ ఎయిర్ నుసంతారాకు చెందిందని అధికారులు తెలిపారు.

## హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీనివాస్‌కు ఘనసన్మానం



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. శ్రీనివాస్ వీడ్కోలు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.శ్రీనివాస్ కు హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరాజ్ సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఫుల్ బెంచ్ ఘన వీడ్కోలు పలికారు. హైకోర్టు న్యాయమూర్తి వి.జస్టిస్ శ్రీనివాస్ పదవీ విరమణ చేయనున్న సందర్భంగా వీడ్కోలు కార్యక్రమం హైకోర్టు మొదటి కోర్టు హాల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ జస్టిస్ వి. శ్రీనివాస్ నిబద్ధత కలిగిన న్యాయమూర్తని కొనియాడారు. జస్టిస్ వి.శ్రీనివాస్ కృష్ణా జిల్లా తిరువూరులో లక్ష్మణరావు, సుశీలాకుమారి దంపతులకు ఏప్రిల్ 18, 1964లో జన్మించారని, 1988వ సంవత్సరంలో నూజివీడు బార్ కౌన్సిల్ సభ్యుడిగా, న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారని తెలిపారు. ఆగస్టు 4, 2022న హై కోర్టు న్యాయమూర్తిగా నియమకం అయ్యారని తెలిపారు.జస్టిస్ వి. శ్రీనివాస్ తన పదవీ కాలంలో అనేక కీలకమైన తీర్పులను వెలువరించారని, న్యాయ వ్యవస్థకు విశేష సేవలు అందించారని కొనియాడారు. జస్టిస్ వి.శ్రీనివాస్ జిల్లా సెషన్స్ జడ్జీగా, రిజిస్ట్రార్‌గా వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారన్నారు.

అనంతరం అడిషినల్ సోలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్, అద్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఎపి హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభునాథ్ వాసిరెడ్డి జస్టిస్ వి.శ్రీనివాస్‌కు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ తమ అనుభవాలను పంచుకున్నారు. పదవీ విరమణ చేస్తున్న జస్టిస్ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో తనకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అదనపు అడ్వకేట్ జనరల్ సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్షీ ్మనారాయణ, న్యాయవాదులు జస్టిస్ వి. శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

## దేశరాజకీయాల్లో టిడిపి క్రియాశీలక పాత్ర



గన్నవరం(కృష్ణా), ఏప్రిల్ 17 ప్రభాతవార్త: భారతదేశ రాజకీయాల్లో తెలుగుదేవంపార్టీ ఆవిర్భావమే సంచలనమని, దేశ రాజకీయాల్లో టిడిపి క్రియాశీలకపాత్ర పోషించిందని అంతటి ఘన చరిత్ర కలిగిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేస్ నియమితులవటం పార్టీ శ్రేణులకు సంతోషకరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయిన సందర్భంగా శుక్రవారం ఉండవల్లిలోని లోకేష్ నివాసానికి వెళ్ళి పుష్పగుచ్ఛం అందించి అబినందనలు తెలిపారు. ఈసందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ద్వారా పార్టీశ్రేణుల్లో నూతన ఉత్సాహం తీసుకురావటంలో లోకేష్ సఫలీకృతులయ్యారని తెలిపారు. పార్టీని ముందుకు నడపటంలో లోకేష్ తనదైన శైలిలో దూసుకుపోతారన్న ఆశాభావం వ్యక్తం చేసారు.

### తేజస్వి సూర్య చేసిన ఈ వివాదాస్పద వ్యాఖ్యలకు

## కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలి

### - సిపిఐ నారాయణ

విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: తేజస్వి సూర్య చేసిన ఈ వివాదాస్పద వ్యాఖ్యలకు వెంకయ్య నాయుడు, కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని సిపిఐ జాతీయ క్రమశిక్షణా కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కె. నారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోలుస్తూ బిజెపి ఎంపి తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై కె. నారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంట్ సాక్షి గా జరిగిన ఈ పరిణామంపై ఆయన నిప్పులు చెరిగారు. ఆనాడు విభజన బిల్లు ఆమోదం పొందినప్పుడు బిజెపి తరపున సుష్మా స్వరాజ్, వెంకయ్య నాయుడు వంటి అగ్రనేతలు మద్దతు తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అసలు ఆనాడు బిజెపి నేతలు తీసుకున్న నిర్ణయం తప్పని తేజస్వి భావిస్తున్నారా? అని ప్రశ్నించారు. ఇదే క్రమంలో ప్రధాని మోడీ అనుసరిస్తున్న రాజకీయాలపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. మోడీ సర్కార్ 'నీతి లేని రాజకీయాలు' చేస్తోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇది 'పాయసంలో విషం కలిపి తాగమన్నట్లుగా' ఉందని ఎద్దేవా చేశారు.

## గ్రంథాలయాల్లో వేసవి శిక్షణా శిబిరాలు

విజయవాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : గ్రంథాలయాల్లో నిర్వహించే వేసవి శిక్షణా శిబిరాలను విజయవంతం చేసేందుకు గ్రంథాలయ అధికారులు కృషిచేయాలని కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యంఎస్.బేగ్ కోరారు. ఠాగూర్ గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన గ్రంథాలయ ఉద్యోగుల సమావేశంలో బేగ్ మాట్లాడుతూ ఈనెల 28వతేదీ నుండి జూన్ 6 వరకు జిల్లావ్యాప్తంగా ఉన్న గ్రంధాయాలన్నిటిలోనూ విద్యార్థులకు వేసవిశిక్షణా శిబిరాలు నిర్వహించాలన్నారు. శిబిరాలకు సంబందించి బ్రోచర్లు, పోస్టర్లు ముద్రించి ప్రధాన కూడళ్ళలో ప్రదర్శించాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాని ్న జయప్రధం చేయాలన్నారు.

వేసవి శిక్షణకు వచ్చే విద్యార్థులకు దాతల సహకారంతో చల్లని తాగునీరు, స్నాక్ ్స, మరుగుదొడ్ల సౌకర్యాలు కలి ్పంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.రవికుమార్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### తేనె పట్టు మైనం ఆధారిత ఉత్పత్తులు తయారీలో

## ఉద్యాన వర్సిటీ కాలేజీకి 3 పేటెంట్స్

### - కేంద్ర ప్రభుత్వం నుంచి ధ్రువీకరణ పత్రాలు అందుకున్న డీన్



ఏలూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తేనె పట్టు మైనం ఆధారిత ఉత్పత్తులు చేయడానికి డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని వెంకట్రామన్న గూడెం ఉద్యాన కళాశాలకు కేంద్రం మూడు పేటెంట్లను జారీ చేసినట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.ధనుంజయ రావు తెలిపారు. ఈ మేరకు పేటెంట్ ధ్రువీకరణ పత్రాలను కళాశాల అసోసియేట్ డీన్ ఎన్‌బివి చలపతిరావుకు అందించారు. హార్టికల్చర్ బీఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థులు రూపొందించిన మూడు వినూత్న ఉత్పత్తులకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం పరిధిలోని ఇండియన్ పేటెంట్ కార్యాలయం నుంచి మూడు పేటెంట్లను జారీ చేశారు. కేంద్రం జారీ చేసిన పేటెంట్ వివరణ ధనుంజయరావు విడుదల చేశారు మొదటిది తేనె పట్టు మైనం పెయిన్ బామ్, రెండవది తేనె పట్టు మైనం దోమల నివారణ క్రీమ్, మూడవది తేనె పట్టు మైనం మాయిశ్చరైజింగ్ క్రీమ్. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ కె ధనుంజయరావు విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ మాట్లాడారు కేవలం ఉద్యోగుల కోసం చదవకుండా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మారాలని అనేక మందికి ఉపాధి కల్పించే స్థాయిలో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఉద్యాన రంగంలో అనేక విలువైన ఉత్పత్తులు రూపొందించడానికి వ్యాపారం చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ ఆవిష్కరణ ద్వారా తేనెపట్టు మైనం వంటి ఉప ఉత్పత్తికి విలువ పెరగడంతో పాటు తేనెటీగల పెంపకానికి ప్రోత్సాహం అందుతుందని తద్వారా రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ఉత్పత్తుల్లో తేనెపట్టు మైనం, కొన్ని మొక్కల నుంచి సేకరించిన నూనెలతో ఔషధ గుణాలున్న ఆల్కహాల్తో కలిపి పూర్తి సహజ ప్రక్రియలో తయారు చేశారని వీటివల్ల తలనొప్పి తగ్గడం, వాపు తగ్గించడం, జీవులను నియంత్రించడం, దోమలను నివారించడం వంటి ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన కళాశాల ప్రొఫెసర్ ఎన్ ఇమ్మానుయేల్, విద్యార్థుల బృందాన్ని హార్టికల్చర్ డీన్ బి ప్రసన్నకుమార్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎం మాధవి పరిశోధన సంచాలకులు ఎం రమానందంకు అభినందనలు తెలియజేశారు.

## చెరువుకట్టకు పైపై మెరుగులు

### • నాణ్యతలేని పనులకు బిల్లులు • ఇరిగేషన్ అధికారుల చేతివాటం



దొరవారిసత్రం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : పెంగిల్ తుఫాన్ ప్రభావంతో తుఫానుకు భారీ వర్షాలు కురవడంతో చెరువులు కాలువలు తూములు భారీగా దెబ్బతున్నాయి. ఈ క్రమంలో 2024లో రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న చెరువులకు మరమ్మత్తుల కోసం ఎఫ్‌డిఆర్ నిధులను మంజూరు చేసింది. అయితే ఈ నిధులు గోల్మాల్ చేశారని తీవ్రంగా ఆరోపణ చేస్తున్నారు ఇరిగేషన్ అధికారులు కాసులకు కక్కుర్తి పడి నాణ్యతలేని పనులు చేసిన వారికి బిల్లులు చేసి జేబులు నింపుకుంటున్నారు. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోని 17 చెరువులు ఇరిగేషన్ శాఖ కిందకి వస్తాయి. ఈ 17 చెరువుల గాను సుమారు 5 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. ఒక్కొక్క చెరువుకి సుమారు ఐదు లక్షలు చొప్పున చెరువు కట్ట మరమ్మతులకు, తూములు, దెబ్బతిన్న కాలవలను పూడికి తీసి బాగు చేయాలి కానీ ఇరిగేషన్ అధికారులు అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై కొందరు నాణ్యతలేని పనులను చేసి మరికొందరు పనులు చేయకుండానే పనులు చేసినట్లు బిల్లులు పెట్టి జేబులు నింపుకుంటున్నారు. అయితే అవినీతి అక్రమాలను అడ్డుకోవాల్సిన ఇరిగేషన్ అధికారులే చేతులు తడిపి బిల్లులు చేయడంతో పలువురు గ్రామాల్లోని రైతులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైపై మెరుగులు చెరువు కట్టకు వేయడంతో భారీ వర్షాలు కురిస్తే మళ్లీ ఈ చెరువులు గండ్లు పడి ప్రమాదం వస్తుందని రైతులు లబోదిబో అని కొట్టుకుంటున్నారు.

### చెరువు ఎక్కడ పనులు అక్కడ

మండలంలోని అక్కరపాక, శ్రీధనమల్లి, తొగరమూడి, నెల్లబల్లి, చెరువుల్లో పైపై మెరుగులు దిద్ది బిల్లును చేసుకున్నారు చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న మట్టిని చెరువు కట్టకు పూత పోసి ఎఫ్‌డిఆర్ నిధులను గోలమల్ చేశారు దీనికి తోడు ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన పనులు కూడా ఎఫ్‌డిఆర్ వర్కులు పెట్టి ఆ బిల్లులు కూడా చేసే పనులు ఇరిగేషన్ అధికారులు బిజీగా ఉన్నారు. అక్కరపాక గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు చేసిన పనికి చోటా నాయకుడు ఎఫ్‌డిఆర్ వర్కు బిల్ పెట్టాలని సంబంధిత అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు ఆ గ్రామంలోని మరొక వర్గం పనులు చేయకుండానే బిల్లు ఎలా పెడతారు అంటూ సంబంధిత అధికారులను, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసే పనులు ఉన్నారు. దీనిపై సూళ్లూరుపేట ఇరిగేషన్ డిఈ కస్తూరయ్యను ప్రభాతవార్త వివరణ కోరగా అక్కరపాక పీడర్ ఛానల్‌ను గతంలో ఉపాధి కూలీలు చేసిన విషయం మా దృష్టికి వచ్చింది. ఈ విషయంపై ఆరా తీసి బిల్లును ఆపేసాము. ఎలాంటి అవకతవకలు జరిగిన బిల్లు పెట్టమని తెలిపారు.

## ఎసిబికి పట్టుబడ్డ సీనియర్ అసిస్టెంట్

### - రూ.13 లక్షలు స్వాధీనం... కేసు నమోదు



పలమనేరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: ఇరిగేషన్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం ఎసిబి అధికారులు హటాత్తుగా సోదాలు నిర్వహించారు. సీనియర్ అసిస్టెంట్ రజాక్ ఓ రైతు నుండి రూ.13 వేలు లంచం తీసుకుంటుండగా దాడి చేసి రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. పుంగనూరు రూరల్ మండలం మంగళంపల్లెకు చెందిన ఈశ్వరప్ప అనే రైతు 2018లో సమీపంలోని కొత్తచెరువులో నీరు ప్రగతి పథకం కింద రూ.5 లక్షల విలువైన పనులు పూర్తి చేశాడు. ఐతే బిల్లుల కోసం 8 ఏళ్ళుగా పలమనేరు ఇరిగేషన్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పనులు కాలేదు. ఎంత వరకు ప్రాధేయపడినా సీనియర్ అసిస్టెంట్ రూ.15 వేలు లంచం ఇవ్వనిదే పని చేయనని తెగేసి చెప్పాడు. చివరకు ఈశ్వరప్ప రూ.13 వేలు ఇచ్చేందుకు బేరం కుదుర్చుకున్నాడు. దీంతో ఈశ్వరప్ప తిరుపతి ఎసిబి అధికారులను ఆశ్రయించాడు.

ఇన్‌చార్చి డిఎస్పీగా వున్న కడప ఎసిబి డిఎస్పీ సీతారామారావు తన సిబ్బందితో వచ్చి ఈశ్వరప్పకు తమకు సంబంధించిన నోట్లకట్టలు ఇచ్చారు. ఈ నోట్లను ఈశ్వరప్ప సీనియర్ అసిస్టెంట్ రజాక్‌కు అందజేశాడు. వెంటనే ఎసిబి అధికారులు రజాక్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచంగా ఇచ్చిన నోట్లను స్వాధీనం చేసుకొని రజాక్‌ను అరెస్టు చేశారు. నిందితుని నెల్లూరు ఎసిబి కోర్టులో హాజరుపరచనున్నట్లు డిఎస్పీ వివరించారు. ఇంకా రజాక్‌పై విచారణ కొనసాగుతోందని అతనిఇంట్లోనూ సోదాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తమ పనుల కోసం వెళ్ళినపుడు ఎవరైనా లంచం అడిగితే వెంటనే ఎసిబి అధికారులకు తెలియజేయాలని బాధితులకు తప్పక న్యాయం చేస్తామని డిఎస్పీ తెలిపారు.

## రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

### ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా

విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. శుక్రవారం నందిగామలోని యుపిహెచ్‌సి, సిహెచ్‌సిలను ఆకస్మిక తనిఖీ చేసారు. ఈసందర్భంగా వైద్యశాలలో ఓపి రికార్డులు, మందుల లభ్యత, సిబ్బంది హాజరు, వైద్యశాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు, చిన్నపిల్లలకు ప్రత్యేక శ్రద్ధతో వైద్యసేవలు అందించాలన్నారు. వేసవి కాలంలో జ్వరాలు, కలుషిత నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్యూఆర్‌కోడ్ ద్వారా ప్రజలు తమ ఫీడ్‌బ్యాక్‌ను అందిస్తున్నారని, వాటిని పరిశీలించి లోటుపాట్లను సరిదిద్దుతున్నట్లు కలెక్టర్ చెప్పారు. వైద్యసేవల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**స్వీయగణనతో దోషరహిత డేటా:** స్వీయగణనతో దోషరహిత డేటాతోపాటు సమయం ఆదా అవుతుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా అభిప్రాయపడ్డారు. నగరంలో పిబి.సిద్దార్థ కళాశాల్లో సెన్సస్‌పై ఎన్యూమరేటర్‌లు, సూపర్‌వైజర్‌లకు జరిగిన శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగానూ, జవాబుదారీతనంతోనూ క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించాలని సూచించారు. 30 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించామని తెలిపారు.

## తిరుపతిలో గంజాయి, డ్రగ్స్‌కు చోటు లేదు

### - పట్టుబడిన రూ.20 కోట్ల విలువ గల 4,100 కేజీల గంజాయి ధ్వంసం



తిరుపతి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం చట్ట రీత్యా నేరమని, తిరుపతి నగరంలో గంజాయి, మాదక ద్రవ్యాలకు చోటు లేదని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. గత కొంతకాలంగా జిల్లాలో పట్టుబడిన 4,100 కేజీల గంజాయిని కోర్టు అనుమతితో శుక్రవారం మధ్యాహ్నం ధ్వంసం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం రేణిగుంట మండలం తూక్కివాకం వద్ద ఉన్న సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్‌లో జిల్లా వ్యాప్తంగా వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సమక్షంలో చట్టపరమైన విధానాల ద్వారా నిర్వీర్యం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గంజాయి పండించడం, రవాణా, వినియోగం పై చాలా కఠినంగా వ్యవహరించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ఈగల్ సంస్థను ఏర్పాటు చేసి ఐజీ ర్యాంక్ అధికారిని నియమించి ప్రతి జిల్లాలో అనుబంధంగా అధికారులను ఏర్పాటు చేసి గంజాయి మరియు ఇతర డ్రగ్స్ మీద కఠినంగా వ్యవహరించడం జరుగుతున్నదన్నారు. తిరుపతి జిల్లాలో గడిచిన రెండు నుంచి మూడు సంవత్సరాల్లో సీజ్ అయినటువంటి గంజాయిని తూకివాకంలో ఇన్సినరేషన్ పద్ధతి ద్వారా డిస్పోజ్ చేస్తున్నామని, సుమారు 208 కేసుల్లో పట్టుబడిన సుమారు రూ.20 కోట్ల విలువ గల 4,100 కేజీల గంజాయిని కోర్టు నుంచి అనుమతి తీసుకుని డిస్పోజ్ చేస్తున్నామన్నారు. దీని ద్వారా గంజాయి రవాణా, వినియోగించే వారికి గట్టి హెచ్చరిక పంపినట్లవుతుందన్నారు. తిరుపతి పట్టణం బెంగళూరు, చెన్నైకి ఒక ట్రాన్సిట్ పాయింట్‌గా గంజాయి రవాణాలో గుర్తించడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లాకు ఎక్కువగా అల్లూరిసీతీరామారాజు జిల్లా నుంచి వైజాగ్, కాకినాడ మీదుగా బస్సుల్లో, ఇతర ప్రైవేట్ వాహనాల్లో తిరుపతికి వచ్చి, ఇక్కడి నుంచి చెన్నై, బెంగళూరు మరియు కేరళకు వెళ్లడం గమనించామన్నారు. వాటిని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సెర్చ్ పార్టీలను పెట్టి ట్రైన్స్, బస్సులు, లగేజీలను పరిశీలించి చేసి సీజ్ చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన గంజాయిని సీజ్ చేయడంతో పాటు లక్ష మంది స్కూల్, కళాశాలల్లో 8, 9, 10 ఇంటర్మీడియట్ విద్యార్థులను ఒకే వేదికపైకి తెచ్చి, ఆన్లైన్ ద్వారా గంజాయి వల్ల కలిగే దుష్ప్రభావాల మీద అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఒక వైపు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మరో వైపు పిడి యాక్ట్ కింద కేసులు పెడుతూ గంజాయి వాడకాన్ని నియంత్రిస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాలో సుమారు 15 పిడి కేసులు (ప్రివెంటివ్ డిటెన్షన్) పెట్టడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం అరికట్టడంలో పోలీస్ శాఖ ఎటువంటి అలసత్వం వహించదని, ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా గంజాయి, మత్తు పదార్థాల వాడకం దుష్ప్రభావం, ఆరోగ్య సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. పట్టుబడిన వారిపై పిడి యాక్ట్ కింద అరెస్ట్ చేయడం జరుగుతుందన్నారు. తిరుపతి ఒక ఆధ్యాత్మిక నగరం, ఎటువంటి గంజాయికి స్థానం లేదని ఆ దిశగా ప్రభుత్వం ఆదేశాల ప్రకారం పని చేయడం జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో ప్రజల్లో మరింత పూర్తిగా అవగాహన కల్పించి, న్యాయసలహాల మేరకు చర్యలు చేపడతామన్నారు.

### అనకాపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీ

## తయారీ యూనిట్

### • రూ.8,175కోట్ల పెట్టుబడి • 3 వేల మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు • 2027 జులైకి తొలి దశ పూర్తి

విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.8 వేల 175 కోట్ల పెట్టుబడితో లిథియం అయాన్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు కానుంది. వేలాది ఉద్యోగాలు, ప్రపంచస్థాయి సాంకేతికతతో ఈ ప్రాజెక్ట్ భవిష్యత్ అవసరాలకు శక్తివంతమైన ఆధారంగా నిలవనుంది. సెల్ నుంచి ప్యాక్, ఎనర్జీ మేనేజ్‌మెంట్ వరకు ఒకే చోట సమగ్ర వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాజెక్ట దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందనుంది. ముఖ్యంగా పునరుత్పాదక ఇంధన వినియోగం పెరుగుతున్న సమయంలో ఎనర్జీ స్టోరేజ్ రంగంలో ఈ యూనిట్ కీలక పాత్ర పోషించనుంది. దాదాపు 3వేల మందికి ఉపాధి కల్పించడమే కాకుండా, అనుబంధ పరిశ్రమలు, సరఫరా గొలుసు అభివృద్ధికి దోహదం చేస్తుంది. భవిష్యత్తులో 20గిగావాట్ అవర్ సామర్థ్యానికి విస్తరణ లక్ష్యంతో ముందుకెళ్తున్న ఈ ప్రాజెక్ట ఉత్తరాంధ్రను గ్లోబల్ క్లీన్ ఎనర్జీ తయారీ కేంద్రంగా నిలబెట్టే దిశగా కీలక అడుగుగా అంచనా వేస్తున్నారు.

ప్రాజెక్ట మొదటి దశ 2027 జులై నాటికి పూర్తి చేసి వాణిజ్య ఉత్పత్తిలోకి తేవాలన్నది లక్ష్యం. ఈ పరిశ్రమకు సుమారు 300 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. రాబోయే ఇతర ఇంధన నిల్వ సాంకేతికతనూ పరిశీలిస్తోంది. ఈ సంస్థ ఇప్పటికే గుజరాత్‌లోని నోయిడా, టెక్సాస్‌లో 14.9 గిగావాట్ సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్‌లను నిర్వహిస్తోంది. అమెరికా, కెనడా, ఇటలీ, తుర్కియే, వియత్నాంతో పాటు 30 దేశాలకు ఎగుమతి చేస్తోంది. 545, 700ల వాట్ పీక్ సోలార్ మాడ్యూల్స్‌ను తయారు చేసే తొలి స్వదేశీ సంస్థలలో ఒకటిగా నిలిచింది. మాడ్యూల్స్ తయారీ నుంచి ఇంధన నిల్వ రంగానికి విస్తరించే లక్ష్యంతో పరిశ్రమ ఏర్పాటు చేస్తోంది.



## 'లిడ్‌క్యాప్' భూములను పరిరక్షించాలి

తిరుపతి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి రూరల్ మండలం దామినేడు లెక్క దాఖలాలో లిడ్ క్యాప్ సంస్థ పేరుపై ఉన్న భూములపై దొంగ పట్టాలు సృష్టించి అక్రమంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ చైర్మన్ పి సుబ్బయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుపతి ఆర్డిఒకు చైర్మన్ అధ్యక్షతన పరిరక్షణ కమిటీ సభ్యులు చేరుకొని, ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈనెల 9వ తేదీన ఎస్సీ కమిషన్ చైర్మన్ ను కలిసి లిడ్ క్యాప్ భూ సమస్య పై వినతిపత్రం అందజేయగా జిల్లా కలెక్టర్ సూచన మేరకు తిరుపతి ఆర్డిఒను కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌడపేరు చిట్టబాబు, ఎస్సీ, ఎస్టీ, వి.ఎం.సి పి.వాలముని, కె.సుధాకర్ బాబు (ఎంఎంజెఎస్), చర్మకారుల సంక్షేమ సంఘం పి.కాటయ్య, మాదిగ సంక్షేమ సంఘం నాయకులు కారుమంచి మునిరామయ్య, ఆది జాంభవ కమిటి టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హాజ్ యాత్రకు ఏర్పాట్లు పూర్తి

### నేడు గన్నవరం నుండి సౌదీకి ప్రయాణం



హజ్‌యాత్ర ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి ఫరూఖ్

గన్నవరం(కృష్ణా), ఏప్రిల్ 17, ప్రభాతవార్త: హజ్‌యాత్రకు వెళ్ళే యాత్రీకులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు రాష్ట్రమైనార్టీశాఖా మంత్రి ఫరూఖ్ తెలిపారు. శుక్రవారం గన్నవరం ఎస్యం కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈనెల 18, 19 తేదీల్లో హజ్‌యాత్రీకులు ఇక్కడి నుండి నేరుగా సౌదీఅరేబియాకు విమానంలో వెళ్ళనున్నారు. ఈమేరకు గన్నవరం ఎస్యం కన్వెన్షన్ సెంటర్‌లో శిబిరం ఏర్పాటు చేసారు. యాత్రీకులు అందరూ శిబిరానికి చేరుకున్న అనంతరం ఇక్కడి నుండి ప్రత్యేక బస్సులో విమానాశ్రయానికి తరలించి విమానంలో సౌదీ పంపించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ శనివారం ఉదయం 9గంటలకు 160మంది యాత్రీకుల ప్రయాణాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. పవిత్ర హజ్‌యాత్రకు మన రాష్ట్రంనుండి ఈఏడాది 2005మంది హజ్‌యాత్రకు వెళుతున్నట్లు మంత్రి వివరించారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి రెండురోజుల్లో మొత్తం 335మంది సౌదీ వెళుతున్నట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చే యాత్రీకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించామన్నారు. విమానాశ్రయం నిబంధనలకు అనుగుణంగా లగేజ్‌ప్యాకింగ్ చేసుకునేందుకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించామని, గుర్తింపుకార్డుల కోసం ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈఏడాది 50శాతం మహిళలు హజ్‌యాత్రకు వెళుతున్నారని, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సదుపాయాలు కల్పించామన్నారు. యాత్రీకులకు ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసామని, పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు మంత్రి ఫరూఖ్ వివరించారు. బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం జిల్లాఎస్పీ విద్యాసాగర్‌నాయుడు పర్యవేక్షించారు.

## కల్తీ పాలపై ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు



దగదర్తి (నెల్లూరు), ఏప్రిల్ 17 ప్రభాత వార్త: నెల్లూరు జిల్లా దగదర్తి మండలం దామవరం గ్రామంలో కల్తీ పాలు తయారు చేస్తున్న బి.పరిపూర్ణ అనే వ్యక్తి ఫుడ్‌సేఫ్టీ డిపార్టుమెంట్ అధికారులకు దామవరం గ్రామంలో కల్తీ పాలు తయారు చేస్తున్నారని రాబడిన సమాచారం మేరకు ముందు జాగ్రత్తగా పోలీసు ప్రొటెక్షన్‌తో ఓ ఇంట్లో తనిఖీలు చేశారు. తనిఖీ సమయంలో అక్కడ మూడు క్యాన్లలో సుమారు 90 లీటర్ల పాలు ఉన్నట్లు గమనించారు. విచారణలో భాగంగా ఆయిల్, షుగర్, సాల్ట్ వంటి పదార్థాలను మిక్సీలో కలిపి పాలను కల్తీ చేసి, ఆ పాలను చంద్రశేఖరపురంలోని విఘ్నేశ్వర డైరీకి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. అక్కడ ఉన్న మూడు పాల క్యాన్ల నుండి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రమోగశాలకు పంపించారు. ఆ పరీక్షలో కల్తీ పాలుగా నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకోవాల్సిన వస్తుందని ఫుడ్‌సేఫ్టీ అధికారులు తెలిపారు. వీరితో పాటు ఎస్సై జంపని కుమార్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

-7_-7.qxd 4/18/2026 12:15 AM Page 1





విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త 26

# విశాఖ రైల్వేస్టేషన్‌లో రాపిడో పికప్ సౌకర్యం ప్రయాణికులకు పెద్ద ఊరట



**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

విశాఖ రైల్వే స్టేషన్‌కు చేరుకునే ప్రయాణికులకు సులభమైన రవాణా సదుపాయం కల్పించేందుకు వాల్తేర్ డివిజన్ ఆఫ్ ఈస్ట్ కోస్ట్ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. స్టేషన్ ప్రాంగణంలో ప్రత్యేకంగా రాపిడో పికప్ బుకింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. ఈ సౌకర్యాన్ని డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. పవన్ కుమార్, డివిజనల్ కమర్షియల్ మేనేజర్ పూజా సింగ్, స్టేషన్ డైరెక్టర్ ఎ.ఎం. ఉబాలే తదితర అధికారులు పాల్గొన్నారు. రాపిడో బైక్ టాక్సీ సేవలు విశాఖ నగరంలో 2018 నుంచే అందుబాటులో ఉన్నాయి. కొత్తగా ప్రారంభించిన ఈ పికప్ సౌకర్యం ద్వారా రోజుకు సుమారు 8 వేల నుంచి 10 వేల మంది ప్రయాణికులు లాభపడనున్నారు. స్టేషన్ నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుంది. స్టేషన్ వద్ద రైడ్ బుకింగ్‌లో ఎదురవుతున్న మిగతా 8..లో

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



జిల్లాలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పర్యటన నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఎండాడ సన్ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కన నిర్మించనున్న జ్యుడిషియల్ బిల్డింగ్ శంకుస్థాపన ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం ఎంత సేపు ఉంటుంది.. ఎంతమంది హాజరవుతారు అనే విషయాలను పక్కగా తెలుసుకొని దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేసుకోవాలని భీమిలి ఆర్డీవో, జీవీఎంసీ అధికారులకు సూచించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా, అతిథులకు అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అంధ బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**సాగర్ నగర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



సాగర్ నగర్ లోని అంధ బాలికల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం ఆయన పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. రుచి, నాణ్యత చాలా బాగుందని మెచ్చుకున్నారు. పాఠశాలలో భోజనం, పరిశుభ్రత సహా బోధన ప్రమాణాలు ఉన్నతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఎంతో అనుభవమున్న సంగీత విద్వాంసులకు ధీటుగా చిన్నారులు లాస్య, మధురశ్రీ, శ్వేత, సాయిలక్ష్మి ఆలపించిన రామదాసు కీర్తన "పలుకే బంగారమాయేనా.." గీతాలాపనకు అబ్బురపడిన గంటా, వారి పాటలు వినడానికి ప్రత్యేకంగా ఒక రోజు వస్తానని చెప్పారు. భోజనం వేళ ప్రార్థన.. కంచాలు, పాత్రలు శుభ్రంగా ఉంచుకోవడం.. స్పర్శ ద్వారా సహచరులను గుర్తించడం.. విద్యార్థినుల క్రమశిక్షణ చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఒకటో తరగతి నుంచి ఈ పాఠశాలలో చదివి, డీఎస్సీలో ఇదే పాఠశాలకు టీచర్ గా ఎంపికైన విద్యార్థిని మంగమ్మను అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ.. తన కుమార్తెను కూడా ఇదే పాఠశాలలో చదివిస్తున్న పూర్వ విద్యార్థిని రమణమ్మ స్ఫూర్తిమంతమైన ప్రస్థానాన్ని మెచ్చుకున్నారు. అంధుల ప్రపంచ క్రికెట్ కప్ ను గెలుచుకున్న భారత జట్టులో సభ్యురాలైన పాఠశాల విద్యార్థిని కరుణకుమారి విశాఖకే కాకుండా రాష్ట్రానికి మిగతా 8..లో

## భవిష్యత్ సవాళ్లకు సిద్ధం కావాలి

*- నౌకాదళ కమాండర్ల ముగింపు సమావేశంలో పిలుపు*

**(ప్రభాతవార్త విశాఖపట్నం)**



2026 నౌకాదళ కమాండర్ల తొలి ద్వైవార్షిక సమావేశం ఈ నెల 14 నుంచి 17 వరకు న్యూఢిల్లీలో నిర్వహించారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ సమావేశంలో నౌకాదళ ఆపరేషన్లు, మౌలిక వసతులు, లాజిస్టిక్స్, మానవ వనరులపై సమగ్ర సమీక్ష చేపట్టారు. నౌకాదళ ప్రధాన అధికారి ప్రారంభ ప్రసంగంలో మారుతున్న భౌగోళికరాజకీయ పరిస్థితుల్లో సముద్ర భద్రత సవాళ్లు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సాంకేతికతను స్వీకరించి, యుద్ధ సిద్ధతను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమావేశంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, కేంద్ర హోం కార్యదర్శి కూడా పాల్గొని భద్రతా పరిస్థితులు, సముద్ర తీర భద్రతపై సూచనలు చేశారు. మిగతా 8..లో

## శ్రీశ్రీశ్రీ శాంతామణి దేవి అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

**అరకులోయ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



అరకులోయ మండలం లోని యండపల్లివలస గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ శాంతా మణి దేవి అమ్మ వారిని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింత కాయల అయ్యన్న పాత్రుడు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శాంతమ్మ అమ్మ వారిని అయ్యన్నపాత్రుడు తమ ఇంట ఇలవేల్పుగా భావిస్తూ ఉంటారు. మిగతా 8..లో



# విశాఖలో ఐటీ.. ఫార్మా బూమ్..!

*- భారీ పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తల ఆసక్తి*
*- లక్షల ఉద్యోగాల దిశగా దూసుకెళ్తున్న మహా నగరం*
*- భవిష్యత్తులో దేశంలోనే ఉద్యోగ కేంద్రంగా అవతరించే అవకాశం..*

**(ప్రభాతవార్త, విశాఖపట్నం)**

ఏపీ ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న మహా విశాఖ నగరం, ఐటీ, ఫార్మా రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతూ దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే వందల సంఖ్యలో కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించగా, రానున్న కాలంలో మరిన్ని భారీ పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ఫార్మా రంగం విశాఖకు బలమైన స్తంభం..విశాఖలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ ఆధారంగా ప్రస్తుతం సుమారు 80 నుంచి 100కు పైగా ఫార్మా కంపెనీలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. దివిస్, ఆరోబిందో, లారస్, గ్లాండ్ వంటి ప్రముఖ సంస్థలు ఇక్కడ స్థిరపడి ఉన్నాయి. ఈ రంగంలో ప్రస్తుతం దాదాపు 50 వేలు నుంచి 70 వేలు మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తున్నట్లు అంచనా. రాబోయే మూడు నుంచి ఐదు సంవత్సరాల్లో కొత్త ఫార్మా, బయోటెక్, లాజిస్టిక్స్ యూనిట్లు ప్రారంభమయ్యే అవకాశంతో మరో 10 వేలు నుంచి 20 వేలు ఉద్యోగాలు లభించే అవకాశం ఉంటున్నట్టు తెలుస్తుంది.వేగంగా విస్తరిస్తున్న ఐటీ రంగం..ఇటీవల కాలంలో ఐటీ రంగం విశాఖలో వేగంగా విస్తరిస్తోంది. ప్రస్తుతం 50 నుంచి 100 వరకు ఐటీ, ఐటీఈఎస్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. కాగ్నిజాంట్, టెక్ మహీంద్రా, విప్రో వంటి సంస్థలు మిగతా 8..లో

## ఏయూ శతాబ్ది ఉత్సవ ముగింపు వేడుకలకు సమగ్ర ఏర్పాట్లు..

*- జిల్లా యంత్రాంగం, ఏయూ అధికారులు సమన్వయంతో పని చేయాలి*
*- వీసీ జి.పి. రాజశేఖర్ తో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్*



**విశాఖపట్టణం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని, విజయవంతం చేసేందుకు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. ఈ నెల 27న జరగనున్న శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల నిర్వహణపై ఏయూ వీసీ జి.పి. రాజశేఖర్, జేసీ గొబ్బిళ్ల విద్యాధరిలతో కలిసి జిల్లా అధికారులు, యూనివర్సిటీ అధికారులతో శుక్రవారం ఏయూ సెనేట్ హాలులో సంయుక్త సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వర్చ్యువల్ గా పాల్గొన్న రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తా పలు అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. చెక్ లిస్టు ప్రకారం అన్ని ఏర్పాట్లూ చేసుకోవాలని సూచించారు.ఈ క్రమంలో ముందుగా ఏయూ తరపున చేయబోయే కార్యక్రమాలను, ప్రాథమిక ప్రణాళికలను వీసీ జీజీ రాజశేఖర్ వివరించారు. ముగింపు వేడుకలను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో మిగతా 8..లో

## నేడు విశాఖలో సీజీఆర్ఎఫ్ క్యాంపు కోర్టు

**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం విశాఖపట్నం జోన్3 డివిజన్, మధురవాడ సబ్ డివిజన్ ఆఫీస్‌లో శనివారం సీజీఆర్ఎఫ్ క్యాంపు కోర్టు నిర్వహించనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జీ. శ్యాంబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధురవాడ సబ్ డివిజన్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే మీటింగ్‌లో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, పేరుమార్పిడి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను చైర్ పర్సన్, సీజీఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చన్నారు. అదేవిధంగా విశాఖపట్నం సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సీజీఆర్ ఎఫ్ కార్యాలయానికి కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తారని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1912 ను సంప్రదించవచ్చని సూచించారు. ఈసదస్సులో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) చైర్ పర్సన్, విశ్రాంతి జడ్జి బి సత్యనారాయణతో పాటు సీజీఆర్ ఎఫ్ కమిటీ సభ్యులు మల్లాది విజయ చాముండి, ఎస్. సుబ్బారావు, ఎన్. మురళీకృష్ణ పాల్గొంటారని తెలిపారు.

## నిరంతరం ప్రజాసమస్యలు నెరవేర్చడమే కూటమి పాలన ధ్యేయం

*- దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్*
*- సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించరాదని అధికారులకు ఆదేశాలు*

**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



జగదాంబ థియేటర్ వెనుక ఉన్న సూర్యాబాగ్ జోన్ - 4 కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం లో నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు శ్రీవంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఇళ్ల మంజూరు, రోడ్లు, డ్రైనేజీ,సామాజిక పెన్షన్లు వంటి మౌలిక సదుపాయాల సమస్యలు మాత్రమే తెలియజేసారు. నియోజకవర్గం ఓల్డ్ సిటీ కాబట్టి అన్ని పనులు మిగతా 8..లో

## పర్యావరణ పరిరక్షణలో హెటిరో డ్రగ్స్ యాజమాన్యం తీరునచ్చింది

*- చైర్మన్ "పోలం రెడ్డి దినేష్ రెడ్డి"!*
*- చైర్మన్‌కి స్వాగతం పలికిన సంస్థ ప్రతినిధులు..*



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



పర్యావరణ పరిరక్షణ విషయంలో పూర్తిస్థాయిలో ప్రభుత్వ నిబంధనలను అమలు చేస్తూ పరిశ్రమ చుట్టూ పచ్చదనం కనిపించేటట్లు తయారుచేసిన హెటిరో యాజమాన్యం చేపట్టిన చర్యలు సంతోషాన్ని కలిగించిందని పరిశ్రమ చుట్టూ ఉన్న గార్డెన్ చూసి ఆనందంగా ఉందని రాష్ట్రపర్యావరణ పరిరక్షణ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అనకాపల్లి జిల్లా పరిసర ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యల్లో భాగంగా నక్కపల్లి మండలం రాజయ్యపేట సమీపంలో ఉన్న హెటిరో డ్రగ్స్ కంపెనీని సందర్శించడానికి శుక్రవారం వచ్చిన దినేష్ రెడ్డికి ప్లాంట్ ప్రతినిధి చిన్ని కృష్ణ ఆధ్వర్యంలో సేఫ్టీ జిఎం, వైస్ చైర్మన్ మిగతా 8..లో

ong-8_ong-8.qxd 4/18/2026 12:16 AM Page 1



మొదటిపేజీ తరువాయిలు

## విశాఖలో ఐటీ.. ఫార్మా బూమ్..!

ఇప్పటికే తమ సేవలను విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం ఐటీ రంగంలో సుమారు 15,000 నుంచి 25,000 మంది పనిచేస్తున్నారు. అయితే కొత్తగా ప్రకటించిన ప్రాజెక్టులు, పెట్టుబడులతో ఈ సంఖ్య గణనీయంగా పెరగనుంది. భారీ ప్రాజెక్టులతో లక్షల ఉద్యోగాలకు మార్గం..కొత్తగా రానున్న ఐటీ ప్రాజెక్టుల్లో ప్రముఖంగా కాగ్నిజాంట్, టీసీఎస్, అక్సెంచర్ సంస్థలు ఉన్నాయి. వీటి ద్వారా వేల సంఖ్యలో ఉద్యోగాలు సృష్టించబడనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న ప్రకారం రానున్న కాలంలో విశాఖలో ఐటీ రంగంలోనే ఒక లక్షకు పైగా ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా. లక్షలాది మందికి ఉపాధి..ఫార్మా, ఐటీ రంగాలను కలిపి ప్రస్తుతం విశాఖలో సుమారు 70 వేలు నుంచి 90 వేలు మంది ఉపాధి పొందుతున్నట్లు అంచనా. రాబోయే సంవత్సరాల్లో ఈ సంఖ్య మరో 1.1 లక్షకు పైగా పెరిగే అవకాశముంది. పరోక్షంగా మాత్రం దాదాపుగా రెండు లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. భవిష్యత్తులో ఉద్యోగ కేంద్రంగా అవతరించే అవకాశం..ఫార్మా రంగంలో ఇప్పటికే బలంగా ఉన్న విశాఖ, ఐటీ రంగంలోనూ వేగంగా ఎదుగుతూ హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయంగా మారుతోంది. పెట్టుబడులు, మౌలిక వసతులు, ప్రభుత్వ ప్రోత్సాహంతో విశాఖ భవిష్యత్తులో దేశంలోని ప్రముఖ ఉద్యోగ కేంద్రంగా అవతరించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఏయూ శతాబ్ది ఉత్సవ ముగింపు వేడుకలకు సమగ్ర ఏర్పాట్లు..

నిర్వహించడానికి నిర్ణయించామని, సుమారు 25 వేల మంది భాగస్వామ్యం కానున్నారని, ఆ రోజు మధ్యాహ్నం 4.00 గంటల నుంచి కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. దీనికి సంబంధించిన ఇన్చార్జి అధికారులను నియమించామని చెప్పారు. ఉప రాష్ట్రపతి, సచిన్ తెండూల్కర్ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అడ్వైజరీ (సలహా) కమిటీలో యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు సభ్యులుగా ఉంటారని, వర్కింగ్ (నిర్వహణ) కమిటీ జిల్లా యంత్రాంగం, యూనివర్సిటీ అధ్యాపకులతో సమన్వయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ముగింపు వేడుకలకు భారత ఉపరాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, ఉప ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి, సచిన్ తెండూల్కర్ హాజరుకానున్న నేపథ్యంలో ప్రోటోకాల్, భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు చెప్పారు. వివిఐపీల రాక, బస, భద్రత అంశాల్లో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, సాధారణ పౌరులు మధ్యాహ్నం 2:00 గంటలకే తమకు కేటాయించిన స్థానాల్లో కూర్చునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వీవీఐపీలు వచ్చే లోపు విద్యార్థుల కోసం ప్రత్యేక సైడ్ స్టేజ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం 100 సంవత్సరాల చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. వేదిక ఇన్చార్జులు, గ్రీన్ రూమ్ ఇన్చార్జి అధికారులు చాలా జాగ్రత్తగా ఉండాలని, చెక్ లిస్టు ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేయాలని జేసీకి చెప్పారు. ప్రధాన వేదిక, గ్యాలరీలు, సీటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్యాలరీల్లోనే కాకుండా ప్రధాన వేదిక పరిసరాల్లో, బీచ్ రోడ్లోని ఏయూ కన్వెన్షన్ హాలులో, బీచ్ రోడ్లో ప్రత్యేక ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, వెహికల్ పాసులు, ఇతర పాసుల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ, వైద్య పరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఆధునిక సదుపాయాలు కలిగిన అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ప్రతి అంశంపైనా సునిశిత పరిశీలన ఉండాలని, సూక్ష్మ స్థాయి అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని, భద్రతా పరమైన ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. జిల్లా యంత్రాంగం, ఏయూ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.

## శ్రీశ్రీశ్రీ శాంతామణి దేవి అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు




రెండేళ్లకు ఒకసారి జరిగే అమ్మవారి జాతర సందర్భంగా కుటుంబ సమేతంగా హాజరై పూజలు నిర్వహించడం స్పీకర్ కుటుంబానికి ఆనవాయితీ. ఆ సాంప్రదాయంలో భాగంగానే ఈ ఏడాది కూడా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కాఫీ మ్యూజియం ను స్పీకర్ సందర్శించారు . అక్కడ నుండి దుంబ్రిగుడ మండలం కొల్లాపుట్ రిసార్ట్స్ ను సందర్శించి తిరిగి అరకులోయ కు చేరుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో తిరిగి రోడ్డు మార్గాన విశాఖ కు పయనమయ్యారు. కాగా అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొనడానికి స్పీకర్ గురువారం రాత్రి అరకులోయ కు చేరుకున్నారు. అరకులోయకు చేరుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ డా. సియ్యారి దొన్ను దొర టిడిపి శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు. అలాగే రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం, స్పీకర్ అయ్యన్నపాత్రుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## పర్యావరణ పరిరక్షణలో హెటిరో డ్రగ్స్ యాజమాన్యం తీరునచ్చింది



ఎస్. కుల్లయ్య రెడ్డి ,ఈశ్వరరావు, ప్రవీణ్, సిహెచ్. శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు స్వాగతం పలికారు. ఈ మేరకు సంస్థ ఆవరణలో దినేష్ రెడ్డి చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , పర్యావరణ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యల్లో భాగంగా పర్యటించడం జరుగుతుందని చెప్పారు . ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో ఉన్న కొన్ని పరిశ్రమలను మూడు రోజుల పర్యటనలో భాగంగా సందర్శించడం జరిగిందని చెప్పారు. రెండవ రోజు నక్కపల్లి ప్రాంతంలోని హెటిరో డ్రగ్స్ , పాయకరావుపేటలోని డెక్కన్ ఫైన్ కెమికల్స్ పరిశ్రమలను సందర్శించడం జరిగిందని, పర్యావరణ పరిరక్షణ విషయంలో హెటిరో డ్రగ్స్, డక్కన్ కెమికల్స్ పరిశ్రమలు అమలు చేసే విషయంలో ముందంజలో ఉన్నాయని అన్నారు. ఈ విధంగా చర్యలు చేపట్టడం సంతోషదాయకమని అన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమలలో ఉత్పత్తి అవుతున్న జల వ్యర్థాలను ఎలా శుద్ధి (ట్రీట్మెంట్) చేస్తున్నారు.. సక్రమంగా నిర్వీర్యం చేస్తున్నారా.. అనే విషయాలను స్వయంగా ఆయన ఆయన పరిశీలించారు. కొన్ని లోపాలను గుర్తించి, వెంటనే సరిదిద్దుకోవాలని యాజమాన్యానికి సూచనలు చేశారు. హానికర వ్యర్థాలను ఎలా ప్రాసెస్ చేసి, ఎలా డిస్పోజ్ చేస్తున్నారో వివరంగా పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ పర్యావరణ పరిరక్షణ విషయంలో రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్వేర్/యాప్ ద్వారా పరిశ్రమల నుండి వస్తున్న వ్యర్థాల పరిమాణం (మానిఫెస్ట్) ఆన్‌లైన్‌లో సరైన విధంగా నమోదు అవుతున్నదా లేదా అనేది సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకుని సమీక్షించారు. వ్యర్థాలను తరలించే వాహనాలపై అమర్చిన జిపిఎస్ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా అనే విషయాన్ని కూడా పరిశీలించి సూచనలు చేశారు. సముద్రంలో కలిపే వ్యర్థాల విషయంలో కూడా ప్రత్యేకంగా పరిశీలించి, వాటిని పూర్తిగా శుద్ధి చేసి పర్యావరణానికి హాని లేకుండా విడుదల చేస్తున్నారా అనే అంశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. అనంతరంఆయన పరిశ్రమలకు చెందిన ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు రాబోయే రోజుల్లో వ్యర్థాల ట్రాకింగ్ నిర్వీర్యం ప్రక్రియను మరింత సమర్థవంతంగా చేయడానికి ఆధునిక సాంకేతికతతో కొత్త యాప్ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా వ్యర్థాలను పునర్వినియోగంలోకి తీసుకురావడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు మరింత బలం చేకూరుతుందని చెప్పారు. బయో వ్యర్థాలు, హాస్పిటల్ వ్యర్థాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి కూడా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా ఆంధ్రప్రదేశ్‌ను పర్యావరణ పరిరక్షణలో ముందంజలో ఉంచేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆయన తెలిపారు. ముందుగా పాయకరావుపేట కేశవరం వద్ద ఉన్న డక్కన్ పరిశ్రమను చైర్మన్ దినేష్ రెడ్డి పరిశీలించేందుకు వెళ్లారు. అక్కడ ఆయనకు సంస్థ ప్రతినిధులు రాజు ఆధ్వర్యంలో సూర్యనారాయణ రాజు, వీరారెడ్డి తో పాటు పలువురు ప్రతినిధులు స్వాగతం పలికారు, పలు విషయాల ఆయనతో మాట్లాడారు. ఈ సందర్భంగా పరిశ్రమ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశీలించి పర్యావరణ పరిరక్షణ విషయంలో తీసుకున్న చర్యలు చూసి సంతోషం వ్యక్తం చేశారు.



## నిరంతరం ప్రజాసమస్యల నెరవేర్చడమే కూటమి పాలన ధ్యేయం




పూర్తి చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాముఅది త్వరలోనే నూతన పెన్షన్లు, ఇళ్లు మంజూరు కానున్నాయినియోజకవర్గ పరిధిలో వెంకటేశ్వర మెట్ట దేవస్థాన భూముల సమస్య మేజర్ సమన్వియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన ఆ సమస్యను అతి త్వరలోనే పరిష్కరిస్తాంఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మాత్రమే కాకుండా ఎన్నికల తర్వాత చెప్పిన ప్రతి పనులు పూర్తి చేస్తున్నాముఅక్కడక్కడ పెండింగ్లో ఉన్న పనులను మరో రెండు, మూడు నెలల్లో పూర్తి చేస్తాముస్థానిక 35వ వార్డు పరిధిలో ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో వాకర్స్ వద్ద యూజర్ ఛార్జీలు వసూలు చేస్తున్నారనే సమస్యను నా దృష్టికి వచ్చింది అధికారులతో మాట్లాడి గతంలో ఏ విధంగా ఉండేదో అదేవిధంగా కొనసాగిస్తాము.

## అంధ బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ



గర్వకారణమన్నారు. రోటరీ క్లబ్ సహకారంతో పాఠశాలలో నిర్మించిన డార్మెటరీ, టాయ్ లెట్లు, దివీస్ చేపట్టిన అభివృద్ధి పనులను.. అలాగే డిస్పెన్సరీని పరిశీ లించారు. విద్యార్థినులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్న క్రికెట్, షాట్ ఫుట్ క్రీడల శిక్షణకు ప్రాధాన్యమి స్తున్నామని ప్రిన్సిపాల్ విజయ తెలిపారు. మ్యూజిక్ టీచర్ ఉంటే మరింత మెరుగ్గా సంగీత సాధన చేయగలుగుతారని ఆమె చెప్పారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ చేర్పించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపించరన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టుపల్లి సన్యాసిరావు, లొడగల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ సవాళ్లకు సిద్ధం కావాలి

ఈ సందర్భంగా ఇండియన్ నేవీ మెరిటైమ్ సెక్యూరిటీ స్ట్రాటజీ-2026 (ఐఎన్ఎంఎస్ఎస్2026)ను విడుదల చేశారు. దేశ ప్రయోజనాలను కాపాడేందుకు రాబోయే దశాబ్దానికి సంబంధించి నౌకాదళ వ్యూహాలను ఈ పత్రంలో పొందుపరిచారు. అదనంగా, రక్షణ పరిశోధన, సామర్థ్య అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యంపై సాగర్ మంథన్ వేదికలో చర్చలు నిర్వహించారు.

## విశాఖ రైల్వేస్టేషన్‌లో రాపిడో పికప్ సౌకర్యం ప్రయాణికులకు పెద్ద ఊరట




ఆలస్యాలను తగ్గించేందుకు ఈ ప్రత్యేక పికప్ జోన్ ఏర్పాటు చేశారు. దీంతో ప్రయాణికులు స్టేషన్‌కు చేరుకున్న వెంటనే రైడ్ పొందగలుగుతారు. మహిళా ప్రయాణికులకు మహిళా డ్రైవర్ల ఎంపిక, వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ చర్య చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సదుపాయానికి మంచి స్పందన లభిస్తే వాల్టేర్ డివిజన్ పరిధిలోని ఇతర రైల్వే స్టేషన్లలో కూడా అమలు చేసే అవకాశం ఉందని రాపిడో ప్రతినిధులు తెలిపారు.

## విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్‌ని కలిసిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ను శుక్రవారం కలెక్టరేట్ చాంబర్లో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా నియోజవర్గం సంబంధించిన పలు అంశాలను వివరించడంతో పాటు నియోజవర్గం అభివృద్ధికి సహకరించాలని కోరారు .అదే విధంగా పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయడానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా విశాఖ నగరం విచ్చేసిన కలెక్టర్ గారికి శాలువా వేసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమినేతలు పాల్గొన్నారు.

## వార్డుల పెంపులో పొరపాట్లకు తావివ్వొద్దు!

- పైరవీలు,సిఫారుసులకు అధికారులు బలికాకూడదు
- వైసీపీ హయంలో అశాస్త్రీయంగా జరిగాయి - వార్డులు విభజన శాస్త్రీయంగా జరపాలి!
- జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్‌కు టౌన్ ప్లాన్ ఓపెన్ ఫోరంలో జనసేన నేత పీతల మూర్తి యాదవ్ వినతి

**విశాఖపట్నం,ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



వార్డుల పెంపు, విభజన అంశాల్ని శాస్త్రీయంగా, వివాదాలకు తావు లేకుండా జరపాలని జనసేన నేత, మాజీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జీవీఎంసీ పట్టణ ప్రణాళికా అధికారి ఎ.ప్రభాకర్ రావు కి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం లో శుక్రవారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఏపీ ప్రభుత్వం నిర్ణయం మేరకు జీవీఎంసీలోని వార్డుల సంఖ్యను 98నుంచి 120కి పెంచనున్నారని, 2011 సంవత్సరం జనాభా లెక్కల ప్రాతిపదికన వార్డుల విభజన, కొత్త వార్డుల ఏర్పాటు జరగనుందని గుర్తు చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జీవీఎంసీ పరిధిలో సుమారు 25లక్షల ప్రాతిపదికగా సగటు జనాభా, ప్రతి వార్డులోనూ సగటున 14,250 నుంచి 17,400వరకు జనాభా ఉండేలా సమతుల్యతను పాటించాల్సిందేనన్నారు. అయితే జీవీఎంసీ పరిధిలో వార్డుల పెంపు, విభజన రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు కాకుండా పైరవీలు, సిఫార్సుల ఆధారంగా అశాస్త్రీయంగా జరుగుతుందనే విమర్శలొస్తున్నాయని మూర్తి యాదవ్ ఆరోపించారు. పలువురు చోటా నాయకులు తమకునుగుణంగా, అనుకూలంగా వార్డుల విభజన చేయాలంటూ ఇప్పటికే అధికారులు, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెస్తున్నట్టు తనకు తెలిసిందన్నారు. అలా చేస్తే అధికారులకు ఇబ్బందులు తప్పవన్నారు. వైసీపీ హయాంలో అశాస్త్రీయంగతంలో వార్డుల విభజన సక్రమంగా జరగలేదని మూర్తి యాదవ్ ఆరోపించారు. తద్వారా ఒక వార్డులో ఎక్కువ, మరోచోట తక్కువ అయ్యిందన్నారు. ఒకే ప్రాంతంలో సగం, ఒక వార్డులో మిగిలిన సగం, మరో వార్డులో ఉండేదని, 2021లో అప్పటి వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా, అరాచకంగా ఆ పార్టీ నేతల స్వార్థం, సిఫారుసుల మేరకు వార్డుల విభజన పూర్తి చేసిందని ఆరోపించారు. దాని కారణంగా గత పాలకవర్గం ఎన్నో ఇబ్బందులెదుర్కొందని గుర్తు చేశారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, జనాభా లెక్కల సగటు ప్రాతిపదికన రహదారులు, కాలనీలు ఒకే వార్డులో ఉండేలా ఎన్యుమరేటెడ్ బ్లాక్స్ ఆధారంగానే వార్డుల విభజన చేయాలని ఆయన కోరారు. ఆ విధంగా చేయని పక్షంలో సమస్యలు తలెత్తి కోర్టుల్ని ఆశ్రయించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదే జరిగితే సిఫారుసులు చేసిన నేతలు తప్పుకొని, అధికారులే సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. వార్డుల విభజన శాస్త్రీయంగా, నిష్పక్షపాతంగా, రాజకీయ పైరవీలు, ప్రలోభాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా జరపాలంటూ అభ్యర్థించారు. దాని వల్ల అన్ని వార్డులకూ పరిపాలనా సౌలభ్యంలో భాగంగా మౌలిక వసతులు, రహదారులు, నీటి సరఫరా, పారిశుద్ధ్య వ్యవస్థలు మెరుగుపరచడం, సమాంతరంగా అభివృద్ధి చేసేందుకు అవకాశముంటుందన్నారు. పొరపాట్లకు తావివ్వకుండా వార్డుల విభజన పూర్తి చేయాలన్నారు.

## జలం.. జీవం థీమ్‌తో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**

జలం... జీవం" థీమ్‌తో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. నీటి సంరక్షణ, నీటి వనరుల సమర్థ వినియోగం, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలుగా భావించి, అన్ని శాఖలు కార్యాచరణను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థల పునరుద్ధరణ, చెరువులు, కాలువలు, ఇతర నీటి వనరుల శుభ్రత, గ్రేవాటర్ నిర్వహణ వ్యవస్థల విస్తరణ, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, ఇతర ప్రజా సంస్థల్లో నీటి వినియోగంపై ఆడిట్ నిర్వహించాలని, నీటి సంరక్షణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమ అమలు పురోగతిని ఫోటోలు, వీడియోలు, గణాంకాలతో నమోదు చేసి శీతిశీతి యాప్ ద్వారా సమర్పించాలని సూచించారు.

## గ్రేటర్ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 43 వినతులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 43 వినతులు స్వీకరించారు. శుక్రవారంజీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ కేతన్ గార్గ్, సీసీపీ ప్రభాకర్ లు ఆ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించే2దుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 43 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 06, ఈస్ట్ జోన్ కు 09, సౌత్ జోన్ కు 02, నార్త్ జోన్ కు 08, వెస్ట్ జోన్ కు 05, పెందుర్తి జోన్ కు 11, గాజువాక జోన్ కు 01, మెయిన్ ఆఫీస్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రజలకు,తమ్ముళ్లు నిత్యం అందుబాటులో ఉండాలి

*- ప్రతి గడపకు సంక్షేమ కార్యక్రమాలు తీసుకు వెళ్లి ప్రజల మనసు గెలుచు కోవాలి*

*- విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం పిలుపు*

**విశాఖపట్నం, ఏప్రిల్ 17. ప్రభాతవార్త**

మనపై నమ్మకం ఉంచి తెలుగు దేశం పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి పని చేసి పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరాం కోరారు. శుక్రవారం నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఇటీవల క్రొత్తగా నియమితులైన టీడీపీ కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిత్యం కష్టపడి పనిచేయాలన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేటట్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ మాట్లాడుతూ టీడీపీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడూ పదవులు వస్తూనే ఉంటాయని, పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే వారిని పార్టీ అధిష్టానం ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోమ్ లోన్ సెంటర్-2 (18241), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

(రూల్-8(1) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది 09.02.2026 నాటికి మొత్తం రూ.39,66,132/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల నూట ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత/లు: **శ్రీ సనాతి గౌరీ ప్రసాద్, తండ్రి: సనాతి లక్ష్మణరావు,** ఫ్లాట్ నెం.704, 6వ అంతస్తు, బ్లాక్ 'బి', నోవస్ ఫ్లోరెన్స్ విలేజ్, గంగవరం పోర్ట్ రోడ్, కణితి, గాజువాక, విశాఖపట్నం 530044. **మరొక చిరునామా:** డి.నెం: 9-9-20, జోగవానిపాలెం, న్యూ గాజువాక, విశాఖపట్నం - 530026 వారిని కోరుతూ **తేది 09.02.2026 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **13.04.2026 న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **తేది 09.02.2026 నాటికి మొత్తం రూ.39,66,132/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల నూట ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ జమలు ఉన్నచో వాటిని తగ్గింపబడును.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు:**

విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గాజువాక సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, గాజువాక మండలం, కణితి గ్రామం, సర్వే నెం. 305/11, 307/1A, 287/5 & 305/12 లో 9014.62 చ॥గ॥ లేదా 7537.394 చ॥మీ॥ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు: తూర్పు:** పోలమాంబ ఎలక్ట్రికల్ & ఇంజనీరింగ్ వర్క్స్‌కు చెందిన భూమి, **దక్షిణం:** గంగవరం పోర్ట్ రోడ్, **పడమర:** అంకమ్మ ఇండస్ట్రీస్ మరియు పోలమాంబ ఎలక్ట్రికల్ & ఇంజనీరింగ్ వర్క్స్‌కు చెందిన భూమి, **ఉత్తరం:** డాక్‌యార్డ్ ఎంప్లాయీస్ లేఅవుట్‌కు చెందిన భూమి.

పైన తెలిపిన మొత్తం విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 66 చ॥గ॥ లేదా 55.184 చ॥మీ॥ల విస్తీర్ణంతో "నోవస్ ఫ్లోరెన్స్ విలేజ్" లో ఆరవ అంతస్తులో 2241 చ॥అ॥ విస్తీర్ణం (అన్ని ఉమ్మడి ఏరియా మరియు బాల్కనీలతో సహా) గల రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. బి-704 మరియు సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లో 120 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో ఫ్లాట్ కలదు. **హద్దులు: తూర్పు:** శూన్యాకాశం, **దక్షిణం:** శూన్యాకాశం/ఫ్లాట్ నెం.బి-706, **పడమర:** ఉమ్మడి వరండా, **ఉత్తరం:** శూన్యాకాశం/ఫ్లాట్ నెం.బి-702.

తేది : 13.04.2026
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# విశాఖ నుంచి బయలుదేరే రైళ్ల సమయాల్లో మార్పులు
## -జూన్ 18 నుంచి అమలు

విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో టెర్మినల్ పరిమితులను దృష్టిలో ఉంచుకుని రైళ్ల రాకపోకలను సక్రమంగా నిర్వహించడం, సమయపాలనను మెరుగుపరచడం, ప్రయాణికుల సౌకర్యాన్ని పెంచడం కోసం వాల్టేర్ డివిజన్ కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖ నుంచి బయలుదేరే కొన్ని రైళ్ల సమయాలను సవరించింది. ఈ కొత్త సమయాలు జూన్ 18, 19 నుంచి అమల్లోకి రానున్నాయి.

**సవరించిన రైళ్ల సమయాలు**

ట్రైన్ నం.18503 విశాఖపట్నం-సాయినగర్ శిర్డీ ఎక్స్‌ప్రెస్ (ప్రతి గురువారం) జూన్ 18 నుంచి ఉదయం 08:20 బదులు 08:15గంటలకు బయలుదేరుతుంది. ట్రైన్ నం.12803 విశాఖపట్నం-హజ్రత్ నిజాముద్దీన్ స్వర్ణజయంతి ఎక్స్‌ప్రెస్ (ప్రతి సోమ, శుక్రవారాల్లో) జూన్ 19 నుంచి 08:20 బదులు 08:15 గంటలకు బయలు దేరుతుంది. ట్రైన్ నం.12739 విశాఖపట్నం-సికింద్రాబాద్ గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ (ప్రతి రోజూ) జూన్ 18 నుంచి రాత్రి 08:40 బదులు 08:35 గంటలకు బయలుదేరుతుంది.

**ప్రయాణీకులకు సూచనలు..**

ఈ రైళ్ల బయలుదేరే సమయాలు ప్రస్తుత షెడ్యూల్‌తో పోలిస్తే 5 నిమిషాల ముందుకు మార్చినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు ప్రయాణానికి ముందు పబ్లిక్ టైమ్ టేబుల్ (పిటీటీ), ఎన్టీఈఎస్ యాప్ లేదా యూనిఫైడ్ హెల్ప్‌లైన్ నంబర్ 139 ద్వారా తాజా సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

# రెండు కేంద్రాలలో పోషణ పక్వాడ మహోత్సవాలు

ఆనందపురం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



ఆనందపురం మండలం లోని కనమాం, పొడుగుపాలెం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లిదండ్రులకు, గ్రామ స్తులకు ఆరోగ్యకరమైన ఆహా రంపై అవగాహన కలిగించారు. పిల్లలకు ఇచ్చే జంక్ ఫుడ్‌కు బదులుగా ఆరోగ్య కరమైన ఇంటి వంటకాలు చేసి ఇవ్వాలని సూచించారు. అధిక చెక్కర, నూనె, ఎక్కు వ ఉప్పు పదార్థాలు ఉండే ఆహారం తీసుకోవడం వలన వచ్చే ఆరోగ్య సమస్యలు కోసం వివరించారు. పిల్లలు మొబైల్, టీవిని ఎక్కువ సమయం చూడటం వలన కంటి చూపు, మెదడు అభివృద్ధిపై చెడు ప్రభావం పడుతుందని స్క్రీన్ టైమ్ తగ్గిం చి, వారితో లోపల, బయట ఆటలు ఆడించటం వలన పిల్లల మెదడు అభివృద్ధి జరుగుతుందని తెలియచేశారు. ఐసీడీస్ ప్రాజెక్టు సీడీపీఓ ఎం.శ్రీదేవి, సెక్టార్ సూపర్వైజర్లు రత్నం, శిరీషా, అంగన్వాడీ కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# మర్రిపాలెం చుట్టూ పక్కల ప్రాంతాలలో నేడు పవర్ కట్

మాధవధార, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్‌లో ఎయిర్ పోర్ట్, రాజీవ్ నగర్, కరసా,మాధవధార ఉడా కాలనీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు, విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్-2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో లక్ష్మీ నగర్,జాకీర్ హుస్సేన్ నగర్, సాయి నగర్, పార్వతి నగర్, అంబేద్కర్ కాలనీ, మాధవధార, ఆర్టీవో ఆఫీస్ రోడ్డు, ఈస్ట్ పార్క్ రోడ్, పంజాబ్ హోటల్ జంక్షన్, గాంధీనగర్, వాటర్ ట్యాంక్ రోడ్, ఎన్ఏడి జంక్షన్, మాధవధార ఉడా కాలనీ, ఓల్డ్ కరాస, న్యూ కరాసలో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.





















# 50వ వార్డులో బీజేపీ ఫ్లెక్సీ చించివేత
## వరుసగా మూడు నెలల్లో మూడోసారి బ్యానర్లను చించేసారని బిజెపి మహిళా నేత బగాది శ్యామల ఆవేదన

మాధవధార, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

జీవీఎంసీ 50వ వార్డు తేన్నేటి నగర్ మెయిన్ రోడ్‌లో ఏర్పాటు చేసిన బిజెపి విశాఖ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బగాది శ్యామల బ్యానర్‌ను గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చించివేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే గడిచిన మూడు నెలల్లో ఈ విధంగా మూడోసారి చించేసారని ఫిబ్రవరి, మార్చి నెలలో రెండుసార్లు గురువారం రాత్రి మరోసారి చించేశారని ఇటువంటి ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆమె తెలిపారు. గతంలో ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి దుస్సంఘటనలకు పాల్పడుతున్నారా లేకపోతే మరేదైనా దురుద్దేశంతో ఇటువంటి దుస్సంఘటనలకు పాల్పడుతున్నారా అనే విషయం తెలియడం లేదని,ప్రజలకు ఆకర్షణగా ఉన్న బ్యానర్‌లను చూసి ఓర్వ లేక ఇటువంటి సంఘటనలను చేస్తున్నారని ఈ విషయంపై బిజెపి జిల్లా అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని శ్యామల అన్నారు. రాజకీయాల్లో ఈ విధంగా బ్యానర్లు చింపుకోవడం సబబు కాదని పలువురు రాజకీయ నాయకులు అంటున్నారు.అయితే పండుగల సమయాలలో బ్యానర్లు ఏర్పాటు సహజమేనని కానీ సుదీర్ఘకాలంగా రోడ్లపై బ్యానర్లు ఉంచడమేంటని పలువురు విమర్శలు కూడా చేస్తున్నారు.

# అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి..
## 50వ వార్డులో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు -సుమారు 50మంది పార్టీ నాయకులు, కార్యకర్తలను సత్కరించిన బగాది శ్యామల

మాధవధార, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



విశాఖ జిల్లా బీజేపీ మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బగాది శ్యామల ఆధ్వర్యంలో మాధవధారలో శుక్రవారం అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పరశురామరాజు,నార్త్ బీజేపీ ఇంచార్జ్ సురేష్ బాబు, విశాఖ జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు నాదెళ్ల జ్యోతి పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరశురామరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన అంబేడ్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిరంతరం శ్రమించారన్నారు. అంబేడ్కర్ జీవితం సామాన్య స్థితి నుండి అత్యున్నత స్థాయికి ఎదిగిన స్పూర్తిదాయక ప్రస్థానమన్నారు. అంబేడ్కర్ గొప్ప సామాజిక సంస్కర్త, న్యాయవాది, ఆర్థికవేత్త అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు.దేశవ్యాప్తంగా 10 రోజులపాటు ఈ జయంతి వేడుకలను జరుపుతున్నారన్నారు. సురేష్ బాబు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను దేశ ప్రధాని నరేంద్ర మోడీ కొనసాగిస్తున్నారని కొనియాడారు. నాదెళ్ల జ్యోతి మాట్లాడుతూ అంబేడ్కర్ అడుగు జాడల్లో నడుచువాలన్నారు.అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంలో మహిళలకు కల్పించాల్సిన హక్కులను భారతీయ జనతా పార్టీ కల్పిస్తుందన్నారు. "నారీశక్తీ వందన్ అధినీయం" ద్వారా మహిళలకు 33% రిజర్వేషన్ అమలులోకి తేనున్నట్టు తెలిపారు.రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ మన దేశానికి ఎనలేని సేవలు అందించి బడుగు బలహీన వర్గాల పేద వర్గాల అందరికీ కూడా సమ న్యాయం కల్పించేలా రాజ్యాంగ సవరణలో ఎన్నో పొందుపరిచారని జిల్లా బీజేపీ మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బగాది శ్యామల అన్నారు.ఈరోజు ఆయన మన ముందు లేకపోయినా మన గుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికీ నిలిచి ఉంటారని శ్యామల కొనియాడారు. సుమారు 50 మంది బిజెపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు,మహిళలకు శ్యామల చేతుల మీదుగా సత్కరించి చిరు జ్ఞాపికను అందజేశారు. బిజెపి సీనియర్ నాయకుడు బొత్స సురేష్,బిజెపి జనతా వారిది కో కన్వీనర్ మూల వెంకటరావు,మాజీ కార్పొరేటర్ గజపతిరావు,సీనియర్ నాయకులు నాగరాజు, 50వ వార్డు బిజెపి అధ్యక్షులు కూన వెంకట్రావు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టాలి : జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమకుమార్

ఆరిలోవ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన ఎంఈఓల సమావేశంలో డిఈ ఓ.ప్రేమకుమార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్స్ కొరకు ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ఎంఈఓలు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో కృషి చేసి, ప్రత్యేక కార్యాచరణ ద్వారా అడ్మిషన్స్ గణనీయం గా పెంచాలని,దీనికోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా బడి పిలుస్తోంది పోస్టర్ను, కరపత్రాన్ని గురువారం కలెక్టర్ ద్వారా విడుదల చేసి నేడు పాంప్లెట్స్‌ను ఎంఈఓల ద్వారా మండలాలకు పంపించారు. సర్వ శిక్ష అభియాన్ ఏపీసి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ద్వారా 17వ తారీఖు నుండి 23 వరకు విద్యావారోత్సవాలు నిర్వహించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ సోమేశ్వర్ రావుతో పాటు వివిధ మండలాల ఎంఈఓలు, ఎస్ఎస్ఏ సెక్టోరియల్ అధికారులు అడివివరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇమంది పైడిరాజు పాల్గొన్నారు.

# భావితరాలకు అంబేద్కర్ ఆశయాలే దిక్సూచి : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

గాజువాక, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. జీవీఎంసీ 72వ వార్డు చిన గంట్యాడ ఎస్సీ కాలనీలో అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, దళితుల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. గతంలో జి.ఎం.సి. బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌గా గౌరవించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజాన రామారావు, గాజువాక తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కాతా బాలకృష్ణ, శిరట్ల వాసు, మాధవరావు, మురళి, యజ్ఞప్రియ, ఉషారాణి, సత్యారావు, కరణం రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ ముఖ్య నాయకుల సమావేశం

విశాఖపట్నం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

వైసిపి కి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీమంత్రి కురసాల కన్నబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం వైసిపి కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కురసాల కన్నబాబు మాట్లాడుతూ.. పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని త్వరితగతిన వార్డు , సచివాలయ కమిటీలను పూర్తి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని నాయకులుకు కార్యకర్తలకు సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి సమిష్టిగా పని చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్ ,మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాని ,విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ లు మజ్జి శ్రీనివాసరావు , జగ్గుపల్లి సుభద్ర ,అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్ , శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి , సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్ ,పెట్ల ఉమాశంకర్ గణేష్ ,మొల్లి అప్పారావు , తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య ,శోభ హైమవతి , నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సౌలభ్యంగా వార్డుల విభజన జరగాలి

గాజువాక,ఏప్రిల్ 17,ప్రభాతవార్త

జీవీఎంసీ వార్డుల విభజన, జనాభా గణన ప్రజల సౌకర్యార్థం సాగాలని ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ కోరారు. శుక్రవారం ప్రజాసంఘాల నాయకులతో కలిసి జోనల్ కమిషనర్ మనీషా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. 79, 85 వార్డుల పరిధిలోని అగనంపూడిని ఒకే వార్డుగా ఉంచాలని, నివాసం ఉన్న చోటే ఓటు హక్కు కల్పించాలని విన్నవించారు. దీనిపై జెడ్సీ స్పందిస్తూ ఈ అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. మే 1 నుంచి 30 వరకు ఇంటింటికీ వచ్చి జనాభా గణన వివరాలను పరిశీలిస్తారని, ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కడిమి హనుమంతరావు, బొండా ఈశ్వరరావు పాల్గొన్నారు.

# నేడు అగనంపూడి పరిసరాల్లో విద్యుత్ కోత

గాజువాక,ఏప్రిల్ 17,ప్రభాతవార్త

మంగళపాలెం సబ్‌స్టేషన్, అగనంపూడి ఇండోర్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ లైన్ నిర్వహణ పనుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు డొంకాడ, బీసీ కాలనీ, కొండయ్యవలస, సాయినగర్, దానబోయినపాలెం, తలారివానిపాలెం, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతం, పెద్దమడక, పినమడక, గల్లవానిపాలెం, 60 అడుగుల రోడ్డు, శనివాడ, పాత అగనంపూడి, శాంతినగర్, దువ్వాడ సెక్టార్ 1, 2, మంగళపాలెం, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ, వేదుళ్ల నర్వ, గంగవరం, శెట్టివానిపాలెం, లంకివానిపాలెం, నంగినారపాడు, వి.కొత్తూరు, అజనగిరి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కాసింకోట డివిజన్ ఈఈ పి.మురళీకృష్ణ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# కుర్రపల్లి కాలనీ అంగనవాడీ కేంద్రంలో ఘనంగా పోషణపక్వాడా కార్యక్రమం

పద్మనాభం,ఏప్రిల్ 17, ప్రభాతవార్త



మండలంలో కుర్రపల్లి కాలనీలో ఉన్న అంగనవాడీ కేంద్రంలో అంగనవాడీ సూపరవైజర్ పార్వతీ ఆధ్వర్యంలో శుక్రవారం పోషణపక్వాడా కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారిణి జ్ఞానవేణి ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడతూ బజారులలో లభ్యమవుతున్న హానికరమైన ఆహారపదార్థాలను పెట్టి పిల్లల ఆరోగ్యంను పాడు చేయ వద్దని ఆమె సూచించారు. ఇంటిలో ఉన్న చోడిపిండి, కోడిగుడ్లుతో తయారు చేసిన ఆహార పదార్థాలను పెట్టాలని చెప్పారు. అలాగే రెడ్డిపల్లి ఎస్సి కాలనీలో ఉన్న అంగనవాడీ కేంద్రంలో కాళాజాత కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ నగేష్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మే 17న 'జేసీఐ వైభవం' సమ్మేళనం



గాజువాక,ఏప్రిల్ 17,ప్రభాతవార్త

జేసీఐ దక్షిణ భారతదేశ విభాగం ఆధ్వర్యంలో మే 17న ఋషికొండలో 'జేసీఐ వైభవం' సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ గోడ పత్రికను బీజేపీ రాష్ట్ర మీడియా పానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు ఆవిష్కరించారు. జేసీఐ వైస్ ప్రెసిడెంట్ బొత్స దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో సుమారు 200 మంది ప్రతినిధులు పాల్గొంటారని నిర్వాహక కమిటీ అధ్యక్షురాలు సునీత దిలీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టా పద్మ, ములకలపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లుపై హర్షం
## మహిళలకు జగన్ ప్రభుత్వం అపూర్వ ప్రాధాన్యత: మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి



విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :

పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం పై మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ప్రతిపాదన వచ్చినప్పటి నుంచి మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. జగన్ ప్రభుత్వం మహిళలకు రాజకీయంగా అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని, డిప్యూటీ సీఎం సహా పలు కీలక పదవులు మహిళలకు కల్పించిందని పేర్కొన్నారు. అలాగే 'అమ్మ ఒడి', డ్వాక్రా రుణమాఫీ వంటి పథకాల ద్వారా మహిళలకు సంక్షేమం అందించిందన్నారు. జగన్ పాలనలో మహిళల భద్రతకు 'దిశా యాప్', 'దిశా చట్టం' వంటి చర్యలు తీసుకున్నారని చెప్పారు. మహిళా సంక్షేమంపై చర్చకు సిద్ధమని, ప్రతిపక్షాలను సవాల్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందితే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ లభిస్తుందని ఆమె తెలిపారు.

# 20 నుంచి సుగంధ జల కళాభిషేకం సేవ ప్రారంభం
## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శన టికెట్ల ధర రూ.200

విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



బురుజుపేటలో వున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో వైభవంగా కొత్త సేవలను ప్రారంభిస్తోంది. అమ్మవారి దర్శనానికి రూ.200 టికెట్‌ను అమలు చేస్తూ, భక్తులకు ప్రత్యేకంగా "సుగంధ జల కళాభిషేకం" సేవను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు దేవస్థానం ఈఓ శోభారాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సేవ ద్వారా భక్తులు అమ్మవారిని అభిషేకించుకునే అవకాశం పొందనున్నారు. 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఈ ప్రత్యేక సేవ కార్యక్రమం ప్రారంభం కానుంది. భక్తులు ఈ సేవలను వినియోగించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందాలని దేవస్థానం ఈఓ సూచించారు.















## ఆర్వీఎస్ నగర్ చిన నూకాలమ్మవారిని దర్శించుకున్న ఎంవిఆర్..



అనకాపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

అనకాపల్లి మండల పరిధిలోని ఆర్వీఎస్ నగర్ ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయింది. స్థానిక గ్రామ ప్రజలు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ చిన నూకాంబిక అమ్మవారి నెల పండుగ మహోత్సవాలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన భక్తుల కోలాహలం మధ్య ఘనంగా ప్రారంభమైంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ప్రముఖ నాయకులు, ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) విచ్చేశారు. ఆయన రాకతో గ్రామంలో సందడి నెలకొంది. ఆర్వీఎస్ నగర్ కమిటీ సభ్యులు ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికి, శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అమ్మవారిని ఎంవిఆర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంవిఆర్ మాట్లాడుతూ నూకాంబిక అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామానికి శుభం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆయన స్వయంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ఎంతో క్రమశిక్షణతో అన్నప్రసాదాన్ని అందజేశారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఎంవిఆర్ యువసేన సభ్యులు గ్రైపూరి రాజు, ఏపూరి వాసు, కోరుకొండ వాసు, గాలి శ్రీను, సత్తి మణికంఠ లతో గంటా సూరిబాబు. సుంకరం బాబ్జి పాటు ఆర్వి ఎస్ నగర్ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వంటింట్లో మహిళలు గ్యాస్ వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### అగ్నిమాపక అధికారి నాగేశ్వరరావు



అనకాపల్లి రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మహిళలు వంట చేసే సమయంలో సంభవించే అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనకాపల్లి అగ్నిమాపక అధికారి పి.నాగేశ్వరరావు సూచించారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 4వ రోజు శుక్రవారం స్థానిక వుడ్ పేటలో ఉంటున్న లక్ష్మీ ప్యారడైజ్ అపార్ట్మెంట్ నందు నివసిస్తున్న ప్రజలకు (ఇంటిలో జరుగు) అగ్ని ప్రమాదాల మీద అవగాహన సదస్సు నిర్వహించి ప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించి కరపత్రాలు అందజేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మహిళలందరికీ అగ్ని ప్రమాదాల మీద అవగాహన సదస్సు నిర్వహించి ప్రాథమిక దశలో అగ్ని ప్రమాదాలు సంభ వించినప్పుడు ఏ విధంగా ఆ ప్రమాదాలు అరికట్టవచ్చు, అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకొనే పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు వంటింట్లో గ్యాస్ వినియోగం పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా వంట చేసే సమయంలో సెల్ఫోన్లో మాట్లాడరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది కే లక్ష్మణరావు, ఎన్ సత్యప్రసాద్, ఎస్.నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాకాశి వీధి నూకాంబికని దర్శించుకున్న జనసేన నేత రామ్‌కి



అనకాపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

స్థానిక తాకాశి వీధిలో కొలువై ఉన్న శ్రీ నూకంబిక అమ్మవారి నెల పండుగ అమావాస్య సందర్భంగా శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమర శెట్టి రామ్కి అమ్మవారి ప్రత్యేక పూజలు చేసి భారీ అన్న సమారాధాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాకాసి రాజేష్, ఆలయ వ్యవస్థాపక, ధర్మకర్త, తాకాశి కన్నబాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ తాకాసి కిషోర్, తాకాశి వీధి పెద్దలు, ఉత్సవ కమిటీ, సభ్యుల, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, పాల్గొన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## పోలిసెట్ పరీక్ష సక్రమంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్

అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 17, ప్రభాతవార్త



పాలిటెక్నిక్ విద్య ప్రవేశం కొరకు ఈనెల 25న శనివారం నిర్వహించనున్న పోలిసెట్ పరీక్ష సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, అనకాపల్లి జిల్లా సమన్వయకర్త ఐవిఎస్ఎస్ శ్రీనివాస్‌లో అధికారు లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ హాల్లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులందరికీ పోలిసెట్ పరీక్ష నిర్వహణ గురించి పలు సూచనలు చేసి సక్రమంగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆదేశించారు. అనకాపల్లి జిల్లా పట్టణం మొత్తం 17 పరీక్ష కేంద్రాల్లో అనకాపల్లిలో 6664 మంది విద్యార్థిని విద్యార్థులు, నర్సీపట్నంలో 2749 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రానికి 9గంటలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులతోపాటు హాల్ టికెట్, పెన్, పెన్సిల్, ఎరేజర్ తెచ్చుకోవాల్సి ఉంటుందన్నారు. తీవ్రమైన వేసవి ని దృష్టిలో పెట్టుకొని పరీక్ష కేంద్రానికి ముందుగానే చేరుకోవాలని, హాల్ టికెట్ నెట్లో డౌన్లోడ్ చేసుకొని ముందుగానే పరీక్ష కేంద్రానికి వచ్చి సరిచూసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గంధ అమావాస్య జాతర.. పోటెత్తిన భక్తులు



(నక్కపల్లి/ అడ్డురోడ్డు, ప్రభాతవార్త)

మండలం ఉద్దండపురం గ్రామంలోని గంధ అమావాస్య సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో నూకాలమ్మ మరిడిమాంబ అమ్మవార్ల జాతర అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం విశేష పూజల అనంతరం అమ్మవారిని దర్శనానికి అనుమతించారు. నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్. రాయవరం మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ముడుపులు మొక్కుబడులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శనానికి రావడంతోక్యూలైన్లు, టెంట్లు ఏర్పాటు చేసి కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం జరగకుండా చర్యలు చేపట్టారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆలయ నిర్వహణ కమిటీ పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు మజ్జిగ పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జాతీయ రహదారి పక్కనే ఆలయం ఉండడంతో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సిఐ జూరెడ్డి మురళి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పండగ సందర్భంగా నూకాలతల్లి, మరిడిమాంబ అమ్మవార్లను మాజీ శాసనసభ్యులు, పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు, రాష్ట్ర కార్యదర్శి, విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం పరిశీలకులు వీసం రామకృష్ణ, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, నక్కపల్లి మండలం పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు, మాజీ సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చల రాజు, పొడగట్ల పాపారావు, పొడగట్ల సూరిబాబు, తల్లా భార్గవ్ తదితరులు దర్శించుకున్నారు.

## జీవీఎంసీ మోడల్ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్య

### పోస్టర్ ఆవిష్కరించిన బీజేపీ నేత ఎంవిఆర్

అనకాపల్లి ఏప్రిల్ 17ప్రభాతవార్త

జీవీఎంసీ మోడల్ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని బిజెపి నేత ముత్యాల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కార్యాలయంలో ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమామహేశ్వరరావు ఇతర ఉపాధ్యాయులతో ఎంవిఆర్‌ని కలిశారు. మీ పిల్లల భవిష్యత్తు కోసం- జీవీఎంసీ మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఉత్తమ ఇంగ్లీష్ మీడియం విద్య అనే కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. నాణ్యమైన విద్య-ఉజ్వల భవిష్యత్తు కోసం సరైన అడుగు అనే కార్యక్రమంలో భాగంగా తమ స్కూల్‌కి పాఠశాల డెవలప్మెంట్ రావాలని ఆహ్వానించారు. ఉపాధ్యాయులు డి లావణ్య, కే దేవి, ఆర్ఎస్ నాయుడు, కే లలిత, కే శివ శంకర్ పాల్గొన్నారు.



## జిడిఎస్ ఉద్యోగులపై సూపరింటెండెంట్ అధికార దుర్వినియోగం

### మహిళా ఉద్యోగికి అయిదు నెలలుగా జీతం నిలుపుదల..!

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)

అనకాపల్లి డివిజన్‌లో జిడిఎస్ ఉద్యోగులపై సూపరింటెండెంట్ అధికారదుర్వినియోగం, బెదిరింపులు, మానసిక వేధింపులు పరాకాష్టకు చేరుకున్నాయి. ప్రభుత్వ సేవా నియమావళిని బేఖాతరు చేస్తూ, ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నారు. గత సంవత్సరం డిసెంబరు 11న నక్కపల్లి ఎస్.ఓ పరిధిలోని రాజయ్యపేట బి.ఓలో నిర్వహించిన ఇన్స్పెక్షన్ సందర్భంగా, సంబంధిత మహిళా బీపీఎంను బహిరంగంగా అవమానిస్తూ, "నీ బి.ఓలో వర్క్ లేదు... వర్క్ ఉంటేనే నీకు జీతం ఇవ్వబడుతుంది" అని అవహేళన చేయడమే గాక, "టార్గెట్లు, ఐపిపిబి అకౌంట్లు, ఇన్సూరెన్స్ పూర్తి చేయకపోతే జీతం పూర్తిగా ఆపేస్తాను" అని తీవ్రంగా బెదిరించారు. ఈ బెదిరింపులను కార్యరూపం దాల్చుతూ, బి.ఓ మార్పు జరిగే వరకు జీతం ఇవ్వబోమని చెప్పి, దాదాపు అయిదు నెలల పాటు జీతం నిలిపివేసారు. ఇది స్పష్టమైన అధికార దుర్వినియోగం, ఉద్యోగి హక్కులపై ఘోరమైన దాడి. ఇది మాత్రమే కాకుండా, వ్యక్తిగత కక్షతో బీపీఎం పై తప్పుడు ఆరోపణలు రాయించేందుకు గురువారం ఐపిఓ, మెయిల్ ఓవర్సీలు మరియు ప్రైవేట్ వ్యక్తులను ఉపయోగించి రాజయ్యపేట అంగన్వాడీ కార్యకర్త పైడితల్లి, జెడ్పీటీసీ కాసులమ్మను ఆ గ్రామ బిపిఎంపై వ్యతిరేకముగా అబద్ధపు వాంగ్మూలాలను ఇప్పించాలని చూడగా వారు ఎదురు తిరిగారు. గ్రామ ప్రజల వద్దకు వెళ్లి ఒత్తిడి చేయించారు. ప్రజలు అటువంటి అబద్ధపు వాంగ్మూలాలను తిరస్కరించడంతో, ఇతర గ్రామాలకు వెళ్లి కూడా అదే ప్రయత్నం చేయడం జరిగింది. అయినప్పటికీ ప్రజలు నిజం వైపే నిలబడ్డారు. ఇంకా అత్యంత తీవ్రంగా, "నీవు బీపీఎంగా పనికిరావు" అంటూ ఉద్యోగిని అవమానపరుస్తూ, ఎటువంటి న్యాయబద్ధమైన కారణం లేకుండా మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తెప్పించాలని డీఎం అండ్ హెచ్‌ఓకు లేఖ ఇచ్చారు. ఇది ఉద్యోగిని మానసికంగా కుంగదీసే ఉద్దేశంతో చేసిన చర్యగా స్పష్టమవుతోంది. ఇదే క్రమంలో, సిహెచ్ఎల్‌పురం మరియు కొండకర్ల బి.ఓలకు చెందిన బీపీఎంలు టార్గెట్లు సాధించలేదని కారణం చూపుతూ, వ్యక్తిగత కక్షతో నోటీసులు జారీ చేయడం కూడా వెలుగులోకి వచ్చింది. ఇది వ్యవస్థను నడపాల్సిన అధికారి, ఉద్యోగులను వేధించే విధంగా వ్యవహరిస్తున్నారనే దానికి నిదర్శనం. ఇదే అధికారి గతంలో కాకినాడ డివిజన్‌లో పనిచేసిన సమయంలో అనేకమంది జిడిఎస్ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసి, శాఖాపరమైన చర్యల అనంతరం అనకాపల్లి డివిజన్‌కు బదిలీ అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం అదే విధమైన వేధింపులు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితులు కొనసాగితే, జిడిఎస్ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగే పరిస్థితి ఏర్పడుతోంది. సంబంధిత అధికారిపై తక్షణమే ఉన్నత స్థాయి అధికారులు విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

ఎలమంచిలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలలో మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో జి గిరిజ 982 మార్కులు, ఎంపీసీ విభాగంలో ఎం దివ్య 974 మార్కులు సాధించారని, మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో కే కృష్ణవేణి 441 మార్కులు, ఎంపీసీ విభాగంలో ఆర్ వెంకటలక్ష్మి 442 మార్కులు సాధించారని అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా లెక్చరర్లు విద్యను బోధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో కెజిబివి పాఠశాలను ఏర్పాటు చేయాలి : ఎంపీపీ రాజాన శేషు

ఎలమంచిలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు మండలంలోని వనపర్తి గ్రామంలో సంపత్ సాయి పాఠశాల ఆవరణలో ఫౌండేషన్ లిటరసీ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రాజన్న సూర్య చంద్రశేఖర్ గిరిరావు డీఈఓను మర్యాదపూర్వకంగా కలిసి మండలానికి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ) ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు స్పందిస్తూ సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు సూర్యప్రకాష్, అరుణ్ కుమార్, మండల పరిషత్ పరిపాలనాధికారి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ గోపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



ఎలమంచిలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

పట్టణంలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైవి రమణ, ఉపాధ్యా యులు ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలలో ప్రవేశాలకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలల్లో అవలంబిస్తున్న అనేక కార్యక్రమాలను ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వా అందిస్తున్న ఉచిత పుస్తకాలు, బ్యాగ్, యూనిఫామ్, తల్లికి వందనం, పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, తదితర వాటిపై అవగాహన కల్పించారు. కొత్తపేట ఉన్నత పాఠశాలలో ఆలంబిస్తున్న స్మార్ట్ క్లాస్ రూమ్స్, ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు ఐ ఎఫ్ బి ప్యానల్స్ లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన, ఒకేషనల్ జాబ్ ఓరియంటెడ్ శిక్షణ తరగతులు, అత్యాధునికమైన ల్యాబ్లు, డ్రాయింగ్, క్రాఫ్ట్ ఎక్స్పోజర్ విజిట్, క్రీడలు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి, గడిచిన విద్యా సంవత్సరంలో శత శాతం ఉత్తీర్ణత, నో బ్యాక్ డే, పాఠశాల వార్షికోత్సవం వంటి అనేక సాంస్కృతిక కార్యక్రమాలను వివరించారు. వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంధ అమావాస్య వేడుకల్లో వైకాపా నాయకులు

అడ్డరోడ్డు, ప్రభాతవార్త



మండలంలోని ఉద్దండపురం గ్రామంలో గంద అమావాస్య వేడుకలు శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సీరం నరసింహమూర్తి పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, పొడగట్ల వెంకటేశ్వరరావు, బచ్చల రాజు తదితరులు దర్శించుకున్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై డ్రోన్ పర్యవేక్షణ



గొలుగొండ ఏప్రిల్ 17 ప్రభాతవార్త

గంజాయి అక్రమ రవాణా నిరోధించేందుకు డ్రోన్ ద్వారా మారుమూల గ్రామాల్లో నిర్వహిక్షణను రూరల్ సీఐ రేవతమ్మ పరిశీలనలో నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో నర్సీపట్నం డి.ఎస్. పిడి శ్రీనివాసరావు పర్యవేక్షణలో గంజాయిపై డ్రోన్ పర్యవేక్షణ నిర్వహించినట్లు ఎస్సై పి రామారావు తెలిపారు. మండలంలోని చీడిగుమ్మల, పాకలపాడు, పోలవరం, పుత్తడిగైరం పేట, ఎరకంపేట తదితర గ్రామాలలో గంజాయినీ అరికట్టడానికి డ్రోన్ ఎగరవేసి పరిశీలించమన్నారు. అక్రమ రవాణాలను నిరోధించేందుకే మార్మోల గ్రామాల్లో డ్రోన్ ఎగరవేసి క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. లింక్ రోడ్ లో ఉన్న గ్రామాలు వెంబడి తోటల్లో కలిగి ఇచ్చే ప్రమాదం ఉందని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డ్రోన్ సహాయంతో బహిరంగ ప్రదేశాల్లో గంజాయి మరియు మద్యం సేవించే వ్యక్తులు, అలాగే గంజాయి సాగు లేదా ఉత్పత్తి, రవాణా చేసే వారిని గుర్తించేందుకు ప్రత్యేక డ్రోన్ ఆపరేషన్ చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని, యువత తప్పుదారి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గంజాయి కొనుగోలు, అమ్మకం, నిల్వ లేదా రవాణా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మెరుగైన సమాజం కోసం ప్రజలు పోలీసులకు సహకరించి, కొత్త వ్యక్తులు అనుమానితులు కదలికలపై ఇటువంటి సమాచారం ఉన్న తక్షణమే పోలీసులకు తెలియజేయాలని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.




## పేటలోఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్



పాయకరావుపేట ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ఈగల్ ఐజిపి ఆకే రవికృష్ణ ఐపీఎస్, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు పాయకరావు పేట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ జి.అప్పన్న ఆధ్వర్యంలో పాయకరావుపేట స్టేషన్ సిబ్బంది, ఈగల్ టీమ్ పాయకరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోగల విద్యా సంస్థలకు 100 గజాల లోపు పొగాకు ఉత్పత్తులు, సిగరెట్స్, గుట్కా, విక్రయిస్తున్న ఐదు దుకాణాలను గుర్తించి వాటిపై కాప్తయాక్ట్ ప్రకారం జరిమానా విధించడమైనది. ఎవరైనా విద్యాసంస్థల సమీపంలో నిషేధిత పదార్థాలు విక్రయిస్తే వారిపై ఎన్ డిపిఎస్, కాప్త, చట్టాల కింద కఠిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా షాపు యజమానులకు విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో సిగరెట్స్ అమ్మడం వల్ల జరిగే అనర్థాలను వివరించి అవగాహన కల్పించడం జరిగింది.

## నేడు నక్కపల్లి మండల పరిషత్ సమావేశం

నక్కపల్లి, ప్రభాతవార్త

నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం మండల పరిషత్ అధ్యక్షురాలు ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరగనున్నదని ఎంపీడీవో కే.చలపతిరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సమావేశ మందిరంలో జరిగే ఈ సమావేశానికి మండల స్థాయిలో ఉన్న వివిధ విభాగాల అధికారులు సమాచారంతో హాజరు కావడమే కాకుండా ఏ ఒక్కరు గైర్హాజరు కాకుండా కృషి చేయాలని,ఎంపీటీసీ సభ్యులు పాల్గొనాలని కోరారు.

## అంగరంగ వైభవంగా శ్రీ నూకాంబిక అమ్మవారి గంధమావాస్య జాతర

ఎస్ రాయవరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నూకంబిక అమ్మవారి గంధమావాస్య జాతర శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు ఉదయం నుండి ఆలయమునకు చేరుకొని అమ్మవారి మ్రొక్కులు, ముడుపులు చెల్లించుకున్నారు. ప్రధాని కూడలి శతకం పట్టు నుండి అమ్మవారి ఘటాలను మేళ తాళాలు, డబ్బులు శక్తి వేషాలతో అమ్మవారి ఆలయం వరకు ఊరేగించారు. భక్తులకు ఎటువంటి అసౌక్యాలు కలగకుండా క్యూ లైన్‌ను ఏర్పాటు చేశారు. భక్తులకు మజ్జిగ, త్రాగునీరు పలు సేవా సంఘాలు ఏర్పాటు చేశాయి. ఎటువంటి అల్లర్లు తగాదాలు లేకుండా సీఐ ఎల్ రామకృష్ణ, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ముంగర్లపాలెంలో భూములు రీ సర్వే ప్రారంభం



గొలుగొండ ఏప్రిల్ 17 ప్రభాతవార్త

భూ రికార్డులను సమర్థవంతంగా తయారు చేసేందుకు రైతులకు తమ హక్కులను పూర్తి స్థాయిలో అందించే విధంగా రీ సర్వే ద్వారా నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కాకర నూకరాజు అన్నారు. ఏటి గైరంపేట పంచాయతీ శివారు ముంగర్లపాలెం రెవెన్యూలో రీసర్వేపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ రీసెర్వేను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూమి కార్డులను ఆధునీకరించినందుకే ప్రస్తుత భూ పరిస్థితులను గుర్తించి సరిహద్దులు నిర్ధారణ చేపడుతున్నామని అన్నారు. రైతులు దగ్గరుండి రిసర్వేణు సద్వినియోగం చేసుకుంటూ తమ భూములకు ఆధునిక సాంకేతికతను జోడించుకోవాలని సూచించారు. గ్రామసభలో గ్రామ పెద్దలు రీ సర్వే డీటీ కొండబాబు, విఆర్ఓ రాజుబాబు, గ్రామ సర్వేయర్ శ్యాంబాబు, గ్రామ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యంపై తల్లుల బాధ్యత - సిడిపిఓ రమణ

మాకవరపాలెం ఏప్రిల్ 17 ప్రభాతవార్త



పిల్లలు మానసిక,శారీరకం ఆరోగ్యంపై తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ రమణ సూచించారు. ఈమేరకు శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామైక్య సంఘాల సభ్యులు, చిన్నారుల తల్లుల తో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రమణ తెలిపారు. ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలతో తల్లిదండ్రులు ఎక్కువ సమయాన్ని గడపాలని వారికి సెల్ఫోన్లు వంటివి దూరంగా ఉంచాలని సూచించారు. రెండు సంవత్సరాల లోపు చిన్నారులకు సెల్ఫోన్ వంటి వాడుటం వలన మానసిక స్థితి ఎదుగుదల తగ్గిపోతుందని దీనిపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్నారులు సెల్ఫోన్ వంటివి ప్రసార సాధనాలు చూడటం వలన మానసిక ఎదుగుదల తగ్గి మాటలు రాని పరిస్థితి వస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్న వయసులో ఆడపిల్లలకు వివాహం జరిపించడం వలన 18 సంవత్సరాలు పిల్లల పుట్టడం వలన తల్లి ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా పిల్లలు అన్ని విధాలా బలహీనంగా పుడతారన్నారు. యుక్త వయసు రాకముందే మహిళలు, పురుషులు, వివాహాలు చేసుకోవడం వలన వచ్చే అనర్థాలను గుర్తించాలన్నారు. ఆడపిల్లలు మరిముఖ్యంగా 20 సంవత్సరాలు దాటిన తర్వాత మాత్రమే వివాహం చేసుకోవడం వలన మానసిక ఆరోగ్యవంతమైన సంతానం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 మూర్తి మాట్లాడుతూ చిన్నారులు తల్లులు టీవీలలో సీరియల్స్ మోజులో పడి సెల్ ఫోన్లు చిన్నారులకు ఇచ్చి భయంకరమైన నష్టాన్ని గమనించలేకపోవడం విడ్డూరమన్నారు. చిన్నారులు నిద్రించిన సమయంలో టీవీ చూడటం, వంట పనులు చేసుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. 0నుంచి 6సంవత్సరాల వయసు వచ్చేవరకు చిన్నారులను అన్ని రకాలుగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా తల్లుల ఉంటుందన్న విషయం ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. వెలుగు ఏపీఎం మంగ, సిహెచ్ఓ రమేష్, టి సి పి యు సామాజిక కార్యకర్త ఎ.రూప, సూపర్వైజర్ రమణమ్మ, పిల్లల తల్లులు గ్రామీక సంఘాల సభ్యులు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కె.తూటిపాల బాబా గుడి వద్ద త్రాగునీటి బోరు

మాకవరపాలెం ఏప్రిల్ 17 ప్రభాతవార్త



సాయిబాబా భక్తులకు, గ్రామ ప్రజలకు తాగునీరు సౌకర్యం కల్పించేందుకు బోరుబావి ఏర్పాటు చేయడం జరిగిందని తాజా మాజీ సర్పంచ్ గవిరెడ్డి ప్రసాద్ అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని కొత్త తూటిపాల సాయిబాబా గుడి ఆవరణలో జడ్పిటిసి నిధులతో బోరుబావి ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా తాజా మాజీ సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పెద్దలు ప్రజలు, భక్తులు సహకారంతో సాయిబాబా గుడి నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఆలయం గ్రామాన్ని అనుకుని ఉండడంతో ఆలయానికి వచ్చే భక్తులకు,గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేలా బోరుబావిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1 లక్ష 20వేలు జిల్లా పరిషత్ నిధులతో మంచినీటి బోరు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బండారు సత్తిబాబు, పైల అప్పలనాయుడు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా గణనపై... రెండవ విడత శిక్షణ పూర్తి



గొలుగొండ ఏప్రిల్ 17, ప్రభాతవార్త

జనాభా గణనలో భాగంగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల్లో రెండవ విడత శిక్షణా తరగ తులు పూర్తయినట్లు తహశీల్దార్ కాకర నూక రాజు తెలిపారు. ఈనెల 15,16,17 తేదీల్లో రెం డవ విడత శిక్షణ తరగతులు నిర్వహించామని అన్నారు. ఇంకో మూడవ విడతలు శిక్షణా తరగతులు ఉన్నాయని ఈనెల 20 నుంచి ప్రారంభమవుతాయి అన్నారు. జనాభా లెక్కలు లిఖించేందుకు ఈ శిక్షణా తరగతుల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఖచ్చితమైన సమాచారం వివరాలను నమోదు, కుటుంబాల వారీగా సహకరించే విధానంపై వివరించడం జరిగిందన్నారు. 2027 జనాభా లెక్కల్లో భాగంగా ఈ శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి అన్నారు. ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు, ఏఎస్ఓ మీనా మాస్టర్ ట్రైనిస్ నరసింహం,ఏ .రమణమూర్తి ద్వారా గణనపై ట్రైనింగ్ పూర్తి చేసామన్నారు.

vsp11:vsp11.qxd 17-04-2026 22:07 Page 1






## పాత విధానంలో ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి : ఎమ్మెల్సీ



దుంబ్రిగూడ, ఏప్రిల్17, ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు జిల్లాలోనీ ఉపాధి హామీ పథకంలో అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానం గిరిజన ప్రాంతాల్లో కూలీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నదని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లో సరైన ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో కూలీలు హాజరు నమోదు చేయలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. రోజుకు రెండు సార్లు ఫోటోలు తీసి అప్లోడ్ చేయాల్సిన నిబంధన కూలీలకు భారంగా మారిందని, నెట్‌వర్క్ సమస్యల కారణంగా ఫోటోలు అప్లోడ్ కాకపోవడం వల్ల పనికి వచ్చినా హాజరు నమోదు కాకపోవడం జరుగుతోందని ఆయన వివరించారు. దీంతో కూలీలు తమ వేతనాలు కోల్పోతామేమోనన్న ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా ఎండ తీవ్రత మధ్య ఈ ప్రక్రియ మరింత కష్టతరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గిరిజన ప్రాంతాల్లో ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని రద్దు చేసి, పాత హాజరు విధానాన్ని కొనసాగించాలని ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల వాస్తవ పరిస్థితులను గుర్తించి, సాంకేతిక సమస్యలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కోరారు. అలాగే ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించడంతో పాటు పని ప్రదేశాల్లో అవస రమైన పనిముట్లు, తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీల దినసరి వేతనాన్ని 600వందల కు పెంచాలని, మేట్లకు కూడా వేతనాలు ఇవ్వాలని ఎమ్మెల్సీ ఆ ప్రకటనలు కోరారు.

## మోదకొండమ్మవారి భక్తులకు అన్నసమారాధన



పాడేరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: గిరిజన ఆరాద్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు శుక్రవారం కాకినాడ వాస్తవ్యులు కే.యశోద కృష్ణ ప్రియదర్శిని సన్విత ,మాజీ జడ్పీ చైర్పర్సన్ వజంగి కాంతమ్మ సహకారాలతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ మధ్యకాలంలో దేశంలో గ్యాస్ కొరత ఉండడం అలాగే కొన్ని భోజన హోటల్స్ మూసేయడంతో ఈ యొక్క అన్న సమారాధన కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరుగుతుంది అయినప్పటికీ ఆలయ కమిటీ వారు వంట చెరుకు తో వంట చేస్తూ యధావిధిగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది . కావున ఈ కార్యక్రమానికి అమ్మవారి భక్తులు రాజకీయ ప్రముఖులు జిల్లా అధికారులు అనాధికారులు గిరిజన సంఘాలు ఉద్యోగ సంఘాలు పాడేరు పుర ప్రజలు సహాయ సహకారాల అందించాలని ఆలయ కమిటీ తరఫున కోరి ప్రార్థిస్తున్నాము మీ సహాయ సహకారాలతో ఇంకా అధిక సంఖ్యలో భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ,మాజీ జెడ్పిటిసి రొబ్బ ఉషారాణి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ దన్నెటి పలాస రాము కిల్లు చంద్రమోహన్ కుమార్ గూడెపు సూర్య ప్రకాష్ కొణతాల సతీష్ బింగినపల్లి హరిబాబు లకే రత్న బాయ్ పలాసి రమణమ్మ కూర రాము జంపారంకి సత్తిబాబు కురుస లక్ష్మయ్య దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యాలు

### జిల్లా విజేతలను అభినందించి జ్ఞాపికలతో సత్కరించిన కలెక్టర్




పాడేరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి, జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులను కలెక్టర్ టి.నిశాంతి వారి తల్లిదండ్రులు, కళాశాల ప్రధానోపాధ్యాయులతో కలిపి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ప్రత్యే కంగా అభినందించారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కఠోర శ్రమ, క్రమశిక్షణ ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదని మన జిల్లా విద్యార్థులు నిరూపించారని, ప్రభుత్వ కళాశాలల్లో చదువుతూ కూడా రాష్ట్ర స్థాయి పోటీని తట్టుకుని నిలబడటం గర్వకారణమని విద్యార్థులందరూ ఇదే పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించి, జిల్లా పేరును నిలబెట్టాలన్నారు. సమిష్టి కృషితోనే ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుత విజయాలు సాధించారన్నారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా రాష్ట్ర స్థాయిలో 5 ర్యాంకు సాధించినందుకు గాను ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత సంవత్సరం 26 జిల్లాల్లో సెకండ్ ఇయర్ ఫలితాల్లో జిల్లా 20వ స్థానంలో ఉండేదని, ఈ ఏడాది సాధించిన 5వ స్థానం జిల్లా విద్యా రంగంలో ఒక గొప్ప ముందడుగన్నారు. గతంలో ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో జిల్లా 14వ స్థానంలో ఉండేదని ఈ అద్భుతమైన ప్రగతిని సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరియు విద్యాశాఖ అధికారులకు అభినందనలు తెలిపాటు.ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 100 ఉత్తీర్ణత సాధించడమే సంకల్ప్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఈ 50 రోజుల ప్రత్యేక కార్యక్రమం ద్వారా పనివేళల మార్పుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు పొడిగించడం,విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించేందుకు సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు అదనంగా స్టడీ అవర్స్‌ను కేటాయించిన ఫలితంగా ఈ 50 రోజుల శిక్షణలో విద్యార్థుల మెరుగైన ఫలితాలకు మరియు జిల్లా సాధించిన విజయాలకు ఎంతో తోడ్పడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫలితాలలో జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ ఫలితాలను సాధించిన కింది విద్యార్థులను జిల్లాలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ నిఘంటువులను, బహుమతిగా జ్ఞాపికలను అందజేసి అభినందించారు. కె. శ్రీను రెండవ సిఇసి ప్రభుత్వ జూనియర్ కళాశాల , అనంతగిరి బి. నందిని రెండవ బైపీసీ ప్రభుత్వ జూనియర్ కళాశాల హుకుంపే టఎస్.జి. జ్యోతి రెండవ ఎంపీసీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, చింతపల్లి 4 వి. నాగేంద్ర ప్రసాద్ రెండవ హెచ్ఇసి ప్రభుత్వ జూనియర్ కళాశాల , ముంచింగిపుట్టు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు ఎంపీసీ వి. జ్యోత్స్న 964 అరకు ( బాలికలు) కిల్లో జోసెఫ్ 964 అరకు ( బాలురు) బైపిసి పూజారి చాందిని రాజేశ్వరి 980 పాడేరు ( బాలికలు) సిఇసి వి. స్వాతి 908 అరకు ( బాలికలు) హెచ్ఈసి కొర్ర అనుష 948 పాడేరు ( బాలికలు) యంఇసి వంతల సూరిబాబు 837 పెదబయలు ( బాలురు ) ఒకేషనల్ (ఎ టి ) లోచల అస్మిత 970 పాడేరు ( బాలికలు) ఒకేషనల్ ( సిఇప ) పాతూను లావణ్య 959 పాడేరు ( బాలికలు) కేజీబీవీ విద్యార్థినీ విద్యార్థులు చి. అనుష రెండవ ఎంపీసీ 904 ముంచింగిపుట్టు ఎస్. హన్షిక ప్రియ రెండవ బైపీసీ 938 పెదబయలు యు. అఖిల రెండవ ఎంపీహెచ్ డబ్ల్యు 938 పాడేరు కె. ఝాన్సీ రెండవ ఎంఈసి 835 చింతపల్లి ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, పాడేరు ఐటిడిఏ పిఓ ఆదిత్య వర్మ, జిల్లా రెవెన్యూ అధికారి నీలకంఠరావు, ఇంచార్జ్ ఆర్డీవో ఎంపీఎస్ లోకేశ్వరరావు, విద్యాశాఖ అధికారి కె. రామకృష్ణారావు, సర్వ శిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ స్వామి నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.బి.కె పరిమళ, ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు భీమ్ శంకర్, చింతపల్లి అనంతగిరి, ముంచంగిపుట్టు, హుక్కంపేట కళాశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ



పాడేరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: అల్లూరి జిల్లా కేంద్రంలోని జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం ద్వారా శుక్రవారం పలువురు దివ్యాంగులకు సహాయక పరికరాలను కలెక్టర్ నిశాంతి చేతులమీదుగా అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం నలుగురు లబ్ధిదారులకు వినికిడి యంత్రం, 3 వీల్ చైర్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముగ్గురు లబ్ధిదారులలో ఒక మహిళకు, ఇద్దరు మగవారికి అందజేశారు.కదలికలో ఇబ్బందులు ఉన్న వారికి స్వయం సమృద్ధి కోసం వీల్ చైర్స్ (చక్రాల కుర్చీలు) పంపిణీ చేశారు.వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కే.కవిత ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, అసిస్టెంట్ డైరెక్టర్ డిజేబుల్ అధికారి కె. కవిత, వికలాంగుల సంక్షేమ శాఖ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో మహిళా గళం... సాధికారితకు జగన్ బాటలు వేశారు



కొత్తవీధి ఏప్రిల్ 17 (ప్రభాతవార్త).దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగాలని, చట్టసభల్లో వారి వాణి బలంగా వినిపించాలనే ఉద్దేశంతో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహిళలకు 33 రిజర్వేషన్లు కల్పించడం శుభపరిణామమని పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో శుక్రవారం చింతపల్లిలో ఆమె మీడియాతో మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా చర్చలకే పరిమితమైన మహిళా రిజర్వేషన్ బిల్లు నేడు కార్యరూపం దాల్చడం హర్షణీయం. ఈ గొప్ప అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీ, బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. 20192024 మధ్య కాలంలో జగన్ పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట వేశారనీ స్థానిక సంస్థల్లో మహిళలకు 33 నుండి 50 వరకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఆయనదేనని కేవలం చట్టసభల్లోనే కాకుండా, నామినేటెడ్ పదవుల్లోనూ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. మొత్తం 1368 నామినేటెడ్ పదవుల్లో (కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు) 688 పదవులను మహిళలకే కేటాయించారు.రాష్ట్రంలో నియమితులైన 2.63 లక్షల మంది వాలంటీర్లలో 53 మంది, అలాగే 1.34 లక్షల సచివాలయ ఉద్యోగుల్లో 50 మంది మహిళలే ఉండటం జగన్ చిత్తశుద్ధికి నిదర్శనం.30 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీతో పాటు వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత వంటి పథకాల ద్వారా మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేశారు. మహిళా సాధికారతకు సార్థకత చేకూర్చిన వ్యక్తిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీలు కోరాబు అనూష దేవి, బోయిన కుమారి, చింతపల్లి మాజీ సర్పంచ్ దురియా పుష్పలత, జికె వీధి జెడ్పీటీసీ కిముడు శివరత్నం, పలువురు ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు రావడం సంతోషకరం

### అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 17 (ప్రభాత వార్త): అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్ర పరిధిలో గల కిలగడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 126 సంవత్సరాలు పూర్తి చేసిన శుభ సందర్భంగా శత వసంతాల వేడుకలు ఏప్రిల్ 16 నుండి 18 వ తేదీ వరకు మూడు రోజులపాటు జరగనున్నాయి. ఈ వేడుకలో భాగంగా రెండవ రోజు శుక్రవారం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ 126 సంవత్సరాలు చరిత్ర కలిగిన కిలగడ ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థులు,పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ముందుకు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు.ఈ పాఠశాలలో చదివినటువంటి విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తుండడం శుభ పరిణామం అన్నారు.ఈ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రధానంగా వేధిస్తున్న సమస్యలు విద్యార్థులకు హాస్టల్ మరియు పాఠశాల పరిధిలో కాంపౌండ్ వాల్ నిర్మించాలని, అదేవిధంగా పలు మౌలిక సదుపాయాలు కొరత ఉందని పాఠశాల ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యనుపై జిల్లా ఉన్నతాధికారుల దృష్టి తీసుకుని వెళ్లి సమస్యలను పరిష్కారమయ్యేలా నా వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.అనంతరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు పూర్వపు విద్యార్థులు కలిసి ఎమ్మెల్యేని స్థానిక ప్రజాప్రతినిధులను దుస్సాల్వతో సన్మానించారు. కార్యక్రమంలో ..శాసనమండలి సభ్యులు శ్రీనివాస రావు ,వైసీపీ పెదబయలు మండల పార్టీ అధ్యక్షుడు మజ్జి చంద్రు బాబు వైసీపీ అరకు నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు సందడి కొండబాబు పాఠశాల ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొండకాపులకు ఎస్టీ కులధ్రువీకరణ పత్రం జారీ చేయొద్దు



దుంబ్రిగూడ, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త): కొండకాపు ఎస్టీ కులధృవీకరణ పత్రం జారీ విషయమై కోర్టులో స్టే ఉండగా మధ్యంతర కోర్టు ఉత్తర్వులు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు పాంగి. సురేష్ కుమార్ ఆదివాసీ సంఘాల నాయకులు. తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుంబ్రిగూడ మండలం కురిడి పంచాయతీ కురిడి గ్రామానికి చెందిన పల్లేడి. రాజు కుమార్తె పల్లేడి. సాహితీ చదువు నిమిత్తం తాత్కాలిక కొండకాపు ఎస్టీ కులధృవీకరణ పత్రం జారీ చేయాలనీ హైకోర్టు ఆర్డర్ ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై దుంబ్రిగూడ తహాశీల్దారు త్రివేణికు శుక్రవారం కలిసి కొండకాపు ఎస్టీ కుల ధృవీకరణ పత్రం జారీ చేయవద్దని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పాంగి పరశురామ్, పాంగి సత్యనారాయణ, రవి, పెనుమాల అనిల్, గుజ్జెల గణేష్, పాంగి మోహన్ దాస్,కొర్రా జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండల సమస్యలపై వినతి



ముంచంగిపుట్టు ఏప్రిల్ 17 (ప్రభాతవార్త): అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజనగరం జోన్ ఛైర్మన్ డా.సియ్యారి దొన్ను దొర నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, మండల టిడిపి నాయకులు పాల్గొని మండలంలో ఉన్న మంచినీటి, రహదారుల సమస్యలపై దొన్నుదొరకు వినతిపత్రం అందజేశారు .మండలంలో మంచి నీటి సమస్యలు అధికంగా ఉన్నాయని , మంచినీటి సమస్య కొరకు నిధులు మంజూరు చేయాలని, మండలంలో మారుమూల గ్రామాలలో రోడ్డు లేని గ్రామాలకు రోడ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపడతామని దొన్నుదొర హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండలం టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మతో పాటు మాకవరం పంచాయతీ అధ్యక్షులు కె. కామరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు రఘునాథ్, పంచాయతీ కార్యదర్శి బి గోపాల్, సినిర్ నాయకులు రఘునాథ్ పడల్, మణి, ఆరు మండలల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రశాంతమైన ఆదివాసీ గ్రామాల్లో ఉద్రేకాలు రెచ్చగొట్టడం తగదు'



పాడేరు, ఏప్రిల్17, ప్రభాతవార్త: ప్రశాంతమైన ఆదివాసి గ్రామాల్లో ఉద్రేకాలు రెచ్చగొట్టడం ప్రభుత్వానికి తగదనీ సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస పేర్కొన్నారు. పాడేరు పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు వి.దాస్‌తో కలిసి సి.పిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆదివాసి హక్కులకు భంగం కలిగించే విధంగా, ఆదివాసి ప్రాంతాలను ధ్వంసం చేసే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆదివాసి ప్రజలు మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఎన్నో విధాలైన నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టి తమ అభ్యంతరాలను తెలియజేశారు. ఆదివాసి గ్రామసభల ఆమోదంతోనే ముందుకు వెళ్తామని ప్రజల సమక్షంలో జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రకటించినా, ప్రభుత్వం తన తీరులో ఎలాంటి మార్పు చేసుకోలేదన్నారు. ఆదివాసీ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఈ ప్రాజెక్టుపై వారి అభిప్రాయాలను కూడా స్వీకరించకుండా, మొండిగా సాటిలైట్ సర్వే నిర్వహించడం చాలా దుర్మార్గమైన చర్య. ప్రశాంతంగా ఉన్న ఆదివాసి గిరిజన గ్రామాల్లో ఉద్రేకాలు రెచ్చగొట్టడం ప్రభుత్వానికి తగదన్నారు.

## క్లస్టర్ ఇన్‌చార్జిను పొలిట్ బ్యూరోలోకి తీసుకోవడం చరిత్ర



అరకులోయ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : పార్టీ హై కమాండ్ ఆదేశాలను పాటించడంలో నిర్లక్ష్యం చేయొద్దని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ శ్రేణులకు ఆ పార్టీ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ ఛైర్మన్ డా. సియ్యారి దొన్ను దొర అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో క్యాడర్‌తో శుక్రవా రం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమావేశాలకు కొందరు గైరహాజరవుతుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హై కమాండ్ కార్యక్రమాలు నిర్దేశించినప్పుడు ఏ ఒక్కరూ గైర్హజరు కావడానికి వీలు లేదని తెలుగుదేశం పార్టీ చాలా క్రమశిక్షణ కలిగిన పార్టీ అన్న విషయాన్నీ గుర్తు చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నిర్మాణం బలోపేతంపై హై కమాండ్ చేసినటువంటి ఆదేశాలను శిరసా పాటించాలని చెప్పారు. కష్టపడే కార్యకర్తకు ఇటీవల జరిగిన నూతన కమిటీల్లో ఎలాంటి స్థానం దక్కిందో ప్రతి ఒక్కరూ పరిశీలించాలన్నారు. ఒక్క క్లస్టర్ ఇంచార్జ్ ను పొలిట్ బ్యూరోలో తీసుకోవడం కేవలం తెలుగుదేశం పార్టీలోనే సాధ్యమైందన్నారు. ఇది ఒక చరిత్రని, ఏ రాజకీయ పార్టీ లోనూ ఈ తరహా పద్ధతులు ఉండవన్నారు. పార్టీ నియమ నిబంధనలను పాటించి క్రమశిక్షణగా ఉన్న వ్యక్తికి కచ్చితంగా అవకాశాలు లభిస్తాయనేందుకు ఇది ఒకటే సాక్ష్యమని అది మన పక్క విజయనగరం జిల్లా నుంచి ఆమె పొలిట్ బ్యూరోలో ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ బోరి బోరి లక్ష్మి, అరకు లోయ మండల అధ్యక్షుడు లోకోయి మహా దేవ్, దంబ్రిగుడ మండల అధ్యక్షుడు కిల్లో ఆనందరావు, అనంతగిరి మండల అధ్యక్షుడు సొవ్వెరి సుబ్బా రావు, హుకుంపేట మండల అధ్యక్షుడు శతక బొంజుబాబు, ముంచంగిపుట్టు మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, పెద బయలు మండల అధ్యక్షుడు కొండయ్య, మండల మహిళా అధ్యక్షురాలు కొర్ర జ్యోతి, పెదలబుడు మాజీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, మాజీ వైస్ సర్పంచ్ శెట్టి నిర్మల, ఎంపిటిసి శెట్టి భీమరాజు, అనం తగిరి మండల ప్రధాన కార్యదర్శి భీమరాజు, బూత్ ఇంచార్జి పాడి మినొతి, ఆరు మండలాల క్లస్టర్ ఇంచార్జిగలు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్‌లు, ఏఎంసి డైరక్టర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ నియామకంపై సన్యాసమ్మ హర్షం



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త): తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్గా నారా లోకేష్ నియామకం పట్ల ముంచంగిపుట్ మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య)హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె విడుదల చేసిన ప్రకటనలో లోకేష్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు నారా లోకేష్ సమర్థవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం నారా లోకేష్ తీసుకుంటున్న నిర్ణయాలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని సన్యాసమ్మ పేర్కొన్నారు.

## స్పీకర్ అయ్యన్నను కలిసిన కిల్లో సన్యాసమ్మ



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త): అరకు నియోజకవర్గం అరకువ్యాలీ మండలం ఎండపల్లివలసలో వెలసిన శాంతమ్మ వారి ఉత్సవాల సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖశాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుదుని, ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొరని ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, ముంచంగిపుట్టు మండల టిడిపి శ్రేణులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ బలోపేతానికి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకోవలసిన వ్యూహాలపై ప్రధానంగా చర్చించారు. అదేవిధంగా మండలంలో అభివృద్ధి సంక్షేమంపైనగ చర్చించినట్లు సన్యాసమ్మ తెలిపారు.

## అంబరాన్నంటిన ముత్యాలమ్మ తల్లి జాతర



గూడెం కొత్తవీధి/చింతపల్లి, ఏప్రిల్ 17, (ప్రభాత వార్త) అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో వెలసిన శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. నాలు గు రోజుల పాటు సాగిన ఈ వేడుకల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. చింతపల్లి గ్రామం భక్తజన సంద్రమైంది. చింతపల్లి మండల చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు.పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుతో పాటు ఏపీ జానపద ,సాంస్కృతిక సృజనాత్మక అకాడమీ కళల ఇంచార్జి వంపురి గంగులయ్య, మాజీ ఎమ్మెల్యే కోటగూళ్ల భాగ్య లక్ష్మి, టీడీపీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి, పలువురు రాజకీయ నేతలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి (పీఓ) ఆదిత్యవర్మ కూడా అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, గిరిజన నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అమ్మవారికి సమర్పించిన ఖిసారి ఊరేగింపుఖి జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. పోలీసుల పర్యవేక్షణలో జాతర ప్రశాంతంగా ముగిసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నదానం, తాగునీరు, క్యూలైన్ల నిర్వహణ వంటి ఏర్పాట్లను పక్కాగా చేసిన ఉత్సవ కమిటీని ప్రజాప్రతినిధులు అభినందించారు.చింతపల్లి ముత్యాలమ్మ జాతర భక్తిభావంతో, పండుగ వాతావరణంలో విజయవంతంగా పూర్తయింది. ఈ ఏడాది రికార్డు స్థాయిలో భక్తులు రావడం విశేషం.

## ఆసుపత్రి నిర్మాణానికి స్థలం ఇచ్చాం ..

### మా కుటుంబానికి ఉపాధి కల్పించాలని కలెక్టర్‌కు వినతి



పాడేరు,ఏప్రిల్17, ప్రభాతవార్త: పెదబయలు మండలం గోమంగి పంచాయతీ. గోమంగి రాజా రావు గోమంగి ఆసుపత్రి నిర్మాణానికి 32 సెంట్లు భూమి ఇచ్చామనీ మా కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం మరియు అనారోగ్యంతో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేశారు. వీల్ చైర్ తో గ్రీవెన్స్ సమావేశ మందిరానికి వెళ్లిన రాజారావుకు గ్రీవెన్స్ అర్జీలు చూస్తూ బిజీ బిజీగా ఉన్న కలెక్టర్ నిశాంతి సభావేదిక నుండి క్రింద వచ్చి సమస్య అడగగా గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ,వైసిపి సీనియర్ నాయకులు కొమ్మ బాలరాజు గత 20 సంవత్సరాల క్రితం ఆసుపత్రి కట్టడానికి 32 సెంట్లు స్థలము అప్పటి ప్రభుత్వ అధికారులు అడిగి మీకు ఉద్యోగం కల్పిస్తామని చెప్పి నేటి వరకు ఎటువంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళారు.దీనికి కలెక్టర్ నిశాంతి స్పందిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న రాజారావుకు పెన్షన్ మంజూరు చేస్తూ కుటుంబానికి న్యాయం చేస్తామని అలాగే ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కొమ్మా అనంత పద్మనాభం, కుటుంబ సభ్యులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ వినతులను సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్



పాడేరు, ఏప్రిల్17, ప్రభాతవార్త: సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పి జి ఆర్ ఎస్ ) కు 113, రెవెన్యూ క్లినిక్ కు 14 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో కలెక్టర్ టి.నిశాంతి,జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ ,పాడేరు ఐటిడిఏ పివో ఆదిత్య వర్మ, ఇంచార్జ్ డిఆర్వో నీలకంఠరావు , ఇంచార్జి ఆర్డిఓ,పాడేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరావుతో కలసి సంయుక్తంగా వివిధ మండలాలలోని గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదులను ఎంత గడువులోగా పరిష్కరిస్తారో ఫిర్యాదుదారునికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీదారులకు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రతి శుక్రవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారి మాత్రమే హాజరుకావాలని, అలా హాజరుకాలేని అధికారి ముందుగానే అనుమతి పొందాలని ఆదేశించారు. కొంతమంది అధికారులు ఒకటి, రెండు జిల్లాల్లో ఇన్చార్జిలుగా విధులు నిర్వహిస్తున్న వారు వారానికి మూడు రోజులు ఇక్కడ, మూడు రోజులు అదనపు జిల్లాల పని చేయాలని కలెక్టర్ సూచించారు. శాఖపరమైన ఏ అనుమతులు కైనను అధికారి మాత్రమే వచ్చి అనుమతి పొందాలని స్పష్టం చేసారు. ఫిర్యాదును ముగించుటలో ఎటువంటి అత్యుత్సాహం ప్రదర్శించరాదని, విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారు లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ , జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పి. బాబు, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. శ్రీనివాస రావు, జిల్లావ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణ మూర్తి నాయక్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మజ్జివలసలో హైడ్రో పవర్ ప్రాజెక్టు సర్వే అడ్డగింత



హుకుంపేట, ఏప్రిల్ 17, ప్రభాత వార్త: మండలం మజ్జివలస పరిసర ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సర్వే పేరుతో అక్రమంగా చొరబడిన వ్యక్తులను గ్రామస్తులు అడ్డుకున్న ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. సర్వే ఆఫ్ ఇండియాఖి ప్రతినిధులమని చెప్పుకుంటూ ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా సర్వే చేస్తున్న ఐదుగురు వ్యక్తులను గ్రామస్తులు పట్టుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం (ఎస్ టిఇఎ) జిల్లా అధ్యక్షులు మసాడా ఈశ్వరరావు, తక్షణమే మజ్జివలస గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న ఆయన, అక్కడి నుండే జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి తిరుమణి పూజ చరవాణి ద్వారా పరిస్థితిని వివరించారు. గత రెండు నెలల క్రితం గౌరవ కలెక్టర్ గారు "ప్రాజెక్టు సర్వే కోసం ఎవరు వచ్చినా స్థానిక యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలని" స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని జె.సి. దృష్టికి తీసుకువెళ్లారు. ఎటువంటి అధికారిక పత్రాలు లేకుండా గిరిజన గ్రామాల్లోకి చొరబడటం చట్టవిరుద్ధమని ఆయన పేర్కొన్నారు. దీనిపై జె.సి. సానుకూలంగా స్పందిస్తూ.. అక్రమంగా సర్వేకు వచ్చిన వారిపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న హుకుంపేట తహశీల్దార్ మరియు పోలీస్ అధికారులు గ్రామస్తులతో చర్చలు జరిపారు. అక్రమంగా వచ్చిన వ్యక్తులపై విచారణ జరుపుతామని హామీ ఇవ్వడంతో, గ్రామస్తులు ఆ వ్యక్తులను పోలీసులకు అప్పగించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని, గిరిజన గ్రామాల్లోకి అపరిచితులు రాకుండా గట్టి నిఘా ఉంచాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అఖిల భారత ఉద్యోగ సంఘం జాయింట్ సెక్రెటరీ, ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో "పిల్లల ఆరోగ్యం - పోషకాహారం" పై అవగాహన సదస్సు

పాయకరావుపేట/పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త




పట్టణంలోని శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్ వేదికగా ఐసిఎస్ఇ కిండర్ గార్టెన్ విద్యార్థుల తల్లుల కోసం శుక్రవారం నిర్వహించిన "పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల మరియు పోషకాహారం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. పిల్లల సర్వతో ముఖాభివృద్ధిలో తల్లుల పాత్రను గుర్తు చేస్తూ ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల పూర్వ విద్యార్థి, ప్రముఖ శిశు వైద్య నిపుణులు డాక్టర్ శంకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన సమాజం పిల్లల నుండే మొదలవు తుందని వారి ఎదుగుదలలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నిత్య జీవితంలో పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలను, సరైన ఆహారపు అలవాట్లను తల్లులకు వివరించారు. పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరం అన్నారు. తమ సందేహాలను నివృత్తి చేసుకునేందుకు తల్లులు ఈ సదస్సులో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదగా అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం

పాయకరావుపేట ఏప్రిల్ 17 ప్రభాతవార్త



మండల పరిధిలో పాయకరావుపేట బస్ స్టాప్ వద్ద రేపు అనగా 18న ఉదయం 10 గంటలకు మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన అన్నా క్యాంటీన్లు మన రాష్ట్రంలో ఏ పేదవాడు ఆకలితో ఉండకూడదని 5 రూపాయలకే భోజనం అందించాలని ఉద్దేశంతో ముందడుగు వేస్తూ నియోజక వర్గంలో పాయకరావుపేట మండల పరిధిలో పాయకరావుపేట బస్ స్టాప్ వద్ద కొత్తగా నిర్మించిన అన్న క్యాంటీన్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదగా ప్రారంభోత్సవం జరుగుతున్న కారణంగా పనులు పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో లోవరాజు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి . అప్పన్న, మండల పార్టీ అధ్యక్షుడు చంచలపు ప్రదీప్, పట్టణ పార్టీ అధ్యక్షుడు యాళ్లవరహాలు బాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, సీనియర్ నాయకులు మజ్జూరి నారాయణరావు, ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, జూ రెడ్డి ప్రసాదు, గొల్లపల్లి నాగు, పెది రెడ్డిపండు, రాజాన ఆది, చింతకాయల రాంబాబు, వేషం మహేష్, చిరుకూరి పేర్రాజు, లెక్కల గోవిందు, పల్లా శ్రీను, ఏమిలి ప్రసాద్, సలీకే రమణ, బిజెపి పట్టణ అధ్యక్షుడు కువల్ కుమార్ అధిక సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు, రేపు జరగబోయే అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి నాయకులు ,కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా తెలిపారు.

## తాగునీటికి భరోసా... వడ్డాదిలో కొత్త బోరుకు శ్రీకారం!

### రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి దొండా రాంబాబు

బుచ్చయ్యపేట ఏప్రిల్ 17 ప్రభాతవార్త



వడ్డాది గ్రామంలో వేసవి కాలంలో తలెత్తే తాగునీటి సమస్యలను ముందుగానే అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నామని జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ.5 లక్షల జడ్పీ నిధులతో వడ్డాది హైస్కూల్ సమీపంలో కొత్త బోరు త్రవ్వకానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు.గ్రామంలోని పంచాయితీ కుళాయిల్లో బురద కలిసిన నీరు వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక బోరు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ బోరు ద్వారా పొందే స్వచ్ఛమైన నీటిని పైప్‌లైన్ ద్వారా సగరాల వీధి నీటి ట్యాంక్‌కు పంపించే విధంగా ప్రణాళికలు రూపొందించామని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించడమే కాకుండా, వేసవిలో తాగునీటి కొరత సమస్యను పూర్తిగా నివారించగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానికులు ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నూకాంబికను దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు కుటుంబం

అనకాపల్లి ఏప్రిల్ 17, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు రాష్ట్ర పండుగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో కొత్త అమావాస్య రాష్ట్ర జాతర మహోత్సవలో భాగంగా శుక్రవారం నెల పండుగ సందర్భంగా శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని అమ్మవారి చిత్రపటం, ప్రసాదం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవిందు సత్యనారాయణ దంపతులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర దంపతులు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు , మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాంబిల్లి మండలంలో సీఎం పర్యటనకు ముందస్తు శుభ్రతా చర్యలు జోరుగా

(రాంబిల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం జెడ్. చింతువా పంచాయతీలో గూగుల్ మరియు రెన్యూ సోలార్ పరిశ్రమల భూమి పూజ కార్యక్రమానికి ఈనెల 23వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంగా అధికారులు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా పరిసర ప్రాంతాలను శుభ్రపరచడంపై ప్రత్యేక దృష్టి సారించారు, అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట, నక్కపల్లి, ఎలమంచిలి, తాళ్లపాలెం, బుచ్చయ్యపేట, చీడికాడ, మునగపాక, నాతవరం, అనకాపల్లి మండలాల నుండి సుమారు 90 మంది పారిశుధ్య కార్మికులు, 22 మంది సెక్రటరీలు, ఇద్దరూ డిప్యూటీ ఎంపీడీవో లు రాంబిల్లి మండలానికి చేరుకొని సభా ప్రాంగణం నుండి వెంకటాపురం వరకు చెత్తను తొలగించి శుభ్రపరుస్తున్నారు, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు, గ్రామాలు, ప్రధాన రహదారులు, కాలనీలు, పరిశ్రమ స్థలానికి వెళ్లే మార్గాలన్నిటిలో చెత్తను తొలగించి శుభ్రపరచడంపై స్థానిక ప్రజలు కూడా సహకరిస్తున్నారు, ఈ కార్యక్రమాలు జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) ఈ.సందీప్, స్థానిక ఎంపీడీవో ఎన్.జయ మాధవి, ఈ ఓ ఆర్ డి రాజు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.




## స్టేట్ షెడ్యూల్ క్యాస్ట్ కమిషన్ మెంబర్ రావాడ సీతారాంను కలిసిన నేతల నాగేశ్వరరావు

నర్సీపట్నం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త



విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ షెడ్యూల్ క్యాస్ట్ కమిషన్ మెంబర్ రావాడ సీతారాంను జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నేతల నాగేశ్వరరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం సన్మానించారు. అనంతరం షెడ్యూల్ కులాల భూములను ఆక్రమిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కమిషన్ మెంబర్ సానుకూలంగా స్పందించారు. అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కసిమి పంచాయతీలో గల దళితులకు సంబంధించిన ఈనాం భూములు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని దళితులకు న్యాయం చేయాలని నాగేశ్వరరావు కోరడంతో కమిషన్ మెంబర్ సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్(ఎంఎస్పి) నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ మారుడిపూడి సతీష్, మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిందాడ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీల్లో చైత్రదీపిక సత్తా

నర్సీపట్నం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త




తైవాన్లో జరుగుతున్న అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీల్లో నర్సీపట్నం క్రీడాకారిణి పెదిరెడ్ల చైత్రదీపిక పతకాల సాధించింది.ఏప్రిల్ 11 నుండి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న 2026 తైవాన్ ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఓపెన్ కాంపిటీషన్స్ లో ఆమె భారతదేశం తరపున పాల్గని అద్భుత ప్రతిభను చాటుతోంది. యూత్ కేటగిరీలో జరిగిన హోరాహోరీ పోటీల్లో చైత్రదీపిక తనదైన శైలిలో దూసుకుపోతూ షో గ్రూప్ ఇన్-లైన్ విభాగాల్లో రెండు రజత పతకాలను కైవసం చేసుకుంది. వీటితో పాటు సోలో డాన్స్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించి ఈ అంతర్జాతీయ వేదికపై ఘనంగా బోణీ కొట్టింది. తన అద్భుతమైన క్రీడా నైపుణ్యంతో చైత్రదీపిక వరుసగా నాలుగోసారి అంతర్జాతీయ స్థాయి పోటీలలో పతకాలు సాధించడం విశేషం. గతంలో ఆస్ట్రేలియాలో జరిగిన 2025 వరల్డ్ పసిఫిక్ కప్ పోటీలలో మూడు స్వర్ణ పతకాలు గెలుచుకుని అందరి దృష్టిని ఆకర్షించిన చైత్రదీపిక, ప్రస్తుతం తైవాన్లోనూ అదే జోరును కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఆమె తన కుటుంబంతో కలిసి ఎన్టీఆర్ జిల్లాలో నివసిస్తోంది. ఈ పోటీలు ఈనెల 19వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో, రానున్న ఇతర విభాగాల్లో కూడా ఆమె అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి మరిన్ని పతకాలను గెలుచుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. దేశానికి, రాష్ట్రానికి, అలాగే తన సొంత జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, కుటుంబ సభ్యులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామసభలో ప్రజా సమస్యలు

(ఎస్ రాయవరం ఏప్రిల్ 17 ప్రభాతవార్త



మండలంలో గుడివాడ గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఏఈ భాను పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో పలు సమస్యలు లేవనెత్తారు. చాలాచోట్ల కాలవలు కల్వర్టులు సమస్యలు ఎక్కువగా ఉన్నాయని మరియు చెరువులు పూడిక పై సాయి మెరైన్ రొయ్యల పరిశ్రమ కంపెనీ నుంచి వచ్చే వ్యర్థ నీరు పై చాలా ఇబ్బందులు పడుతున్నామని ఈ నీరు చెరువులోకి వెళ్లడం వల్ల పశువులు తాగడం లేదని దీని పక్కనున్న పొలాలు కూడా పంట పండడం లేదని ప్రజలు అధికారి దృష్టికి తీసుకొచ్చారు. డ్రైనేజీలు రోడ్లపై కూడా చాలా సమస్యలు ఉన్నాయని గ్రామసభలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరాజు, చంటి రాజు, జోగిరాజు, గ్రామ పెద్దలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూలజంప ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యపై అధికారులు దృష్టి

### అక్రమ కనెక్షన్లు తొలగింపు

(రాంబిల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం మూలజంప గ్రామంలో తాగునీటి సమస్యపై అధికారులు స్పందించారు, ఎంపీడీవో ఎన్. జయ మాధవి ఆదేశాల మేరకు గ్రామ సెక్రటరీ దొరబాబు సచివాలయం ఈవో నవీన్ గ్రామంలోని గొల్ల వీధి ఎస్సీ కాలనీలో పరిశీలించారు, కొంతమంది నివాసితులు బోరు నుండి నేరుగా ట్యాంకు కు వెళ్తున్న సప్లై లైనుకు అక్రమంగా ఇంటి కుళాయిలను బిగించుకున్నట్లు అధికారులు గుర్తించారు, దీనివల్ల డిస్ట్రిబ్యూషన్ లైన్ కు సరైన విధంగా నీరు చేరక కొన్ని ఇళ్లకు తాగునీరు అందడం లేదని తెలిపారు, అక్రమ కనెక్షన్లు తీసుకున్న వారిని గుర్తించి వెంటనే ఆ కుళాయిలను తొలగించాలని అధికారులు హెచ్చరించారు, లేకపోతే సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి ప్రభుత్వమే వాటిని తొలగిస్తుందని స్పష్టం చేశారు, తాగునీరు అందని ఇళ్లకు తక్షణ చర్యలు తీసుకొని రెండు రోజుల్లో మంచినీటి సరఫరా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ అందుకూరి ప్రసాద్, మాజీ సర్పంచ్ వేగి రాము తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద పలు సేవ కార్యక్రమాలు

ఎస్.రాయవరం ఏప్రిల్ 17 ప్రభాత వార్త



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ నూకంబిక అమ్మవారి గంధ అమావాస్య జాతర సందర్భంగా శుక్రవారం పలు స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు నిర్వహించారు శ్రీ నూకంబిక సేవా సంఘం వారి ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం, విశ్వ బ్రాహ్మణ సంఘంవారి ఆర్థిక సాయంతో పులిహోర, పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో లడ్డు ప్రసాదం పలు సేవా సేవా సంఘాలు మజ్జిగ, త్రాగునీరు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్కోజు ఆదిమూర్తి, పరశవేది వెంకటరమణ, వీరబాబు, మడగలబుజ్జి,శిరపనశెట్టి కృష్ణ,కోనమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పాల్తేరులో తలుపులమ్మ తల్లికి ప్రత్యేక ఉత్సవాలు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



మండలంలోని పాల్తేరులో కడిం చెరువు గట్టుమీద కొలువుదీరి ఉన్న తలుపులమ్మ తల్లి అమ్మవారికి శుక్రవారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త దేవవరపు వెంకటరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామం నుంచి మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ముడుపులు, మొక్కుబడులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్తేరు ఎంపీటీసీ మాకినీడి చిట్టిబాబు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి దేవవరపు రఘు, రిటైర్డ్ వీఆర్వో విశ్వనాధుని బద్రి నారాయణ, మాజీ ఉప సర్పంచ్ దేవవరపు శ్రీనివాసరావు, బుద్దాల చిట్టిబాబు, బుద్దాల శ్రీను తదితరులు పాల్గొన్నారు. వల్లూరు, అంకంపేట, పాల్తేరు గ్రామాల ప్రజలు పెద్దఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## యువతీ అదృశ్యంపై కేసు నమోదు

నక్కపల్లి, (ప్రభాతవార్త)

మండలంలోని ఉద్దండ పురం గ్రామానికి చెందిన (19) సంవత్సరాలు వయసు కలిగిన యువతీ అదృష్టమైనట్లు నక్కపల్లి పోలీసులకు శుక్రవారం అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఉద్దండపురం గ్రామానికి చెందిన యువతి ఈ నెల 16వ తేదీన ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లి రెండు రోజులు అవుతున్న రాకపోవడంతో చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో తండ్రి నక్కపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు సీఐ మురళి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## స్వరాభిషేకంతో ముగిసిన నూకాంబిక జాతర మహోత్సవాలు

### జన సందోహంతో కిటకిటలాడిన ఎన్టీఆర్ మైదానం



అనకాపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

గవరపాలెంలో ప్రసిద్ధిగాంచిన ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి రాష్ట్ర జాతర మహోత్సవాలు భక్తి, సాంస్కృతిక వైభవాల నడుమ శుక్రవారం తో ఘనంగా ముగిశాయి. నెలరోజుల పాటు కొనసాగిన ఈ మహోత్సవాలు చివరి రోజు అత్యంత వైభవంగా నిర్వ హించబడగా, ఎన్టీఆర్ మైదానం భక్తులతో కిక్కిరిసి పోయింది. ముగింపు వేడుకలలో భాగంగా విశాఖపట్నం కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ కళాకారులు అందించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం గాయకుడు ధనుంజయ్, లిప్సిక ఆధ్వర్యంలో నిర్వహించిన స్వరాభిషేకం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారు ఆలపించిన భక్తి గీతాలు భక్తుల ను పరవశంలో ముంచెత్తగా, అమ్మవారి మహిమను ప్రతిబింబించిన పాటలు సభలోని అందరినీ ఆకట్టు కున్నాయి. కార్యక్రమానికి ముందు నూకాంబిక అమ్మవారికి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాడుగుల శాసనసభ్యుడు బండారు సత్యనారాయణమూర్తి కుమారుడు బండారు అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీల గోవింద్, సత్యనారాయణ, మల్ల సురేంద్ర, గాయని గాయకులు ధనుంజయ్, లిప్సిక ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాయనీ గాయకులను శాలువాలతో సత్కరించి అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. చివరి రోజు కావడంతో ప్రేక్షకులు పెద్ద ఎత్తున హాజరై, ప్రతి పాటకు చప్పట్లతో కళాకారులను ప్రోత్సహించారు. అనంతరం కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ కళాకారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. భక్తి, కళల సమ్మేళనంగా సాగిన నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవాలు విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులను శాసనసభ్యుల కొణతాల సాలువ కప్పి, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

## యువకుడు ఆత్మహత్య

నక్కపల్లి రూరల్,ప్రభాతవార్త



అప్పులు బాధ తట్టుకోలేక ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన. మండలంలోని రమణయ్యపేట కు చెందిన కర్రీ కృష్ణార్జున కుమార్ నక్కపల్లిలో టీ బిపాయింట్ నడుపుతున్నాడు. ఈ యువకుడు అప్పులు ఎక్కువగా ఉండటంతో ఏం చేయాలో తోచలేని స్థితిలో గురువారం రాత్రి ఒత్తిడి తట్టుకోలేక గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పరిస్థితిని కుటుంబ సభ్యులు తెలుసుకొని కాకినాడ జిల్లా తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో కాకినాడ ప్రభుత్వాసు పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కృష్ణార్జున కుమార్ శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు తెలిపారు. కుటుంబ సభ్యులకు సీఐ మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవ పోస్టర్లు పంపిణీ



ఎస్.రాయవరం ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో నూతనంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ఏకశిల పదునెట్టంబరి 18 పడి మెట్లు)ప్రాముఖ్యత పొందుతున్న ఈ దేవాలయం ప్రారంభం, ప్రతిష్టా మహో త్సవం ఈనెల 26వ తేదీ (ఆదివారం) జరుగున్నం దున కార్యక్రమంలో భాగంగా ఆటోలకు స్టిక్కర్ అతికించు కార్యక్రమంలో బొలిశెట్టి గోవిందరావు,సోమిరెడ్డి రాజు, కొణతాల శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, దాడిశెట్టి సురేష్, కర్రి కోటి, ఈతకోట నాగు, వీసం సాయి,వాసం శ్రీను, అప్పన గణేష్ పాల్గొన్నారు.

## గౌరీపతి సేవాతత్పరత యువతకు మార్గదర్శకం కావాలి

### ఆచార్యముత్యాల నాయుడు




అనకాపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఉపాధ్యాయునిగా విద్యార్థుల ఔన్నత్యం పెంపొందిం చడం తోపాటు పదవీ విరమణ చెందాక నిరంతరం సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రత్యేక ఒరవడిని చాటుకుంటున్నారని నన్నయ్య యూనివర్శిటీ పూర్వపు వైస్ చాన్సలర్ మర్రు ముత్యాలనాయుడు కొనియాడారు. ఉమ్మడి విశాఖ జిల్లాల ఉపవిద్యాశాఖాధికారి కెవి గౌరీపతిని వివిధ సామాజిక సంస్థల నేతృత్వంలో గురువారం రాత్రి ఘనంగా పౌరసన్మానం నిర్వహించారు. స్థానిక జార్జి క్లబ్ ఆవరణలో జరిగిన ఈ వేడుకలకు ప్రధాన అతిదిగా విచ్చేసిన ముత్యాల నాయుడు మాట్లాడుతూ యువత గౌరీపతి సేవాతత్పరతను మార్గదర్శకంగా తీసుకోవాలన్నారు.నిరుపేదలకు విబిన్నమైన సేవలందిస్తూ వారు గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కొణతాల జగన్ మాట్లాడుతూ వయస్సు శరీరానికే గాని మనస్సుకు కాదని తన సేవాతత్పరత ద్వారా గౌరీపతి రుజువు చేసుకున్నారని కొనియాడారు.గౌరీపతి దంపతులకు వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఉషోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు జె రమణాజీ అద్యక్షతన ఘనంగా జరిగిన పౌరసన్మాన కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు వివిద సామాజిక సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు తన నివాసం నుండి సభా ప్రాంగణం వరకు ఊరేగింపు గా తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంఈఓ తమ్మి రాజు, సీనియర్ పాత్రికేయులు ఆడారి దేవకి, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బుద్ధ శ్రీనివాస్, భారత వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు సిల్లా గోపాలరావు, ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గ్రంధి శేషు కుమార్, పౌర్ణమి సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కేకేవి నారాయణరావు, రోటరీ కంటి ఆసుపత్రి చైర్మన్ బుద్ధ రమణాజీ, సుమారుగా 15 స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని గౌరీపతి మాస్టారు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

18skl13:18skl13.qxd 17-04-2026 23:15 Page 1



## అత్యధిక మార్కులు సాధించిన విద్వాన్ కళాశాల విద్యార్థులు



శ్రీకాకుళం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : బొబ్బిలి విద్వాన్ జూనియర్ కాలేజీలో ప్రతీ ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా తమ ఆధిక్యతను కొనసాగించారు. 989, 988, 987, 972 అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు పూజిత, రోషిని, త్రివేణిను, అలాగే మెదటి సంవత్సరంలో 466, 465,464 అత్యధిక మార్కులు సాదించిన స్నేహా, బదరీనాద్, సాయి ప్రణతి, రిచితలను కరస్పాండెంట్ మరిపి వేణుగోపాలరావు, అధ్యాపక సిబ్బంది అభినందించారని యాజమాన్య ప్రతినిధి ధర్మారావు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో కాకినాడ శ్రీఆదిత్య కళాశాల ప్రభంజనం



శ్రీకాకుళం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో కాకినాడ శ్రీఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. మీసాల లహరి 466/470, 460 మార్కులకు పైగా 21 మంది విద్యార్థులు, 450 మార్కులకు పైబడి 48 మంది బైపీసీలో ఉత్తమ ఫలితాలు సాధించారు. గురువు కీర్తికా 439/455, 435 పైబడి 8 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ ఎం పీసీ, బైపీసీలో ఉత్తమ ఫలితాలు సాధించారు. వకాడ గాయత్రి లక్ష్మి 984/1000, వడి రుచిత 982/1000, 970 మార్కులకు పైబడి 5 మంది విద్యార్థులు సాధించారు. వీరికి విద్యా సంస్థల సెక్రటరీ ఎన్.కె.దీపక్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపకులు, తల్లిదండ్రులు, కళాశాల సీఈఓ పి.రామారావు, డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి, ప్రిన్సిపాల్ ఢిల్లీశ్వరరావు అభినందించారు.

## ప్రకృతి సాగుతోనే రైతులకు భరోసా




కొత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : శ్రీకాకుళం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి సత్యనారాయణ ఆదేశాల మేరకు, కొత్తూరు మండల వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయం వద్ద రెండు రోజుల 'ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్'శిక్షణ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఏ.డి.ఏ రాజగోపాల్ మరియు మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా మొదటి రోజు సిబ్బంది అందరూ కలిసి ఏటీఎం మోడల్ క్షేత్రాన్ని సందర్శించి, ప్రకృతి సాగు విధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం నాణ్యమైన ద్రవ జీవామృతం తయారీపై విఏఎలు, విహెచ్ఏలు, ఏఈఓలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. అలాగే నవధాన్యాల కిట్ల తయారీ, వివిధ రకాల విత్తనాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ఐటిడిఏ మండలాల డిపిఎం స్వర్ణలత, ఏఓ సుమంత్, ఏఈఓ రమేష్, డిఎంఎంటి జగన్, ఎఫ్ఎంటిలు చిన్నమ్మి, జనార్ధన, విఏలు నవీన్, దివాకర్, కేశవతో పాటు కొత్తూరు మండల సీనియర్ ట్రైనీ ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను అమలుచేయాలి




కొత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తక్షణమే పునరుద్ధరించి, నిలిచిపోయిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పనస రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరుసువాడలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లు కార్మికుల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నాయని, వాటిని వెంటనే రద్దు చేయాలని కోరారు. కార్మికులకు సంబంధించిన పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించి, వారికి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను చేకూర్చాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ, వారి సంక్షేమం కోసం బోర్డును బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో సంఘం నాయకులు కామేశ్వరరావు, గోవింద్, రామారావు, సుభాష్, శ్రీరాములు, కృష్ణ, సూర్యనారాయణ, తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## సీతారాం కుటుంబ సభ్యులకు పరామర్శ



కంచిలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: జే బైరిపురం పంచాయతీ మాజీ సర్పంచ్ ఇందుగ సీతారాం మాతృమూర్తి ఇందుగ చిట్టెమ్మ మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు పరామర్శించి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో ఇందుగా లక్ష్మీనారాయణ, ఇందుగ జానకిరామ్, కొనపల సురేష్ కుమార్, రమణ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పురోభివృద్ధికి దోహదపడండి : ప్రభుత్వ విప్ అశోక్



కవిటి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మహిళల పురోభివృద్ధికి మీరంతా దోహదపడాలంటూ మహిళా వివోఏలను ఉద్దేశించి మాట్లాడారు. శుక్రవారం రామయ్యపుట్టుగ గ్రామంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా సిఎఫ్‌లకు ఫైవ్ జి సెల్‌లను అందించే కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అందుకు మీరంతా ప్రభుత్వ పథకాలను, ఇతర సదుపాయాలను మహిళలకు తూచా తప్పక అందించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి పథకం కుటుంబాల్లో గల మహిళలకు చేరవేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. త్వరలో జరగనున్న జనగణన కార్యక్రమంలో మీరంతా భాగస్వామమై దౌత్యానికి సహకారం అందించాలని తెలిపారు. రుణ సదుపాయాలను ప్రభుత్వ పథకాలను వీలైనంత వేగంగా మహిళలకు చేరవేసి ప్రత్యక్షంగా పరోక్షంగా దోహదపడాలని హేతువపలికారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఉపాధ్యక్షులు సేపన్న వెంకటరమణ, ఏపీవోలు ప్రసాదరావు, అప్పల నరసమ్మ, గోవిందలతోపాటు మహిళా సంఘాల ప్రతినిధులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు స్వరాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు : కలెక్టర్




శ్రీకాకుళం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల జలం జీవం అనే నినాదంతో నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వేసవి దృష్ట్యా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో ఉన్న వర్షపు నీటి ఇంకుడు గుంతలను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సూచించారు. అలాగే చెరువులు, కుంటలు వంటి జలవనరుల వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.మురుగునీటి నిర్వహణలో భాగంగా ఇంటింటికీ ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రోత్సహించాలని, శుద్ధి చేసిన నీటిని మొక్కలకు పోసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలి



సీతంపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: వేసవి సెలవుల్లో విద్యార్థుల పట్ల జాగ్రత్తలు వహించాలని ఐటిడిఏ ఉప విద్యాశాఖ అధికారి పాలక నారాయడు స్పష్టం చేశారు. శుక్రవారం సీతంపేట గిరిజన బాలుర ఆశ్రమ హైస్కూల్లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాట్సాప్ ద్వారా ఉపాధ్యాయులు పంపించే సందేశాలను పరిశీలించి వాటికి అనుగుణంగా హోం వర్క్ నిర్వహించాలన్నారు. ఈ పాఠశాలల్లో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం మంచి ఫలితాలు అందిస్తున్నాయని స్పష్టం చేశారు. పాఠశాలల్లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు గూర్చి వివరించారు. మండల విద్యాశాఖ అధికారి ఆనందరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.చందరావు, సీఎంఓ చిరంజీవి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఊహిక ప్రియాంకపాల్గొన్నారు.

## దుక్కి దున్నకుండా మొక్కజొన్న సాగులో పంటకోట సంబరాలు



సంతకవిటి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మండలం వాసుదేవ పట్నం గ్రామంలో శుక్రవారం డాక్టర్ రెడ్డీస్ పౌండేషన్ ఆధ్వర్యంలో దుక్కు దున్నకుండా సాగు చేసిన మొక్కజొన్న పంట కోత సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ పౌండేషన్ సీనియర్ ఏరియా మేనేజర్ పి.తవిటినాయుడు మాట్లాడుతూ 'దుక్కు దున్నకుండా మొక్కజొన్న సాగు చేయడం వలన అధిక దిగుబడి సాధించడమే కాకుండా, రెండు తడుల నీటిని ఆదా చేయచ్చని ఖర్చు తగ్గుతుందని రైతులకు తెలియజేశారు. అంతేకాకుండా ఈ సంవత్సరం దుక్కు దున్నకుండా మొక్కజొన్న 4300 ఎకరాల వరకు సంతకవిటి మండలంలో సాగు చేశారని అన్నారు.దుక్కు దున్నకుండా మొక్కజొన్న సాగు చేయడం వల్ల ఎకరాకు 7 క్వింటాళ్ల వరకు అదనపు దిగుబడి వచ్చింది. గతంలో 34 క్వింటాళ్లు వస్తే, ఇప్పుడు 41 క్వింటాళ్లకు పైనే దిగుబడి వస్తోంది' అని అభ్యుదయ రైతు బి.చిన్నారావు ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ రెడ్డీస్ పౌండేషన్ సమన్వయకర్తలు పి.రామలక్ష్మి, కె.కిషోర్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ రోడ్డులో చలివేంద్రం ఏర్పాటు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో సాయి భవానీ మోటార్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. స్థానిక మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ గోవింద రాజులు ప్రారంభించారు. తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమం ఇసురు భాస్కర్ రెడ్డి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిరంజన్, నానాజీ, విమల్, తాతయ్య సూరి, తదితరులు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడాలి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : శాంతినికేతన్ హైస్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు మేరకు స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నీటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జల్ పఖ్వాడా ప్రతిజ్ఞ నేను ప్రతి నీటి చుక్కను ఆదా చేసి, జాగ్రత్తగా వినియోగిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. నేను నీటిని వృథా చేయను మరియు ఇతరులను కూడా నీటి సంరక్షణకు ప్రోత్సహిస్తాను. నేను నీటి వనరులను రక్షించి, వాటిని పరిశుభ్రంగా ఉంచుతాను. వర్షపు నీటిని సేకరించే చర్యలను ప్రోత్సహిస్తాను. నీరు జీవానికి అమూల్యమని అర్థం చేసుకుని, భవిష్యత్ తరాల కోసం దానిని కాపాడటానికి నా వంతు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేసారు. స్కూల్ మేనేజర్ కె.సి.పూరి ఉపాధ్యాయులు సురేఖ, శంకర్, శాంతి, రాజలక్ష్మి, యశోద, జయలక్ష్మి, ప్రమీల, స్నేహ, సరోజిని, పార్వతి, ప్రియదర్శిని ఇంటరాక్ట్ క్లబ్ సెక్రటరీ డి.హర్షవర్ధన్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ స్వాతి పాల్గొన్నారు.

## రిటైర్డ్ అయిన .. చదువుపై మమకారం



వీరఘట్టం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : విద్యా రంగంలో జిల్లానే శాసించి, పదవి విరమణ గావించినా కూడా ఆయనకు విద్యపై మమకారం పోలేదు. విద్యార్థులతో మమేకమై వారితోనే గడిపి, విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పూర్వపు జిల్లా విద్యాశాఖధికారి మరియు రిటైర్డ్ డైట్ ప్రిన్సిపాల్ తిరుమల చైతన్య తన హోదాను మర్చి విద్యార్థులతో మమేకమైన తీరు పలువురిని ఆశ్చర్యపరిచింది. ఈ సంఘటన మండలంలోని పివిఆర్ పురం (పాలమెట్ట) ప్రాథమికోన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. తిరుమల చైతన్య ఒక ప్రవేట్ కార్యక్రమానికి వెళ్తూ మార్గమధ్యంలో వున్న మండలంలోని పి.వి.ఆర్ పురం ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్య పైన తనకున్న అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి, కుశల, ప్రశ్నలను వేసి వారి ప్రతిభను గుర్తించి ప్రశంచారు. అలాగే ఉపాధ్యాయులుతో ప్రస్తుత విద్యా విధానం, అమలవుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకొని కొన్ని సలహాలు, సూచనలను ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరదాన సంపత్ కుమార్, ఉపాధ్యాయులు పద్మావతి, లక్ష్మి, జనార్దనరావు, సరస్వతి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



వీరఘట్టం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రతలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా వృద్దులు, పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేసవి నేపథ్యంలో వాతావరణంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని, అందువల్ల శరీరం నీటిశాతం ఎక్కువగా కోల్పోతుందని అన్నారు. కావున దాహంతో నిమిత్తం లేకుండా నీరు, మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ మొదలగు ద్రావణాలను తరచుగా తీసుకోవాలని అన్నారు. లేకపోతే డీహైడ్రేషన్, ఇంకా ఆలస్యం చేస్తే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. వదులుగా, లేత రంగులో ఉండే దుస్తులు ధరిస్తూ, సూర్యరశ్మి నేరుగా తగలకుండా గొడుగు, తలపాగా, టోపీ, టవల్ వంటివి వాడాలన్నారు. ఎక్కడకు వెళ్లినా వెంట త్రాగునీరు తప్పనిసరిగా ఉంచుకోవాలని చెప్పారు. వైద్య సిబ్బంది సూచించే జాగ్రత్తలను ప్రతీ ఒక్కరూ పాటించాలని అన్నారు. ఆరోగ్య పరంగా ఎక్కడ ఏ చిన్న సమస్య తలెత్తినా దగ్గరలోని వైద్య సిబ్బందిని సంప్రదించి తగు చికిత్స పొందాలన్నారు. అత్యవసరమైతే తప్ప ఆరుబయట తిరగరాదని, తప్పనిసరి అయితే సాయంత్రం వేళ తిరగాలని సూచించారు. చిన్నపాటి జాగ్రత్తలను పాటించడం ద్వారా వడదెబ్బ తగలకుండా రక్షణ పొందవచ్చని కలెక్టర్ వివరించారు.

## వైసీపీ కమిటీ సభ్యుల వెరిఫికేషన్ ప్రక్రియపై సమీక్ష



పాతపట్నం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో స్థానిక వైకాపా క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి స్థాయిలో వేగవంతం చేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో వెరిఫికేషన్ పూర్తి చేయని కమిటీ సభ్యులను వెంటనే గుర్తించాలని, క్షేత్రస్థాయిలో వారిని ప్రత్యక్షంగా కలిసి, అధికారిక వెరిఫికేషన్ లింక్ ద్వారా ప్రక్రియను పూర్తి చేయించాలని కార్యకర్తలకు సూచించారు. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటిపి ద్వారా లాగిన్ అయ్యి సభ్యుల పేరు, ఫోటో మరియు ఇతర వివరాలను క్షుణ్ణంగా సరిచూసుకోవాలని తెలిపారు. వెరిఫికేషన్ ప్రక్రియలో ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం బూత్ కమిటీ అధ్యక్షులు. బిఎల్ఏతో రెడ్డి శాంతి సమీక్షా సమావేశం నిర్వహించారు.

## పీఎం జన్‌మాన్ ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలి : ఐటీడీఏ పీవో



పాతపట్నం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : పీఎం జన్మన్ పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. శుక్రవారం ఆయన పాతపట్నం మండలం కోదూరు గ్రామంలో నిర్మిస్తున్న పీఎం జన్మన్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసిన వారికి వెంటనే బిల్లులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయుటపై వారికి అవగాహన కల్పించారు. అధికారులతో మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను దశల వారీగా పూర్తి చేసిన వారికి వెంటనే బిల్లులు మంజూరు చేయాలని ఆదేశించారు. నిర్మాణాలను పూర్తి చేయుటకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు పిఓ సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ, ఏఈ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన



సీతంపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల విద్యార్థులకు కలిగే నష్టాలపై పాలకొండ డీఎస్పీ రాంబాబు విద్యార్థులకు వివరించారు. శుక్రవారం అడ్డుబంగి బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించే అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధం, స్వీయ రక్షణ సైబర్ క్రైమ్ మారక ద్రవ్యాలు వాడకం, రహదారి ప్రమాదాలు వాటి భద్రత సంకల్పం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో సీతంపేట ఎస్సై వై.అమ్మన్నారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమావాణి, తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే అమరావతి నిర్మాణం : చింతాడ



ఆమదాలవలస, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) : అమరావతి రాజధాని పేరుతో దోపిడీ చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ ఆరోపించారు. ఆమదాలవలస పట్టణంలో వైకాపా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధాని రాష్ట్రానికి గుది బండగా మారుతుందన్నారు. హైదరాబాద్ సెంటిమెంట్‌తో అమరావతి పేరుతో లక్షలాది కోట్లు దోచుకోవడానికి కుట్ర జరుగుతుందని, చంద్రబాబు, కూటమి నాయకులు దోచుకునేందుకు ప్లాన్ చేస్తున్నారని విమర్శించారు. ఒక నగరం కొత్తగా అభివృద్ధి చెందడానికి 400 సంవత్సరాలు పడుతుందని, కొత్తగా పట్టణాలు తయారు చేస్తే ప్రజల నివసించేందుకు వీలుగా ఉండాలని సూచించారు.

## ఏపీటీఎఫ్ ధర్నాకు తరలిరండి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలో శనివారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జరగనున్న ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ నాయులు కోరారు. శుక్రవారం పలు పాఠశాలలకు వెళ్ళి ఉద్యోగ సమస్యలపై చేయనున్న ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. అసెస్మెంట్ బుక్లెట్ విధానం రద్దు, సీపీఎస్ రద్దు, అశాస్త్రీయమైన పరీక్ష విధానాలు, ప్రతీ పాఠశాల కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు కలిగి ఉండాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి, పెండింగ్‌లో గల ఆర్థిక బకాయిల విడుదల తదితర ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై జిల్లా కేంద్రాల్లో ఒక్కరోజు ధర్నాకి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ కార్యకర్తలు హెచ్చు సంఖ్యలో హాజరు కావాలని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు జిల్లా కౌన్సిలర్లు నీలమోహన్ రావు, మురళీధర్ మరియు కె.నీలాచలం నాయుడులు ప్రకటనలో తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## ఉన్నత పాఠశాలకు మెగా డీఎస్సీ ఉపాధ్యాయుల వితరణ



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: మెగా డిఎస్‌సి 2025 ద్వారా ఎంపికై, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇచ్ఛాపురంలో పనిచేస్తున్న భారతమ్మ, స్వర్ణకుమారి, వెంకటరత్నం, శ్రీలత, షేక్ ఖాదర్ బాష, పాపారావు, రాము, విక్రమ్ పాఠశాలకు 22వేల రూపాయల విలువ గల సౌండ్ సిస్టంను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యారావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లత, పాఠశాల యాజమాన్య కమిటీ కో ఆప్షన్ మెంబర్ ఆసి గౌరీ శంకర్, సీనియర్ ఉపాధ్యాయులు జయలక్ష్మి, కామరాజు, సూర్యం, వ్యాయామ ఉపాధ్యాయులు గణేష్, రంగారావుతో పాటు మిగిలిన పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి



మెళియాపుట్టి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మండలం జాడిపల్లి రైతు సేవ కేంద్రంలో గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు, ప్రకృతి సేద్య సిబ్బందికి రెండు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా రైతులు క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేసుకునే వివిధ పద్ధతులపైన పూర్తిగా వ్యవసాయ ఉద్యాన, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి పూర్తిగా అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా ఐటీడీఏ ఐటీడీఏ ప్రకృతి వ్యవసాయ జిల్లా మేనేజర్ ఎస్.స్వర్ణలత విచ్చేసి సిబ్బందికి సరైన అవగాహన కల్పించారు. ముందుగా క్షేత్రస్థాయిలో పెద్ద పద్మాపురంలో ధర్మరాజు అనే రైతు ప్రకృతి వ్యవసాయంలో ఆచరిస్తున్న పద్ధతులు, ఏటీఎం మోడల్ అలాగే జీవామృతం తయారు చేయు విధానాలు గురించి అవగాహన కల్పించారు. ఈ విధివిధానాలన్నీ కూడా రైతులకు క్షేత్రస్థాయిలో వివరంగా తెలియజేసి సరైన అవగాహన కల్పించవలసిందిగా గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారి ఎస్.దాన కర్ణుడు, మెళియాపుట్టి ఉద్యాన శాఖ అధికారి ప్రియాంక, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ నిర్వహణపై కమిషనర్ తనిఖీ

వార్త ప్రభావం



రాజాం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: రాజాం మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా వాటర్ ప్లాంట్స్ నిర్వహణ అనే శీర్షిక వార్త దినపత్రికలో ప్రచురింపగా తక్షణమే మున్సిపల్ కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు స్పందించి మున్సిపాలిటీలో ఉన్న వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ నిర్వాహకులతో మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన నీళ్లను సరఫరా చేయాలని సూచించారు. అలాగే వాటర్ శాంపిల్స్, టి.డి.ఎస్ సహాయంతో నీళ్ల నాణ్యతను పరిశీలించారు. అదేవిధంగా వాటర్ క్యాన్లను శుభ్రం చేసుకోవాలని, ప్లాంట్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన మంచినీళ్లను పంపిణీ చేసే విధంగా నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలని, లేని యెడల వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్‌తో పాటు ఏఈ వెంకట, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బడి పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభం



పాతపట్నం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుండి 23వ తేదీ వరకు బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖా అధికారులు ఎ.గోవిందరావు, సిహెచ్ తిరుమలరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యా యులు ఇంటింటికి వెళ్లి విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేసి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలని సూచించారు. గత సంవత్సరం కంటే కనీసం 10 శాతం ప్రవేశాలు పెరగాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. పాతపట్నం మండలంలో బడిపిలుస్తోంది కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బడి పిలుస్తుంది కార్యక్రమంలో ఎంఈఓ గోవిందరావు పాల్గొని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు అంశాలను వివరించారు.

## అగ్నిప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన



ఆమదాలవలస, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త): అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆమదాల వలస పట్టణంలో ఉన్న జ్యోతీరావు పూలే విద్యాలయంలో అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవ గాహన కల్పించారు. నీటిలో ప్రమాదవశాత్తు మునిగిపోతే ఎలా రక్షించాలో ప్రయోగాత్మకంగా వివరించినట్లు ఫైర్ ఆఫీసర్ సనపల శ్రీనివాసరావు తెలిపారు. కరెంట్ షాక్ తగిలే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం నుంచి సులువుగా కాపాడుకోవచ్చునని తెలియజేశారు. విద్యార్థులు గ్యాస్ వాడే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని మాక్ డ్రిల్ ద్వారా వివరించారు. ఫైర్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కందిరీగలో దాడి.. 24 మందికి గాయాలు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఉన్న అన్నక్యాంటీన్‌లో మధ్యాహ్నం భోజనం కోసం వచ్చిన శ్రీకాకుళం, సరియాపల్లి, కొత్తపేట, చల్లపేట, భవాజీపేట తదితర గ్రామాలకు చెందిన 24 మందిపై శుక్రవారం కందిరీగలు దాడిచేశాయి. వీరికి స్థానిక ప్రభు త్వ అసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అందులో సరియాపల్లికి చెందిన బి.గంగులకు తీవ్రంగా దాడి చేయటంలో ఆయన ఇంకా అసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే అన్నక్యాంటీన్‌కు పక్కన ఉన్న వాటర్ ట్యాంక్‌కు కందిరీగల పట్టు ఉండటం వల్ల పదేపదే దాడులు చేస్తున్నాయని, వాటిని అధికారులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## కర్తలిలో నీటి సంరక్షణ ... సుస్థిర ఆంధ్రకు మార్గం కార్యక్రమం



కంచిలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నీటి సంరక్షణ సుస్థిర ఆంధ్రకు మార్గం అనే కార్యక్రమంలో భాగంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఎంఎస్ పల్లి పంచాయతీ మరియు కొల్లూరు పంచాయతీ కర్తలిలో మండల డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. అలాగే జలధార జలహారతి కార్యక్రమంలో భాగంగా ఎంఎస్ పల్లి సచివాలయం పరిధిలో ఇంకుడు గుంత ఏర్పాటు చెయ్యడం జరిగింది. ప్రభుత్వం ఆశయం నెరవేర్చే విధంగా ఈ రెండు పంచాయతీలు ముందున్నాయని ఐటీడీపి కంచిలి మండల అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో తిరుమలరావు, ఎంఎస్ పల్లి, కొల్లూరు పంచాయతీ సిబ్బంది, నాయకులు కిషోర్, శ్రీకాంత్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 51వ వర్ధంతి

పాతపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : స్థానిక మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్.బాలామణి అధ్యక్షతన, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 51 వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఉన్న సర్వేపల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారులు ఎ గోవిందరావు, సిహెచ్ తిరుమలరావు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు మద్ది రమణకు ట్రస్ట్ తరపున శాలువతో సన్మానం చేసి జ్ఞాపిక బహుకరించారు. ఉపాధ్యాయులు బి.రాజేశ్వరి, ఎ.దాలయ్య, జె.గాయత్రి, ఎం.రమణ, హెచ్. శ్యామల, ఎం.ఢిల్లేశ్వరరావు, టి.శ్రీదేవి, సుధారాణి, ఎస్.చిన్నా పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలు సమర్థంగా పనిచేయాలి : కూన



ఆమదాలవలస, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త): ప్రభుత్వ రంగ సంస్థలు పాద దర్శకంగా, సమర్థవంతంగా పని చేయాలని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ పియుసి సమావేశం శుక్రవారం రెండవ రోజు అమరావతిలోని వెలగపూడి శాసనసభ కార్యాలయంలో పియుసి చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా పియుసి కమిటీ చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ప్రభుత్వ సంస్థల గత ఐదేళ్ల ఆదాయ, వ్యయాలు, వార్షిక నివేదికలు, సాధారణ కార్యకలాపాలను పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులు అందించాలన్నారు. సమావేశంలో పియుసి కమిటీ సభ్యులైన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, గిడ్డి సత్యనారాయణ, పియుసి అధికారులు పాల్గొన్నారు.

## జనగణనలో ప్రజలందరూ పాల్గొనాలి



ఆత్మకూరు (నెల్లూరు), ఏప్రిల్ 17, ప్రభాతవార్త: దేశప్రగతికి జనగణన అత్యంత అవసరమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులో జనగణన కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) ప్రక్రియలో ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తన వివరాలను స్వచ్ఛందంగా నమోదు చేసుకున్నారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను ఆత్మకూరు తహసిల్దార్ మంత్రికి వివరించగా మంత్రి ఆనం స్వయంగా వెబ్‌సైట్ ద్వారా వివరాలను నమోదు చేశారు. జనగణనలో పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని జిల్లా కలెక్టర్ తరపున ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని, తహసిల్దార్ పి.పద్మజా కుమారి ప్రత్యేకంగా సత్కరించారు. ఈసందర్భంగా మంత్రి రామానారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఆర్థికసంస్కరణలు, పేదల అభ్యున్నతికి జనగణన కీలకమని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జనగణన కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహా ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని తెలిపారు. దేశంలోని మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న ప్రతి వ్యక్తి కూడా తమ కుటుంబ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.దేశ జనాభా లెక్కలు సక్రమంగా నమోదు కావడం ద్వారా అభివృద్ధి ప్రణాళికలు, యువతకు ఉపాది అవకాశాలు, పరిశ్రమల స్థాపనకు దోహదపడుతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున జనగణనలో పాల్గొని దేశాభివృద్ధికి ధృఢమైన పునాది వేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. ఈనెల 30వ తేదీ వరకు ఎన్యుమరేటర్‌లు ఇంటింటికి వెళ్ళి భౌతికంగా ఇళ్ళ గణణ ప్రక్రియను చేపడతారని తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

### పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు

## వైభవంగా నిర్వహిస్తాం

- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



రాపూరు (నెల్లూరు), ఏప్రిల్ 17 ప్రభాతవార్త: పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణతో కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి మే 3వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని శాఖల అధికారులు సిద్ధం కావాలి అని మంత్రి ఆనం కోరారు. శ్రీ పెనుశిల లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలను త్వరలోనే రాష్ట్ర పండువగా ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఫెస్టివల్ కమిటీని చెన్ను తిరిపాల్ రెడ్డి అధ్యక్షతన నియమించడం జరిగిందన్నారు. కమిటీ సభ్యులు బాధ్యతగా పనిచేయాలన్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ స్వామివారిని ప్రశాంతంగా దర్శించుకునేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు జారిచేశారు. తమ ప్రభుత్వం విజయవంతంగా మహిళలకు ఉచిత ప్రయాణం స్త్రీ శక్తి పథకం ప్రవేశ పెట్టడం ద్వారా గత ఏడాది కంటే కూడా ఈ ఏడాది మహిళల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అధికారులు అధిక సంఖ్యలో బస్సులను నడపాలని, విద్యుత్, పోలీస్, ఫైర్, మెడికల్, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీ శాఖల అధికారులు భక్తుల అవసరాల మేరకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. హనుమంతుని సేవ, గరుడ సేవ, కళ్యాణ ఉత్సవం ప్రధాన రోజుల్లో భక్తులకు ఉచితంగా లడ్డూ ప్రసాదం పంపిణీ చేస్తామని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. నిన్న సుమారు 3 గంటల పాటు దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించి, రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధిపై కీలకమైన ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి ఆలయం పట్ల క్రమశిక్షణ, చిత్తశుద్ధి కలిగి ఉత్సవాలను, బ్రహ్మోత్సవాలను భక్తుల విశ్వాసాల మేరకు నిర్వహించాలాన్న సీఎం చంద్రబాబు సూచనల మేరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎన్నడూ లేని విధంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆర్డీఓ అనూష, తిరుపతి ఆర్‌జెసి ఆజాద్, ఫెస్టివల్ కమిటీ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, రాపూరు మండల టీడీపీ అధ్యక్షులు చెన్ను అశోక్‌రెడ్డి, రాపూరు సొసైటీ అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి, తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయుడు, పేస్టివల్ కమిటీ సభ్యులు పీర్ల సోమయ్య, పేమ్మసాని సుగుణమ్మ, ఇతర సభ్యులు, ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్, కోన దేవస్థానం ఇంచార్జి ఈఓ కోవూరు జనార్దన్ రెడ్డి, ప్రధాన అర్చకులు గుండ్లురు రామయ్యస్వామి, పెంచలయ్యస్వామి వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు వున్నారు.



## దుర్గమ్మవారి ఆలయంలో 20న అక్షయ తృతీయ

ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో "అక్షయ తృతీయ" మరియు "శంకర జయంతి" ఉత్సవాలను వేదోక్తంగా నిర్వహిసామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. ఈనెల 20న అక్షయ తృతీయ సందర్భంగా "శ్రీ మహాలక్ష్మి యాగం ఉదయం 9 గంటలకు దేవస్థాన యాగశాల వద్ద నిర్వహిస్తామన్నారు. ఈనెల 21న శ్రీ శంకర జయంతి ఉత్సవాలు ఆగమానుసారం నిర్వహిస్తామని తెలిపారు.

**మొదటి, రెండవ అంతస్థులో భక్తులకు అన్నప్రసాదం:** దుర్గమ్మవారి భక్తులకు వేసవి కాలము భక్తులు అధిక తాకిడి సందర్భముగా మహా మండపము రెండవ అంతస్తు హాలు, మొదటి అంతస్తు హాలు నందు కూడా భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేసినట్లు ఇఒ తెలిపారు.

**భక్తుల దాహార్తి తీర్చడానికి దాతలకు ఆహ్వానం:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ఇంద్రకీలాద్రిపై చల్లని మజ్జిగ, తాగునీటి పంపిణీకి దాతలు ముందుకు రావాలని ఈ.ఓ వి.కె. శీనా నాయక్ పిలుపునిచ్చారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఇంద్రకీలాద్రికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం భక్తులకు ఉచిత తాగునీరు, మజ్జిగ పంపిణీ, చంటి పిల్లలకు బిస్కెట్లు జూన్ 15వ తేదీ వరకు నిరంతరాయంగా జరుగుతుంది. ఈ పుణ్యకార్యంలో భాగస్వాములు కావాలనుకునే దాతలు రోజుకు కేవలం రూ.650/ చెల్లించి రశీదు పొంది ఈ సేవా కార్యక్రమంలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర దేవాదాయ శాఖ ఎక్స్ అఫీషియో సెక్రటరీ డా ఎం. హరిజవహర్‌లాల్ శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో దేవస్థానం అర్చక బృందం స్వాగతం పలికిన అనంతరం, వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ ఈవో వీకే శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ కలిసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. అనంతరం హరిజవహర్ లాల్ దంపతులు దేవస్థాన అన్నప్రసాద వితరణ కేంద్రానికి చేరుకున్నారు. భక్తులతో కలిసి కూర్చుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. తమ కుమార్తె జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన పథకానికి హరి జవహర్ లాల్ విరాళం అంద జేశారు. చైత్ర అమా వాస్య సందర్భంగా శుక్ర వారం చండీ హోమంలో 459మంది ఉభయ దాతలు పూజలు నిర్వహించుకొన్నారు.



## జగన్ హాయాంలో దేశంలోనే అతిపెద్ద మద్యం కుంభకోణం

- సొంత మద్యం బ్రాండ్లతో జనం ప్రాణాలు తీశారు
- మద్యం వ్యాపారంలో ఎలాంటి అవకతవకలకు చోటివ్వబోము
- ఎక్సైజ్ సురక్ష, ట్రాక్ అండ్ ట్రేస్‌తో విప్లవాత్మక మార్పులు
- గుంటూరులో మద్యం షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర



గుంటూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: ఎక్సైజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ఎక్సైజ్ కార్యాలయానికి వచ్చిన మంత్రి తొలుత మద్యం పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంపిల్స్ పరిశీలించారు. అనంతరం మద్యం షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపు స్టాక్ రికార్డుల్ని తనిఖీ చేశారు. ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా బాటిళ్లను స్కాన్ చేసి వివరాలను పరిశీలించారు. షాపుకు వచ్చిన మద్యం కొనుగోలు దారులతో మాట్లాడి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్సైజ్ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని ప్రజలకు నాణ్యమైన మద్యాన్ని అందించామని స్పష్టం చేశారు. గతంలో ప్రభుత్వ మద్యం షాపుల పేరుతో కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారని సొంత బ్రాండ్లను అమ్మకంతో జేబులు నింపుకున్నారని విమర్శించారు. క్వాలిటీకి తిలోదకాలిచ్చి కల్తీ మద్యాన్ని అమ్మారని ఫలితంగా గత ఐదేళ్లలో సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. లక్షలాది మంది కిడ్నీ, లివర్ సమస్యలతో ఇప్పటికీ ఆస్పత్రుల్లో ప్రాణాలతో పోరాడుతున్నా రని తెలిపారు.

**మద్యం అమ్మకాల్లో వినూత్న మార్పులు:** మద్యం అమ్మకాల్లో వినూత్న మార్పులు తీసుకొచ్చే లక్ష్యంతో విశాఖపట్నం, కాకినాడ, చిత్తూరు, కర్నూలు, గుంటూరులో టెస్టింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఈఎన్‌ఏ నుంచి డిస్టిలరీ, బాటిలింగ్ వరకు అన్ని చోట్ల పరీక్షలు నిర్వహిస్తున్నామని, బ్యాచ్‌ల వారీగా పరీక్షించిన తర్వాతే షాపులకు మద్యం తరలిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. కల్తీకి అవకాశమే లేకుండా ఎక్సైజ్ సురక్ష యాప్ తీసుకొచ్చామని.. ఆ యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్‌ను ట్రాక్ అండ్ ట్రేస్ చేయడంతో పాటు తయారీ నుండి ప్రతి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ఏ దశలో కూడా తప్పు జరగడానికి వీల్లేకుండా చర్యలు తీసుకున్నామని టైమింగ్స్, ఎమ్మార్పీ విషయాల్లో ఉల్లంఘనలకు పాల్పడకుండా అధికారులకు కీలక ఆదేశాలిచ్చామని తెలిపారు.

**కుంభకోణంపై పారదర్శక విచారణ:** రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ల్యాబ్‌లను అవసరం మేరకు మరిన్ని పెంచేలా సన్నాహాలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల ఫలితంగా పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం రవాణా నిలిచిపోయిందని అన్నారు. నాణ్యమైన మద్యం అందుబాటులో ఉండడంతో సరిహద్దు జిల్లాల్లో అమ్మకాలు కూడా 30 నుండి 50శాతం వరకు పెరిగాయని అన్నారు. జగన్ రెడ్డి హాయాంలో దేశంలోనే అతిపెద్ద మద్యం కుంభకోణానికి పాల్పడ్డారని, దీనిపై విచారణ పారదర్శకంగా జరుగుతోందని తెలిపారు. తప్పు చేసిన వారు ఎప్పటికీ తప్పించుకోలేరనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రతి మద్యం షాపులో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఏ షాప్ ఎప్పుడు తెరుస్తున్నారు, ఎప్పుడు మూస్తున్నారో పరిశీలించడం లక్ష్యంగా ఎక్సైజ్ ఐ యాప్ అందుబాటులో ఉంచామన్నారు. ఎక్కడైనా తప్పు జరిగినట్లు గమనిస్తే ప్రజలు ఫిర్యాదు చేసే వెసులుబాటు కల్పించామన్నారు.

## నియోజకవర్గాల విభజనకు బ్రేక్

- లోక్ సభలో విగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు
- రాజకీయ నిరుద్యోగులకు నిరుత్సాహం

అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో: కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు శుక్రవారం వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులను కేంద్రం వెనక్కి తీసుకుంది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ, మహిళా రిజర్వేషన్ల ప్రక్రియ నిలిచిపోయినట్లుంది. దీంతో నియోజక వర్గాల పునర్విభజన జరిగితే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రస్తుతం ఉన్న 14శాసనసభ స్థానాలు 20 శాసనసభ స్థానాలుగా, రెండు లోక్ సభ స్థానాలు మూడు స్థానాలుగా పెరుగుతాయని రాజకీయ నిరుద్యోగులు ఆశించారు. పార్లమెంట్లో శుక్రవారం జరిగిన ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని, అడ్డదిడ్డంగా ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటే ఊరుకునేది లేదని ప్రతిపక్షాలు ముందస్తుగా హెచ్చరించిన విధంగానే ఇండియా ప్రభుత్వానికి గట్టి దెబ్బ కొట్టాయి. రాజ్యాంగ సవరణ బిల్లుకు మొత్తం పోలైన ఓట్లు 528. అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. మూడింట రెండు వంతుల మెజారిటీ పార్లమెంట్ సభ్యుల ఆమోదం తెలపకపోవడంతో దేశవ్యాప్తంగా ఎంపీ సీట్లు పెంచాలని కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు బ్రేక్ పడినట్లు అయింది. ఈ బిల్లు విషయంలో ఆంధ్రప్రదేశ్లోని ప్రధాన రాజకీయ పార్టీలు టిడిపి, వైసిపి, జనసేనలు ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాయి. ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీ ఎంపీలు మద్దతు పలకడంతో పాటు ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా కొన్ని ప్రతిపాదనలు ఎన్డీఏ ప్రభుత్వానికి సూచిస్తూనే మద్దతు పలికిన విషయం తెలిసిందే. మహిళా రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్లో ఒకే అయితే సంబరాలు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ చెందిన మహిళా ప్రజాప్రతులు ఢిల్లీకి కూడా వెళ్లి ముఖ్యనేతలు కలిశారు. జిల్లాల్లో కూడా రాజకీయాలు కచ్చితంగా మహిళా నాయకురాలు సంబరాలు చేసుకోవాలని ఆశించారు. అదే సమయంలో నియోజక వర్గాల పునరు విభజన చట్టం బిల్లు ఒకే అయితే రాబోయే ఎన్నికల్లో లోక్ సభ, శాసనసభ స్థానాలకు మనం కూడా పోటీ చేయవచ్చని, మనం కూడా గట్టి ప్రయత్నం చేయవచ్చు అని టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి, వామపక్ష పార్టీల్లో ఎందరో రాజకీయ నిరుద్యోగులు ఆశించారు. అయితే ఢిల్లీలో శుక్రవారం జరిగిన పక్రియతో రాజకీయ నిరుద్యోగుల ఆశలు నిరాశలు అయ్యాయి.

## అవినీతి రహిత పాలనపై దృష్టి సారించండి



- ప్రజలకు ప్రభుత్వ సేవల్ని అందించేందుకు అమలు చేయాల్సిన విధానాలపై అధ్యయనం
- సింగపూర్ వెళ్ళుతున్న మంత్రుల బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శనం

విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజలకు ఇంకా వేగంగా, మెరుగ్గా, అవినీతికి తావులేకుండా ప్రభుత్వ సేవల్ని అందించేందుకు అమలు చేయాల్సిన విధానాల్ని సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేయాలని మంత్రులకు సూచించారు. ఇది అత్యంత అవసరమైన విషయంగా వివరించాను. సింగపూర్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉత్తమ పరిపాలనా విధానాలపై శిక్షణ కోసం ఈ నెల 21 నుంచి 27 వరకు ఆ దేశంలో పర్యటించనున్న మంత్రులతో చంద్రబాబు టీట్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ అంటే మొదటి నుంచీ సానుకూల దృక్పథం ఉండే సింగపూర్‌ను సైతం గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం చెడగొట్టేందుకు ప్రయత్నించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. వాళ్లకు నచ్చజెప్పి రాష్ట్రానికి తిరిగి రప్పించేందుకు చాలా కష్టపడాల్సి వస్తోందని మంత్రులతో అన్నారు. సింగపూర్ ప్రభుత్వ ఉత్తమ విధానాల్ని అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేసేందుకు కృషి చేయాలని మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. రాజధాని అమరావతిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధి ప్రాజెక్టు చేపట్టిన సింగపూర్ సంస్థల్ని అప్పటి సీఎం జగన్ తీవ్ర వేధింపులకు గురిచేసి వెళ్లగొట్టారని, దాంతో వాళ్లు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా ఆంధ్రప్రదేశ్‌కి రావాలంటే భయపడిపోయారని ముఖ్యమంత్రి వివరించారు. ఉత్తమ పరిపాలనా విధానాలు, అభివృద్ధిలో సింగపూర్ ప్రపంచానికి ఒక నమూనాగా నిలిచిందని సీఎం అన్నారు. అప్పట్లో సింగపూర్‌లో చూసే హైదరాబాద్‌లో రాత్రిపూట రోడ్లు శుభ్రం చేసే విధానం ప్రవేశపెట్టామని, ఆ తర్వాత మిగతా నగరాలకు విస్తరించామని తెలిపారు. విస్తృతంగా మొక్కలు నాటుతూ పచ్చదనం పెంపొందించడం వంటివి చూసినవేనన్నారు.

**ఎకనమిక్ జోన్ అమరావతిలోనే అభివృద్ధి చేసేవారు:** మంత్రులు సింగపూర్ నుంచి తిరిగొచ్చాక అక్కడ నేర్చుకున్న విధానాలపై మిగతా మంత్రులు, అధికారులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. సింగపూర్‌లో తగినంత స్థలం లేకపోవడం వల్ల ప్రభుత్వం మలేషియాలో ఎకనమిక్ జోన్ అభివృద్ధి చేస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో జగన్ రాజధానిపై కక్షకట్టకుండా, సింగపూర్ సంస్థల్ని తరిమికొట్టకుండా ఉంటే ఆ ఎకనమిక్ జోన్ అమరావతిలోనే అభివృద్ధి చేసేవారని వెల్లడించారు.

మంత్రులు సింగపూర్ నుంచి తిరిగొచ్చాక అక్కడ నేర్చుకున్న విధానాలపై మిగతా మంత్రులు, అధికారులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. సింగపూర్‌లో తగినంత స్థలం లేకపోవడం వల్ల ప్రభుత్వం మలేషియాలో ఎకనమిక్ జోన్ అభివృద్ధి చేస్తోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో జగన్ రాజధానిపై కక్షకట్టకుండా, సింగపూర్ సంస్థల్ని తరిమికొట్టకుండా ఉంటే ఆ ఎకనమిక్ జోన్ అమరావతిలోనే అభివృద్ధి చేసేవారని వెల్లడించారు. రాజధాని అమరావతిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధి ప్రాజెక్టు చేపట్టిన సింగపూర్ సంస్థల్ని అప్పటి సీఎం జగన్ తీవ్ర వేధింపులకు గురిచేసి వెళ్లగొట్టారని, దాంతో వాళ్లు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా ఆంధ్రప్రదేశ్‌కి రావాలంటే భయపడిపోయారని ముఖ్యమంత్రి వివరించారు. ఏపిపై సింగపూర్ పెట్టుబడుదారులకు నమ్మకం, విశ్వాసం కలిగించాలని మంత్రుల బృందానికి సిఎం చంద్రబాబు సూచించారు.

## బస్సును ఢీకొన్న కారు: ఆరుగురు సజీవదహనం



**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** కర్ణాటకలోని యాద్గిర్ జిల్లాలో గురువారం ఉదయం ప్రైవేటు బస్సును కారు ఢీకొన్న ఘటనలో కారులో ప్ర యాణిస్తున్న ఆరుగురు సజీవ దహనం అయ్యారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు ఇలా వున్నాయి. యాద్గిర్ జిల్లా శాంతాపూర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారి 151ఎ వద్ద ఓ ప్రైవేటు బస్సును ఎదురుగా వచ్చిన కారు వేగంగా ఢీకొంది. ఈ ఘట నలో కారుతో పాటు బస్సు ముందరి భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారు నిమిషాల వ్యవధిలో మంటల్లో చిక్కుకోగా అందులో ప్ర యాణిస్తున్న ఎనిమిది మందిలో ఆరుగురు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు.

## జగన్ ఇంట్లో ఉన్నా, బయట ఉన్నా నష్టమే

- స్థానికసంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి
- టిడిపి క్షేత్రస్థాయి నాయకత్వానికి సిఎం చంద్రబాబు పిలుపు



విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని టిడిపి క్షేత్రస్థాయి నాయకత్వానికి సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. వివిధ సర్వేల ద్వారా ప్రజాప్రతినిధుల పనితీరు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు గురించి తెలుసుకుంటున్నట్లు వెల్లడించారు. నాయకులు ప్రజలకు నష్టం కలిగించే పనులు చేసినా, కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గినా పార్టీకి నష్టమన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో క్లస్టర్ ఇన్‌ఛార్జీలతో కాఫీ కబుర్లు పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. బలమున్న నియోజకవర్గాన్ని అసమర్థ నాయకుడి చేతిలో పెడితే ఓటమి ఖాయమని హెచ్చరించారు. మంచి నాయకుడ్ని బలహీన నియోజకవర్గానికి పంపిస్తే పార్టీ గెలుస్తుందని చంద్రబాబు ఉద్ఘాటించారు. కార్యకర్తలు నిత్య విద్యార్థుల్లా ఉండాలని సూచించారు. జీవితాంతం నేర్చుకోవాలన్న సీఎం తనకే తెలుసనుకుంటే అక్కడితోనే ఆగిపోతారని హితవుపలికారు. శిక్షణలో నేర్చుకున్న అంశాల్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. వీలైనంత మంది కార్యకర్తల్ని ఈ3 (ఎథిక్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్) ద్వారా ఆర్థికంగా పైకి తీసుకొస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీని లేకుండా చేస్తామని ప్రగల్భాలు పలికిన వాళ్లే కాలగర్భంలో కలిసిపోయారని గుర్తుచేశారు. కేడర్‌ను పట్టించుకునే పార్టీ టీడీపీ అని స్పష్టంచేశారు. తొలి నుంచీ ఇది పార్టీ సంస్కృతిలో భాగమని తెలిపారు. పార్టీ కోసం ప్రాణాలర్పించిన, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్యకర్తల పిల్లల్ని చదివిస్తున్నామని గుర్తుచేశారు. జలధార కార్యక్రమంలో భాగంగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక చేపట్టామని దీనిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. రాష్ట్రమంతటా మే 15వ తేదీకే పంటలకు నీళ్లివ్వబోతున్నామని చంద్రబాబు తెలిపారు. కార్యకర్తలకిస్తున్న యోగా శిక్షణపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.

జగన్ ఇంట్లో ఉంటే ఆయన ఇంటి వరకే నష్టమనీ కానీ రాజకీయాల్లో ఉంటే రాష్ట్రానికి నష్టమని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ నాయకులు పొట్టేళ్లను నరికి రక్తాభిషేకాలు చేస్తున్నారని అధికారంలోకి వస్తే రప్పా రప్పా నరుకుతాం అని పోస్టర్లు పెడుతున్నారని మండిపడ్డారు. ఇదీ వాళ్ల సంస్కృతి అని చంద్రబాబు దుయ్యబట్టారు. వాళ్ల అరాచకాలు, దుర్మార్గాల్ని క్షేత్రస్థాయిలో వివరించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

పనితీరు ప్రాతిపదికగా ఒక మండలాధ్యక్షురాలిని, క్లస్టర్ ఇన్‌ఛార్జిని పార్టీలో అత్యున్నతమైన పొలిట్‌బ్యూరోలోకి తీసుకున్నామని సిఎం వివరించారు. కార్యకర్తే అధినేత అన్న విధానానికి ఇదే నిదర్శనమన్నారు.

పొలిట్‌బ్యూరోలోకి తీసుకోవాలని తనకెవరూ సిఫార్సు చేయలేదని పార్టీ కోసం వారుపడ్డ కష్టాన్ని గుర్తించి పదవులిచ్చామని చంద్రబాబు వెల్లడించారు. పని చేసేవారికి గౌరవం, గుర్తింపు తప్పకుండా లభిస్తుందని భరోసానిచ్చారు. ఎన్నికలకు ముందు పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలు, ఎన్నికల మేనిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లారని నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

అధికారంలోకి వచ్చాక ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఆ హామీల్ని అమలు చేశామని గతంలో కంటే రెట్టింపు సంక్షేమం అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వం ఏ పని చేసినా దాని ఫలితం పార్టీకే దక్కుతుందని 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజామోదం ఉన్నవారికే టికెట్లు ఇచ్చామని గుర్తుచేశారు. ఐవీఆర్‌ఎస్ ద్వారా అభిప్రాయం తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేశామని గుర్తుచేశారు. ఫలానా వాళ్లు గెలవరనుకుంటే తనకు సన్నిహితంగా ఉన్నా సరే టికెట్టు ఇవ్వలేదన్నారు.

### వీగిపోయింది డీలిమిటేషన్ బిల్లే

## మహిళా బిల్లు కాదు

- పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: విపక్షాలు మహిళా రిజర్వేషన్‌కు వ్యతిరేకం కాదని, 2023లో ఆమోదం పొందిన బిల్లును వెంటనే అమలు చేయాలని ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేసారు. 543 లోక్‌సభ స్థానాల్లో 33 శాతం కోటా వర్తింపజేయాలని కోరారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో బిజెపి కుతంత్రాలకు పాల్పడిందని, అయితే వారి మాయోపాయం ఫలించలేదని ఆమె దుయ్యబట్టారు. ఇది ఎన్‌డియే అధర్మంపై ఇండియా కూటమి సాధించిన ధర్మయుద్ధ విజయమని, ప్రజాస్వామ్యం నిలబడిందని ఆమె పేర్కొన్నారు.

ఈ సందర్భంగా షర్మిల స్పందిస్తూ "విఫలమైంది అతి గతి లేని డీలిమిటేషన్ బిల్లే తప్ప, మహిళా రిజర్వేషన్ బిల్లు కాదు. మహిళా బిల్లుకు 2023లోనే ఆమోదం లభించింది. విపక్షాలు ఎన్నడూ మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రను మాత్రమే ప్రతిపక్షాలు తిప్పికొట్టాయి" అని స్పష్టం చేశారు. మహిళల పేరుతో నీచ రాజకీయాలు చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి, బిజెపికి ఇది చెంపపెట్టు లాంటిదని ఆమె ఘాటుగా విమర్శించారు. సాధికారత పేరుతో సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీయాలనే బిజెపి కుయుక్తులు చెల్లలేదని అన్నారు. ఇది భారతదేశ ప్రజల విజయమని, బిజెపి రాజకీయ దురుద్దేశానికి ఇది చరమ గీతమని అభివర్ణించారు. ప్రతిపక్షాలపై బురదజల్లడం మాని, మహిళలపై చిత్తశుద్ధి ఉంటే 2023లో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. దేశంలోని 543 లోక్‌సభ స్థానాల్లో వెంటనే 33 శాతం రిజర్వేషన్లు కల్పించి, తమ నిజాయతీని నిరూపించుకోవాలని బిజెపికి సవాల్ విసిరారు.

## ఆ పార్టీలు మూల్యం చెల్లించుకుంటాయి

- మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును వ్యతిరేకించిన పార్టీలపై జగన్ విమర్శలు



విజయవాడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును వ్యతిరేకించిన పార్టీలు భవిష్యత్తులో దారుణమైన మూల్యం చెల్లించక తప్పదని మాజీ సిఎం వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. ఈ పరిణామంతో మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరగలేదని అన్నారు. 2026 జనాభా లెక్కలతో డీలిమిటేషన్ చేస్తే దక్షిణాదికి నష్టమని ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ నియంత్రణ పాటించినందుకు శిక్ష అనుభవించాల్సి వస్తోందని అన్నారు. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో వ్యతిరేకించిన పార్టీలు తాము ఏం సాధించాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని జగన్ సూచించారు. ఈ బిల్లు ఆమోదం పొందకపోవడం వల్ల మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకు ఏకకాలంలో అన్యాయం జరిగిందని, రాజకీయ పార్టీలు ఈ అన్యాయంపై ఎందుకు మౌనంగా ఉంటున్నాయో అర్థం కావడం లేదని జగన్ ట్వీట్ చేశారు.

18-04pg10exHMNWJQEG.qxd:18-04pg10exHMNWJQEG.qxd 1/1/02 7:06 AM Page 1



# సింగ్ ఈజ్ కింగ్




**బెంగళూర్**

టీమిండియా పేసర్ అర్షదీప్ సింగ్... ఐపీఎల్‌లో మరోఘనత అందుకున్నాడు.వంద వికెట్ల క్లబ్‌లో చేరాడు. రికల్టన్, సూర్యకుమార్‌లను వరుస బంతుల్లో అవుట్ చేసి ముంబై నడ్డివిరిచిన అర్షదీప్...స్లాగ్ ఓవర్లలో రూథర్‌ఫోర్డ్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. 4 ఓవర్ల కోటాలో 22 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. పంజాబ్ కింగ్స్ విజయాల్లో తన దైన రోల్ పోషిస్తున్నాడు.అయితే ఐపీఎల్‌లో 224 వికెట్లతో అందరికంటే ముందుండగా, భువనేశ్వర్ ఈ ఐపీఎల్ సీజన్‌లోనే 200 వికెట్ల క్లబ్‌లో చేరాడు. ప్రస్తుతం అతని ఖాతాలో 205 వికెట్లు ఉన్నాయి. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ యంగ్ పేసర్ అర్షదీప్ సింగ్ నిప్పులు చెరిగే బంతులతో విరుచుకుపడ్డాడు. తన రెండో ఓవర్‌లోనే మ్యాజిక్ చేసిన అర్షదీప్... తొలి బంతికే రికల్టన్‌ను అవుట్ చేసి పెవిలియన్ పంపాడు. ఆ మరుసటి బంతికే సూర్యకుమార్ యాదవ్‌ను డకౌట్ చేసి ముంబైని కోలుకోలేని దెబ్బ తీశాడు. ఐపీఎల్ కెరీర్‌లో 100 వికెట్ల మార్కును అందుకున్నాడు. ఈ ఘనత సాధించిన ఐదో లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్‌గా నిలిచాడు.

అలాగే పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ తరపున 100 వికెట్లు పడగొట్టిన తొలి పేసర్‌గా అర్షదీప్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 2019లో కేవలం 20 లక్షల రూపాయల బేస్ ప్రైస్‌కు పంజాబ్ జట్టులోకి వచ్చిన అర్షదీప్... ఆ జట్టుకు ప్రధాన ఆయుధంగా మారాడు. కీలక సమయంలో వికెట్లు తీసి పంజాబ్ విజయంలో తన దైన పాత్ర పోషిస్తున్నాడు. ఐపీఎల్ 2026 పర్పుల్ క్యాప్ రేసులోకి అర్షదీప్ సింగ్ దూసుకొచ్చాడు.

# ఉప్పల్‌లో మళ్లీ రైజింగేనా?

**హైదరాబాద్, ఏప్రిల్ 17(వార్త క్రీడా ప్రతినిధి):** రెండు వరుస పరాజయాల తర్వాత సొంతగడ్డపై గెలుపు బాట పట్టిన సన్ రైజర్స్ హైదరాబాద్... నూతనోత్తేజంతో ఉప్పల్ స్టేడియం వేదికగా మరో మ్యాచ్‌కు సిద్ధమైంది. రాత్రి 7.30 గంటల కు చెన్నై సూ పర్ కింగ్స్‌తో తలపడనుంది. చెన్నై సూపర్ కింగ్స్ వరుస మూడు పరాజయాల తర్వాత వరుస విక్టరీలతో గెలుపు ట్రాక్‌లో ఉంది. రెండు జట్లు కూడా రెండేసి విజయాలతో ఉన్నాయి. ఉప్పల్ స్టేడియంలోనే రాజస్థాన్ రాయల్స్ ఓడించడం ద్వారా సన్ రైజర్స్ హైదరాబాద్... కోల్‌కతా నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్ గెలుపు జోష్‌లో ఉన్నాయి.సీఎస్‌కే, సన్‌రైజర్స్ రెండు జట్లు కూడా బ్యాటింగ్, బౌలింగ్‌లో సమవుజ్జీగా ఉండ డంతో మ్యాచ్ ఉత్కంఠ రేపుతోంది.

సన్ రైజర్స్ హైదరాబాద్ సొంతగడ్డపై మరో విజయం సాధించాలని చూస్తోంది. అయితే అభిషేక్ ఫామ్ ఆందోళన పరుస్తోంది. అభిషేక్ క్రీజ్‌లో నిలిస్తే పరుగుల వరద ఖాయం. మరోవైపు ట్రావిస్ హెడ్, కెప్టెన్ ఇషాన్ కిషన్ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. రాజస్థాన్‌పై కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. ఆ తర్వాత వచ్చే హెన్రిక్ క్లాసెస్, నితీష్ కుమార్ రెడ్డి పరుగులు సాధిస్తుండడం ఎస్‌ఆర్‌హెచ్‌కు కలిసివచ్చే అంశం.వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ సలీల్ అరోరా, అంకిత్ వర్మ కూడా బ్యాట్ ఝుళిపించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు సన్‌రైజర్స్ ప్రతి మ్యాచ్‌లో 200 ప్లస్ పరుగులు చేస్తూ వస్తోంది. చెన్నై సూపర్ కింగ్‌పై కూడా అదే ధాటి ప్రదర్శిస్తే గెలుపు అవకాశాలు ఉంటాయి. బౌలింగ్‌లోనూ సన్‌రైజర్స్ పటిష్టంగా మారింది. సీనియర్లు హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్కత్ స్థానంలో జట్టులోకి వచ్చిన పేస్ గన్స్ ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్... గత మ్యాచ్‌లో పటిష్ట రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్‌ను పేకమేడలా కూల్చారు. అదే ప్రదర్శన సీఎస్‌కే పైనా చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. వీరికి తోడుగా శివంగ్ కుమార్, నితీష్ రెడ్డి కూడా చక్కగా బౌలింగ్ చేస్తుండడంతో ప్రత్యర్థి బ్యాటింగ్‌ను కట్టడిచేసే స్థాయిలోనూ ఆరేంజ్ ఆర్మీ ఉంది.

ధోనీ ఇంకా లేకుండానే వరుసగా రెండు విజయాలతో చెన్నై పుంజుకుంది. సంజూ శాంమ్సన్ టీ20ప్రపంచకప్ ఫామ్ తిరిగి పొంద డంతో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ పటిష్టంగా మారింది. సెంచరీతో సహా రెండు మ్యాచ్‌ల్లో టాప్ స్కోరర్‌గా నిలిచి చెన్నైను గెలుపుబాటలో నిలిపాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌పై అజేయ సెంచరీ సాధించడంతో పాటు నైట్ రైడర్స్‌పై 48 రన్స్ చేశాడు. కెప్టెన్ రుతురాజ్ గౌక్వాడ్ ఫామ్‌లో లేకపోవడం కాస్త ఇబ్బందికరంగా మారింది. గత నాలుగు ఇన్నింగ్స్‌లలో రెండు అర్ధశతకాలతో ఆకట్టుకున్న యువ ఆటగాడు ఆయుష్ మహాత్రేకు ప్రమోషన్ ఇచ్చే విషయాన్ని సీఎస్‌కే పరిశీలించవచ్చు. ముకుల్ చౌదరీ స్లాగ్ ఓవర్లలో భారీగా పరుగులు సాధిస్తుండడం సీఎస్‌కేకు కలిసివచ్చే అంశం. శివమ్ దూబే, దెవాల్డ్ బ్రెవిస్ కూడా బ్యాట్‌కు పనిచెపితే సీఎస్‌కేకు తిరుగుండదు. ఎడమచేతి వాటం పేసర్ ఖలీల్ అహ్మద్ గాయంతో ఈ సీజన్‌కు దూరమవ్వడంతో సీఎస్‌కే బౌలింగ్ బలహీనంగా మారింది. అన్షుల్ కంబోజ్ చక్కగా వికెట్లు తీస్తూ చెన్నై ఆశాకిరణంగా ఉన్నాడు.

**హెడ్ టు హెడ్:** ఇరు జట్లు 22 మ్యాచ్‌ల్లో తలపడితే ఎస్‌ఆర్‌హెచ్‌పై సీఎస్‌కేదే పైచేయిగా ఉంది. ఎస్‌ఆర్‌హెచ్ ఏడు మ్యాచ్‌ల్లో, సీఎస్‌కే 15 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. చివరిసారి ఇరు జట్లు తలపడినపుడు మాత్రం సీఎస్‌కేపై ఆరేంజ్ ఆర్మీ గెలుపొందింది.

**పిచ్ రిపోర్ట్:** ఉప్పల్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. గత మ్యాచ్‌లో బౌలర్లు డామినేట్ చేశారు. చక్కని లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేస్తే వికెట్లు రాబట్టవచ్చు. టాస్ గెలిచిన జట్టు మొదట ఫీల్డింగ్ తీసుకోవడం ఉత్తమం.

**సన్‌రైజర్స్ హైదరాబాద్:** అభిషేక్, హెడ్, కిషన్(కెప్టెన్), క్లాసెన్, సలీల్(వికెట్ కీపర్), అంకిత్, నితిష్ కుమార్, హర్ష్‌దూబే, శివంగ్, ప్రఫుల్ హింగే, మలింగ; **ఇంఫాక్ట్ ప్లేయర్:** సాకిబ్ హుస్సేన్

**చెన్నై సూపర్ కింగ్స్:** సంజూ,రుతురాజ్(కెప్టెన్),అయూష్ మాత్రే, సర్ఫరాజ్, శివమ్ దూబే,బ్రేవిస్, ఓవర్టన్, అకీల్, నూర్ అహ్మద్, కంబోజ్, గుర్జాప్‌నీత్ ; **ఇంఫాక్ట్ ప్లేయర్:** ముకుల్ చౌదరీ.




# హమ్మయ్య... ఎట్టకేలకు న్యాయం చేశాడు



**ఆహ్మదాబాద్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆటగాడు కామెరున్ గ్రీన్ ఎట్టకేలకు మెరిశాడు. సీజన్‌లో కామెరున్ గ్రీన్ తొలి హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో అర్ధసెంచరీ సాధించిన గ్రీన్ మొత్తంగా 55 బంతుల్లో 79 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. అయినా అతని ఇన్నింగ్స్ కోల్‌కతాను ఓటమి నుంచి గట్టెక్కించలేకపోయింది.

ఇక గతేడాది జరిగిన వేలంలో గ్రీన్‌ం 25 కోట్లు పలికి అత్యంత ఖరీదైన విదేశీ ఆటగాడిగా నిలిచాడు. అయితే గ్రీన్ ఈ సీజన్‌లో మాత్రం ఒక్క మ్యాచ్‌లోనూ చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. ఈ సీజన్‌లో కామెరూన్ గ్రీన్ ఐదు మ్యాచ్‌ల్లో వరుసగా 18, 2, 4, 32, 0 పరుగులు సాధించాడు. దీంతో అతడిపై విమర్శలు పెరిగిపోయాయి. 25 కోట్లు దండగంటూ అభిమానులు సోషల్ మీడియాలో గ్రీన్‌ను ఏకిపారేశారు.

అభిమానుల మాటలు గ్రీన్ మనుసుకు తగిలాయేమో కానీ గుజరాత్‌తో మ్యాచ్‌లో చివరిదాకా నిలబడి కేకేఆర్ గౌరవప్రదమైన స్కోరు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్‌లో మెరిసినా కామరూన్ గ్రీన్... బౌలింగ్ మాత్రం చేయలేదు.

# గుజరాత్ టైటాన్స్ హ్యాట్రిక్ విన్



**అహ్మదాబాద్:** సొంతగడ్డపై జోరు చూపిన గుజరాత్ టైటాన్స్ హాట్రిక్ విజయాన్ని అందుకుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ వేదికగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్‌రైడర్స్ 20 ఓవర్లలో 180 పరుగులకు ఆలౌటైంది. కేకేఆర్ ఇన్నింగ్స్‌లో కామరూన్ గ్రీన్(81) టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. మిగతా బాట్స్‌మెన్ విఫలమయ్యారు.గుజరాత్ బౌలర్లలో కగిసో రబడ మూడు వికెట్లు...సిరాజ్, అశోక్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ మరో 2 బంతులు ఉండగానే అయిదు వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్(50 బంతుల్లో 86) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు.సాయి సుదర్శన్‌తో కలిసి అయిదు ఓవర్లలోనే 57 పరుగుల ఫ్లయిగ్ స్టార్ట్ ఇచ్చాడు. ఈ దశలో సాయి సుదర్శన్(22) అవుటైనా, జాస్ బట్లర్(25)తో కలిసి గిల్ ధాటిగా ఆడాడు. రెండో వికెట్‌కు రన్స్, మూడో వికెట్‌కు వాషింగ్టన్ సుందర్(13)తో కలిసి 46 రన్స్ జోడించడమే గాక గుజరాత్ టైటాన్స్ స్కోరును 150 మార్కు దాటించాడు. ఈ క్రమంలో 27 బంతుల్లోనే 6 ఫోర్లు, రెండు సిక్స్‌లతో హాఫ్ సెంచరీ సాధించిన గిల్...అదే జోరుగా సెంచరీ సాధించే ఊపులో కనిపించాడు. చివరకు గిల్ ఇన్నింగ్స్‌కు అరోరా తెరదించాడు. మిగతా పనిని గ్లెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా, షారుక్ పూర్తి చేసి గుజరాత్‌కు విజయాన్ని ఖాయం చేశాడు.

## రూ.40 వేలకోట్ల సమీకరణకు

# రిలయన్స్ జియో ఐపిఒ




**ముంబయి, ఏప్రిల్ 17:** ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన డిజిటల్ సర్వీసెస్ కంపెనీ జియో ప్లాట్ ఫామ్స్ పబ్లిక్ ఇష్యూకు సిద్ధమవుతోంది. జియో ఐపీఓకు సంబంధించిన ముసాయిదా పత్రాలను మే నెలలో మార్కెట్ రెగ్యులేటరీ సెబీకి సమర్పించనున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. గత మార్చి నెలతో ముగిసిన చివరి ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లెక్కలతో ఈ డ్రాఫ్ట్ పత్రాలను సమర్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

జియో ఐపీఓకు సంబంధించిన పత్రాలను మార్చి నెల ముగిసే నాటికే సమర్పించాలని కంపెనీ తొలుత భావించినట్లు వార్తలు వచ్చాయి. డిసెంబర్ నెలతో ముగిసిన మూడో త్రైమాసిక ఫలితాలతో ఐపీఓ పత్రాలను దాఖలు చేయనున్నట్లు అప్పుడు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఇరాన్ అమెరికా యుద్ధం రూపంలో ఐపీఓ సన్నాహాలకు బ్రేక్ పడింది. మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఈ ఐపీఓకు ప్రయత్నాలకు బ్రేకులు పడ్డాయని తెలుస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్ నుంచి దాదాపు 20 సంవత్సరాల తర్వాత జియో ప్లాట్ ఫామ్స్ రూపంలో తొలిసారి ఒక కంపెనీ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఇది దేశంలోని మెగా పబ్లిక్ ఇష్యూల్లో ఒకటిగా నిలిచే అవకాశాలు ఉన్నాయి. జియో ప్లాట్ ఫామ్స్ కంపెనీ విలువను ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు 170 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.15.78 లక్షల కోట్లుగా లెక్కగట్టారు. ఐపీఓ ద్వారా ఇందులో 2.5 శాతం వాటాను జియో విక్రయించినా దాదాపు రూ.40 వేల కోట్లు సమీకరించవచ్చని అంచనా. ఐపీఓను నిర్వహించేందుకు కోటక్ మహీంద్రా క్యాపిటల్, మోర్గాన్ స్టాన్లీ, జేఎం ఫైనాన్షియల్ వంటి 19 బ్యాంకులను ఇప్పటికే రిలయన్స్ నియమించుకుంది. మే, 2026లో డీఆర్‌హెచ్‌పీ సమర్పించే అవకాశం ఉంది. రూ.40 వేల కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంగా దేశంలోని అతిపెద్ద ఐపీఓగా నిలవనుంది. ఆకాశ్ అంబానీ నాయకత్వంలో ఈ ప్రక్రియ జరగనుంది. సెబీ నిబంధనల ప్రకారం 2.5 శాతం నుంచి 5 శాతం వరకు వాటాను విక్రయించే అవకాశం ఉంది. ఈ లెక్కన 5 శాతం వాటా విక్రయించినట్లయితే రూ.80 వేల కోట్లతో అతిపెద్ద ఐపీఓగా అవతరించనుంది.

# వారాంతంలో మెరిసిన సెన్సెక్స్, నిఫ్టీ

## లాభాల్లో ముగిసిన ఈక్విటీ సూచీలు




**ముంబయి, ఏప్రిల్ 17:** పశ్చిమాసియా ఉద్రిక్తతలు చల్లారడంతో మార్కెట్లు వారాంతంలో ఒక్కసారిగా కోలుకున్నాయి.నిఫ్టీ తన పాత 24,350 మార్కును ఆందుకోసగా బిఎస్‌ఇ కూడా అనూహ్యంగా ర్యాలీ తీసింది. సెన్సెక్స్ 504.86 పాయింట్లుపెరిగి 78,493.54 పాయింట్ల వద్ద ట్రేడింగ్‌కు నిలిపివేస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 156.80పాయింట్లు పెరిగి 24,353.55 పాయింట్లకు చేరింది. హిందూస్థాన్ యూనిలీవర్ 4.75శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.61శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.55శాతం కొంతమేర సూచీలకు వత్తాసు పలికాయి. బిఎస్‌ఇలో 150 మిడ్‌క్యాప్‌సూచీ 1.26శాతం, బిఎస్‌ఇ 250 స్మాల్‌క్యాప్ సూచీ 1.52శాతం క్షీణించాయి.

మార్కెట్ల పరంగా బిఎస్‌ఇలో 3043 కంపెనీలు ర్యాలీ తీస్తే 1284 షేర్లు దిగజారాయి. మరో 180 షేర్లు స్థిరంగా కొనసాగాయి. భారత్ పదేళ్ల బెంచ్‌మార్క్ బాండ్లు 0.09శాతంపెరిగి 6.898 శాతానికి పెరిగితే విదేశీకరెన్సీ మార్కెట్‌లో రూపాయి 92.85వద్ద ట్రేడింగ్ ముగించింది. అంతకు ముందురోజు 93.15 వద్దనే ముగిసిన సంగతి తెలిసిందే.ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ జూన్5 నాటి సెటిల్‌మెంట్లు 0.09శాతం క్షీణించి రూ.1,53,012కి చేరింది.అమెరికా డాలర్ సూచీలో డాలర్ 97.92గా కొనసాగింది. అమెరికా పదేళ్ల బాండ్లుకూడా 0.35శాతం క్షీణించి 4.296కి చేరింది. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు జూన్ సెటిల్‌మెంట్లు3.37 డాలర్లు క్షీణించి బ్యారెల్‌కు 96.2డాలర్లుగా కొనసాగాయి.

ఇక షేర్లపరంగాచూస్తే అపోలో మైక్రో సిస్టమ్స్ 16.78శాతం పెరిగింది. బజాజ్ కన్స్యూమర్‌కేర్ 9.80శాతం, విఎస్‌టి ఇండస్ట్రీస్ 9.73శాతం, వారీ రెన్యువబుల్ టెక్నాలజీస్ 5.44శాతం, ఏంజెల్‌వన్ 10.58,క్రిసిల్ ర్యాలీడ్ 5.36, కోల్టే పాటిల్ డెవలపర్స్ 5.99 శాతం, రైల్ వికాస్ నిగమ్ 3.22శాతం, కెపిఐ గ్రీన్ ఎనర్జీ 1.71 శాతం పెరిగితే అలోక్ ఇండస్ట్రీస్ 0.83శాతం క్షీణించింది. మద్యభారత్ ఆగ్రో ఉత్పత్తుల సంస్థ 6.95శాతం, కార్బన్‌స్టీల్‌ఇంజినీరింగ్ 2.12శాతం పెరిగాయి. మొత్తంగాచూస్తే యుద్ధవాతావరణం చల్లబడుతున్నదన్న భావనతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఉపక్రమించారు. గ్లోబల్‌మార్కెటు ్లకూడా యుఎస్ డౌజోన్స్ 175 పాయింట్లు పెఇగింది. యూరోపియన్ సూచీలు కూడా వారాంతంలో పెరిగాయి. ఆసియా సూచీలపరంగా ఎక్కువ శాతం దిగువస్థాయిలోనే ముగిసాయి. రాత్రికి రాత్రే వాల్‌స్ట్రీట్ ఎస్‌అండ్‌పి 500 నాస్‌డాక్ కాంపోజిట్ రికార్డు గరిష్టాలకు పెరిగాయి.




# బిబిసిలో భారీగా ఉద్యోగుల లేఆఫ్

**లండన్, ఏప్రిల్ 17:** బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ బీబీసీలో భారీ ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. ఖర్చులను తగ్గించుకునే ప్రణాళికలో భాగంగా దాదాపు 2వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు వెల్లడించింది.15ఏళ్లలో బీబీసీలో ఇదే అతిపెద్ద లేఆఫ్స్ కావడం గమనార్హం. సంస్థ మొత్తం21,500మంది సిబ్బందిలో దాదాపు 10 శాతం మందిపై ఈ నిర్ణయం ప్రభావం చూపనుంది. ఆల్‌స్టాఫ్ మీటింగ్‌లో ఉద్యోగులకు సందేశాలిచ్చారు.వచ్చే నెలలో మాట్ బ్రిట్టిన్ కొత్త డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టనున్న తరుణంలో ఈ భారీ తొలగింపులు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. 600 మిలియన్ పౌండ్ల (దాదాపు రూ.7,535 కోట్లు) ఆదా ప్రణాళికలో భాగంగా ఈ ఉద్యోగాల కోతను ప్రకటించారు. మారుతున్న మీడియా రంగానికి అనుగుణంగా సంస్థను పునర్వ్యవస్థీకరించడమే లక్ష్యమని బీబీసీ పేర్కొంది. ప్రస్తుతం బీబీసీ తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. లైసెన్స్ ఫీజు ద్వారా ప్రధానంగా ఆదాయం పొందుతున్న బీబీసీకి నెట్‌ఫ్లిక్స్, డిస్నీ వంటి స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌ల నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది.


मन జనాభా లెక్కలు మన అభివృద్ధి

गृह मंत्रालय भारत सरकार

(జనాభా గణన 2027 మొదటి దశ)

స్వీయ గణన (SE) పై సాధారణ ప్రశ్నలు మరియు వాటి సమాధానాలు (భాగం-2)

స్వీయ గణన అంటే ఏమిటి?

స్వీయ గణన అనేది ఒక ఆన్‌లైన్ ప్రక్రియ. దీనిలో మీరు గణన అధికారి కోసం వేచి ఉండకుండా, SE పోర్టల్ (se.census.gov.in)లో మీ కుటుంబ వివరాలను మీరే స్వయంగా పూరించి సమర్పించాలి.



- స్వీయ గణన వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?
  వివరాలను సౌకర్యవంతంగా పూరించండి
  గోప్యతను నిర్ధారిస్తుంది
  జనాభా గణన ప్రక్రియను వేగవంతం మరియు సమర్థవంతంగా చేస్తుంది
- స్వీయ గణన పోర్టల్‌లోకి ఎలా లాగిన్ అవ్వాలి?
  రాష్ట్రం/UTని ఎంచుకోండి
  కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్ (ఐచ్ఛికం) నమోదు చేయండి
  OTP ద్వారా ధృవీకరించండి
  స్వీయ-గణనను ప్రారంభించండి
- మీ ఇంటి సరైన స్థానాన్ని ఎలా గుర్తించాలి?
  జిల్లా/పిన్ కోడ్‌ని ఎంచుకోండి
  ప్రాంతం/ల్యాండ్‌మార్క్‌ని నమోదు చేయండి
  మ్యాప్‌పై జూమ్ చేసి, మీ ఇంటికి సమీపంలోని ప్రదేశాన్ని గుర్తించండి (ఖచ్చితమైన చిరునామా కనిపించకపోయినా చింతించకండి)
  సరైన ప్రదేశాన్ని గుర్తించడం అవసరం
- నేను నా సమాచారాన్ని తర్వాత సవరించవచ్చా?
  అవును, స్టేట్/UTSE పీరియడ్ సమయంలో తుది సమర్పణకు ముందు మీరు సవరించవచ్చు.
  తుది సమర్పణ తర్వాత, గణన అధికారి సందర్శన సమయంలో మార్పులు చేయవచ్చు.
- SE పోర్టల్‌ను భారతదేశం వెలుపల నుండి యాక్సెస్ చేయవచ్చా?
  లేదు, ఈ సౌకర్యం భారతదేశ భౌగోళిక సరిహద్దుల్లో మాత్రమే అందుబాటులో ఉంది.
- సమర్పించిన తర్వాత లోపం కనుగొనబడితే ఏమి చేయాలి?
  గణన అధికారి మీ ఇంటికి వచ్చినప్పుడు సవరణ చేయవచ్చు.
- నేను ఫారమ్‌ను సేవ్ చేసి తర్వాత పూర్తి చేయవచ్చా?
  అవును, మీరు పురోగతిని సేవ్ చేసుకొని, నిర్దేశించిన సమయంలోగా ఫారమ్‌ను పూర్తి చేయవచ్చు.

టోల్ ఫ్రీ - 1855

CBC 19108/13/0029/2627

మన బాధ్యతను నెరవేరుద్దాం, జనాభా గణనలో పాల్గొందాం CensusIndia2027


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.